

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 2-9-2025 పేజీలు : 24




➪దేముడు సొమ్ము ను దొంగిలించిన ఉద్యోగులు

➪అప్పన్న ఆలయంలో సిబ్బంది చేతివాటం

➪ హుండీల లెక్కింపులో నగదు చోరీ

➪రూ. 55 వేలకు పైగా కాజేసిన నిందితులు

➪సీసీ కెమెరాల్లో వెలుగు చూసిన నిందితుల బాగోతం

2వ పేజీలో

# అప్పన్న కొండపై అపచారం..!

➪ ఉద్యోగాల నుంచి వారికి ఉద్వాసన ➪సస్పెన్షన్ వేటు వేసిన ఈవో..!!

## 30 కోట్లు ప్రభుత్వ భూమిపై కన్నేసిన

# టీడీపీ నేత..!

### రామవరంలో భూమిపై సర్పంచ్ బరితెంపు?



**ఆనందపురం, సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్**

అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వానికి తీవ్ర నష్టాన్ని తీసుకొస్తుంది.కొందరి వ్యక్తుల స్వప్రయోజనాల కోసం నిబంధనలను పక్కన పెట్టి వారికి అన్ని విధాలుగా సహకరిస్తున్న అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.లంచాలకు అలవాటు పడ్డ కొందరు అధికారులు ప్రభుత్వ భూములను కబ్జా రాయుళ్ళకు అప్పనంగా అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం మధురవాడ పరిధిలో ఖాళీ ప్రభుత్వ భూములు చాలా వరకు కబ్జారాయుళ్ల చేతుల్లోకి వెళ్ళిపోయాయి.రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా భూ కబ్జాలు అనేవి సర్వ సాధారణమైపోయాయి. అధికారులతో అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై భూ దోపిడీకి పాల్పడుతున్న ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి.తాజాగా ఆనందపురం మండలంలో కూటమి నేతలు

(తరువాయి 2వ పేజీలో)



## క్యాన్సర్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే

# ప్రభుత్వ లక్ష్యం..


●రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

●కేజీహెచ్ లో రూ.42 కోట్లతో వైద్య పరికరాల ప్రారంభం

వార్త 7లో

## తుపాకీ కేసులో హార్బర్ కానిస్టేబుల్

# తప్పించుకునే ప్రయత్నం..!



కానిస్టేబుల్ నాయుడు



2వ పేజీలో

● సీపీ వాట్సప్ కి తన తప్పు చేయలేదని వీడియో ● తన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం ●వన్‌టౌన్ పోలీసులపై హెచ్ఆర్‌సీ హైకోర్టులో ఇబ్బందులు పెడుతున్నరాంటూ పిటీషన్ ●10 నెలల క్రితమే కానిస్టేబుల్‌పై సీపీకి ఎస్‌బీ రిపోర్ట్ ● పోలీసుల విచారణలో విస్తు పోయే నిజాలు ● పరారీలో కానిస్టేబుల్ నాయుడు పై కొనసాగుతున్న వేట..! ●కేసు ను ఛాలెంజ్ గా తీసుకున్న సీఐ జీడీ బాబు

## షిప్‌యార్డ్ లే అవుట్ భూ కబ్జా పై స్పందించిన

# గంటా

వార్త 2లో




●సాయంత్రం లోగా పూర్తి స్థాయి నివేదక తో కార్యాలనికి రావాలని అధికారులను ఆదేశించన ఎమ్మెల్యే గంటా

# షిప్‌యార్డ్ లే అవుట్ భూ కబ్జా పై స్పందించిన గంటా




**విశాఖపట్నం :సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్**

భూ మాయగాళ్ళకు మధురావాడ అడ్డాగా మారిందని వాటికి అధికారులు అండగా ఉంటూ అందిన కాడికి దోచుకుంటూ ప్రభుత్వ సొమ్ముకు గండికొడుతున్నారని ఆరోపణలు ఇప్పుడు వచ్చిపడుతున్నాయి.ప్రస్తుతం అక్రమార్కులకు జోన్ టూ అడ్డాగా మారింది. బింద్రానగర్ షిప్ యార్డ్ లే అవుట్ ఫేస్-1 లో అది ప్రభుత్వ భూమి అని అధికార్లుకు తెలిసినా జీవిఎంసీ పట్టణప్రాణాళిక, రెవిన్యూ అధికార్లు చర్యలకు వెనుకంజ వేస్తున్నరన్న ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. లే అవుట్ లో దర్జాగా అక్రమనిర్మాణం చేస్తున్న విషయం అధికారులుకు తెలిసి నేటికీ నెలరోజులు కావస్తున్న పూర్తి స్థాయిలో సర్వే నివేదిక రావాలని చేతులెత్తసారు. దీనితో జోన్ 2 జీవిఎంసీ సర్వేయర్ ప్రభాకర్ రావు సర్వే నివేదిక గత నెల 7వ తేదీన జోనల్ కమిషనర్ కు, జోన్ 2అసిస్టెంట్ సిటీ ప్లానర్ కు అందించి నేటికీ నాలుగు వారాలు అయినా ఎటువంటి చర్యలు చర్యలు తీసుకోకపోగా అక్రమణ దారుడికి అధికార్లులు సహకరిస్తూ ఆక్రమణ దారుడు నిర్మాణపనులు కొనసాగిస్తూ తన పని తాను చేసుకొంటున్నారు. ప్రతి విషయములో కబ్జా దారుడికి అండగా నిలుస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అన్న విమర్శలు మధురవాడ లో ఏ కూడలి వద్ద నిలబడినా భూకబ్జా పై నలుగురు మాట్లాడుకొంటున్నారు. ఇదే విషయమై స్థానిక భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి రావడంతో సోమవారం 7వ వార్డు లో పలు అభివృద్ధి శంకుస్థాపన నిర్వహించారు, అనంతరం మీడియా ప్రతినిధులు ఈ భూ స్కాం పై సోమవారం సూర్య దినపత్రిక లో వచ్చిన కథనం పై అయన స్పందించారు. జోనల్ కమీషనర్ కనమహాలక్ష్మి కి పూర్తి స్థాయి సమాచారంతో సంబంధిత అధికులతో కలిసి తన కార్యాలయానికి రావాలని ఆదేశించారు. ఇంత జారుతున్న చర్యలు చేపట్టకపోవడం పై అయన ఆగ్రహం వ్యక్తం చేసారు.

### చోద్యం చూస్తూ కూర్చున్న రూరల్ తహశీల్దార్..

నిబంధలకు విరుద్ధంగా రస్తా భూమిని కొట్టేస్తున్న విశాఖ రూరల్ రెవిన్యూ అధికారులు సంపాందించకపోవడంతో కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. బింద్రానగర్ షిప్ యార్డ్ లే అవుట్ లో సుమారు 67 సెంట్ల రస్తా భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతన్న అధికారులు కన్నెత్తి చూడడంలేదని విమర్శలు జోరందుకున్నాయి. మధురవాడలో ప్రభుత్వ భూములు రోజు రోజుకు ఆక్రమణలకు గురవుతున్న రెవిన్యూ అధికారులు మాత్రం ముడుపుల మత్తులో జోగుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ల్యాండ్ ప్రొటెక్షన్ విభాగం అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షించాల్సింది పోయి తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తునట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా మధురవాడ పరిసర ప్రాంతాల్లో అత్యంత విలువైన భూములను కాపాడాల్సిన అధికారులే ఆక్రమణ దారులతో చేతులు కలిపి దండిగా దండుకుంటున్నారు అని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు.

# తుపాకీ కేసులో హార్బర్ కానిస్టేబుల్ తప్పించుకునే ప్రయత్నం..!

**● సిపి వాట్సప్ కి తన తప్పు చేయలేదని వీడియో ● తన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం ●వన్‌టౌన్ పోలీసులపై హెచ్ఆర్‌సీ హైకోర్టులో ఇబ్బందులు పెడుతున్నరాంటూ పిటీషన్ ●10 నెలల క్రితమే కానిస్టేబుల్‌పై సీపీకి ఎస్‌బీ రిపోర్ట్ ● పోలీసుల విచారణలో విస్తు పోయే నిజాలు ● పరారీలో కానిస్టేబుల్ నాయుడు పై కొనసాగుతున్న వేట..! ●కేసు ను ఛాలెంజ్ గా తీసుకున్న సీఐ జీడీ బాబు**

**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో**

ఇటీవల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చిలకపేట ఆర్చ్ వద్ద రాజేష్ అనే వ్యక్తిపై జరిగిన హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న హార్బర్ పోలీస్ స్టేషన్లో పనిచేసిన కానిస్టేబుల్ నాయుడు ఈ సంఘటనకు తనకు ఎటువంటి ప్రమేయం లేదని తెలియజేస్తూ ఒక వీడియోని సిపి వాట్సాప్ నంబర్ కి పంపించడం జరిగింది.జరిగిన సంఘటనకు విరుద్ధంగా అతను ఆ వీడియోలో వెల్లడించడం జరిగింది.పోలీసుల విచారణలో ప్రధాన నిందితుడు దూడ నూకరాజు రాజేష్ అనే వ్యక్తి పై దేశీయ తుపాకితో కాల్పులు జరిపిన విషయం అందరికీ తెలిసిందే.అయితే ఈ సంఘటన నేపథ్యం పోర్టులోను ఆర్థిక లావాదేవీలు అలాగే అక్రమంగా బొగ్గు తరలింపు విషయంలో రెండు గ్రూపుల మధ్య నెలకొన్న వివాదం కారణంగా రాజేష్ పై హత్య చేస్తున్నట్లు వన్ టౌన్ పోలీసులు నిర్ధారించారు.ఇందులో హార్బర్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేసి లీవ్ లోకి వెళ్లిపోయి పోర్టు మాఫియా తో చేతులు కలిపిన నాయుడు ప్రమాదం కూడా ఉన్నట్లు పోలీసులు స్పష్టంగా చెబుతున్నారు.మొదట అందరూ కలిసి ఒకే గ్రూపుగా ఉండి పోర్టులో తమ కార్యకలాపాలు నిర్వహించేవారు.

అయితే తర్వాత దూడ నూకరాజు అలాగే కానిస్టేబుల్ నాయుడు కలిసి రాజేష్ ను దూరం పెట్టి తమ కార్యకలాపాలు సాగించడంతో ఇక రాజేష్ కూడా వేరే కుంపటి పెట్టి ఒక గ్రూపును నడిపిస్తున్నట్లు సమాచారం.ఈ క్రమంలోనే రెండు గ్రూపుల మధ్య అభిప్రాయ బేధాలు నెలకొన్నాయి.వీరి మధ్య మనస్పర్ధలు కూడా ఏర్పడ్డాయి.

అవి ఎంతలా అంటే ఒకరిపై ఒకరు దాడి చేసుకుని హత్యలు చేసుకునే విధంగా.తమ వ్యాపారానికి అడ్డంకిగా వస్తున్నాడని భావించి రాజేష్ పై దూడ నూకరాజు గ్రూపు దాడికి పాల్పడింది.ఆ దాడిలో తమ వద్ద ఉన్న దేశీయ తుపాకితో అతనిపై కాల్పులు జరపడం కూడా జరిగింది.రాజేష్ కడుపులోకి ఒక బుల్లెట్ దూసుకుపోవడంతో వీరందరికీ కామన్ ఫ్రెండ్ అయిన ఒక వ్యక్తి వెంటనే రాజేష్ ను కేజీహెచ్ కు తీసుకు వెళ్లడం జరిగింది.సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీసులు వెంటనే వెంటనే రంగంలోకి దిగారు. కేసు నమోదు చేసి సీఐ జీడీ బాబు జీడి బాబు ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు.అయితే ఈ కేసు ఇలా నడుస్తుండగా ఈ హత్యలో ఒక నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కానిస్టేబుల్ నాయుడు ఘటన జరిగిన మరుసటి రోజు నుంచి కుటుంబంతో పరారయ్యాడు.పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడు.పోలీసులు అతని కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.ఈ క్రమంలోనే నాయుడు ఒక వీడియో సిపి వాట్సప్ కి పంపించడం జరిగింది.తన ప్రమేయం లేకుండా ఈ కేసులో తనని ఇరికించారని తన ఆవేదనను ఆ వీడియోలో వ్యక్తం చేశాడు..

**తనను కావాలని ఇరికించారు...!**

రాజేష్ హత్యాయత్నం కేసులో తనను కావాలని ఇరికించడం జరిగిందని ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కానిస్టేబుల్ నాయుడు సిపి వాట్సప్ కు పంపించిన వీడియోలో వెల్లడించాడు.

ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న దూడ నాయుడు తనకు ఒక సంవత్సర క్రితం పరిచయం అయ్యాడని, అతని పద్ధతి , వ్యవహార శైలి రెండు నెలలుగా అతనికి దూరంగా ఉంటూ వస్తున్నానని తెలిపాడు, నేరుగా కలవడం కానీ లేదా ఫోన్లు చేయడం గాని తాను చేయలేదని పేర్కొన్నాడు.అయితే దూడ నూకరాజు తో తనకు ఉన్న పరిచయం కారణంగా తనను ఈ కేసులో ఇరిగించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు.అయితే తనపై ఆరోపణల రావడంతో తనను అరెస్టు చేస్తారని భయంతో తాను పరారీ కావడం జరిగిందని చెప్పాడు.ఈ ఘటనకు తన ప్రమేయం లేకపోయినప్పటికీ తనపై నిందితుడిగా ముద్ర వేసారని పేర్కొన్నాడు.తనను పోలీసులు కచ్చితంగా అరెస్టు చేస్తారని భయంతో తాను పరారీ కావడం జరిగిందని తెలిపాడు.తాను హత్యలు చేసే వ్యక్తిని కాదని, ఈ తప్పు చేసిన పోలీసులకు దొరికిపోవడం జరుగుతుందని, తాను కూడా ఒక కానిస్టేబుల్ గా పనిచేసిన అనుభవంతో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడలేదని సిపి మరోసారి ఈ కేసు పై దృష్టి సారించి పూర్తిస్థాయిలో మళ్లీ విచారణ చేపడితే నిజాలు బయటపడతాయని,

తన నిజాయితీ తెలుస్తుందని చెప్పాడు.ప్రస్తుతం ఈ వీడియో చూసిన పోలీసులు అతను చెప్పిన విషయాలను పూర్తిగా పరిశీలించారు.అతనిపై గతంలో ఎన్నో ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అలాగే పది నెలల క్రితమే సిపికి ఇచ్చిన స్పెషల్ బ్రాంచ్ పోలీసులు రిపోర్ట్ ఇవ్వడం కూడా జరిగింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న కానిస్టేబుల్ నాయుడుని మాత్రం వదిలే ప్రసక్తి లేదని అతనిని ఖచ్చితంగా పట్టుకుంటామని మరోపక్క పోలీసులు చెబుతున్నారు.

# అప్పన్నకొండపై అపచారం..!

**● దేముడు సొమ్ము ను దొంగిలించిన ఉద్యోగులు ● అప్పన్న ఆలయంలో సిబ్బంది చేతివాటం ● హుండీల లెక్కింపులో నగదు చోరీ ● రూ. 55 వేలకు పైగా కాజేసిన నిందితులు ● సీసీ కెమెరాల్లో వెలుగు చూసిన నిందితుల బాగోతం ● ఉద్యోగాల నుంచి వారికి ఉద్వాసన ● సస్పెన్షన్ వేటు వేసిన ఈవో..!!**



**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో**

విశాఖ సింహాచలం ఆలయం ఇటీవల వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. అక్కడ సిబ్బంది వ్యవహార శైలి విమర్శలకు తావిస్తుంది. విధి నిర్వహణలో అలసత్వం,ఆలయ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం,అక్రమాలకు పాల్పడటం వంటి చర్యలు ఆలయానికి చెడ్డ పేరును తీసుకువస్తున్నాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న పలు ఆలయాలు వివాదాలు నెలవుగా మారాయి.అందులో సింహాచలం దేవస్థానం ఒకటి.గతంలో ఇక్కడ ఎన్నో వివాదాస్పద సంఘటనలు చోటు చేసుకున్నాయి.అప్పట్లో కొంత సిబ్బందిపై కూడా చర్యలు తీసుకోవడం జరిగింది.నేడు మళ్ళీ సిబ్బంది చేతివాటం వల్ల ఆలయం పేరు ప్రతిష్టలకు భంగం వాటిల్లింది.ఆలయ హుండీల డబ్బుల లెక్కింపు సమయంలో ఇద్దరు ఉద్యోగులు చేతివాటం చూపించి అందులో కొంత నగదు కాజేశారు.ప్రతి విషయం ఆలయ ఈవో కి తెలియడంతో ఆ ఇద్దరు ఉద్యోగులపై చర్యలకు ఉపక్రమించారు. అయితే ఈ ఇద్దరు ఉద్యోగులలో ఒకరు ప్రముఖ టిడిపి నాయకుడు సోదరుడు కావడం విశేషం. ప్రముఖ టిడిపి నాయకుడు సోదరుడు అప్పన్న ఆలయం హుండీల లెక్కింపు సమయములో నగదు కాజేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఈ ఘటనపై ఆలయ పరిపాలన విభాగపు ఏ ఈవో రమణమూర్తి గోపాలపట్నం క్రైమ్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది.పర్మినెంట్ ఉద్యోగి కాంట్రేగుల రమణ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పంచదార్ల సురేష్ హుండీల లెక్కింపు సమయంలో చేతి వాటం చూపించి రూ. 55 వేల 500 లు కాజేశారు.111 ఐదొందల రూపాయల నోట్లను దొంగలించినట్లు ఆలయ అధికారులు గుర్తించడం జరిగింది.వీరిలో ఒక ఉద్యోగి 98 వ వార్డు టిడిపి అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ సోదరుడు సురేష్ కావడం విశేషం. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే పర్మినెంట్ ఉద్యోగిని ఈవో త్రినాధరావు సస్పెండ్ చేయడం జరిగింది. మరో ఉద్యోగి సురేష్ పై కూడా చర్యలకు ఉపక్రమించారు.

## 30 కోట్లు ప్రభుత్వ భూమిపై కన్నేసిన

# టీడీపీ నేత..!

**మొదటిపేజీ తరువాయి**

బరితెగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రామవరం గ్రామ పరిధిలోని ప్రభుత్వ గడ్డలపై అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కనిపించిన భూమిని పూడ్చి, మొక్కలు నాటి తమ అధీనంలోకి తీసుకుంటున్న పరిస్థితి నెలకొంది. అయితే రెవెన్యూ అధికారులు మాత్రం నిశ్చేష్టులుగా వ్యవహరిస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రామవరం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 52, 53, 56, 57లో గత వైసీపీ ప్రభుత్వం పట్టణ పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం భూసమీకరణ చేపట్టింది. కానీ పక్కనే ఉన్న సర్వే నెంబర్ 54లో సుమారు 12 ఎకరాల గడ్డవాగు భూమిని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుమారుడు అక్రమంగా ఆక్రమించుకున్నట్లు తెలుస్తోంది. అక్కడ నీలగిరి, టేకు, మామిడి మొక్కలు నాటడం ద్వారా తన అధీనంలోకి తీసుకున్నాడు. పేదవారు 100 గజాల ఇల్లు కట్టుకుంటే అధికారుల కఠిన చర్యలు తప్పవు. కానీ బడా బాబులు కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ గడ్డలను ఆక్రమించినా ఎవరూ పట్టించుకోవడం లేదుఅని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థులు అధికారులు తక్షణమే పరిశీలించి గడ్డవాగులను రక్షించి, ముంపు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



**పరవాడ, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో గల తానాం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు మరియు కిడ్నీ బాధితుల పెన్షన్స్ లబ్ధిదారుల యొక్క ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ నిర్వహించిన పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు . కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో రమేష్ నాయుడు , తహసిల్దార్ నాగరాజు , పంచకర్ల ప్రసాద్ ,తానం గ్రామ సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ , మాజీ జడ్పిటిసి సభ్యులు పైలా జగన్నాధ రావు , మాజీ ఎంపీపీ మాసరపు అప్పలనాయుడు , మండల పార్టీ అధ్యక్షులు బొడ్డపు శ్రీనివాసు కాసులు , వియ్యపు చిన్న , జిల్లా ప్రధాన కార్యదర్శి బుగిడి రామ గోవింద్ , జనసేన మండలపార్టీ ఉపాధ్యక్షులు వగ్రీ పరదేశి నాయుడు , వెన్నెల నరసింహారావు , ప్రధాన కార్యదర్శి కేవిఎన్ఆర్ , రావాడ గ్రామ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు , చింతకాయల ముత్యాలు , ఏఎంసీ డైరెక్టర్ కొత్త పల్లి అపర్ణ ,బ్రల్రెడ్డి అప్పారావు ,మహిళా నాయకులు పావని ,వగ్రీ అప్పలనాయుడు ,వగ్రీ అప్పారావు, ఆర్కే నాయుడు రోంగలి శ్రీనివాసరావు , హేమంత్ , కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీ సకాలంలో పూర్తిచేయాలి

**● జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 1, మేజర్‌న్యూస్:** పింఛన్లు పంపిణీ సకాలంలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. పేదల సేవలో భాగంగా ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. సోమవారం ఉదయం అనకాపల్లి మండలం గోపాలపురం గ్రామంలో స్వయంగా ఇంటింటికీ వెళ్లి దివ్యాంగులకు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వృద్ధులకు కలెక్టర్ పింఛన్లు అందించారు. దివ్యాంగులైన పెట్టి సంతోష్, దాసరి అప్పారావు కు, వృద్ధాప్య పింఛనుదారుడైన కరణం అప్పలనాయుడు కు జిల్లా కలెక్టర్ పింఛన్లు అందించారు. పింఛన్ల పంపిణీ అనంతరం ప్రజల స్పందనను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 1వ తేదీనే పింఛన్లు నూరుశాతం పంపిణీ జరిగే విధంగా చర్యలుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు సచిదేవి, తహసీల్దార్, ఎంపీడీఓ, సంక్షేమ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ఫిర్యాదుల వేదికలో

## 32 ఫిర్యాదులు స్వీకరణ



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 1, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన “ప్రజా ఫిర్యాదుల వేదిక” కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా 32 ఫిర్యాదులను స్వీకరించారు. అందులో భూ తగాదాలు 18, కుటుంబ కలహాలు 2, ఇతర విభాగాలకు చెందినవి 12 గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి, వాస్తవంగా నిర్ధారించిన వెంటనే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి” అని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 7 రోజులలోపుగా తగిన విచారణ పూర్తి చేసి, తక్షణ పరిష్కారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే చేపట్టిన చర్యల నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా ముఖాముఖీగా చర్చిస్తూ, వారి సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా ఎస్పీ, “ప్రజలకు వేగంగా న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత” అని చెప్పారు.

### పెనుగొల్లులో

## హోం మంత్రి అనిత పర్యటన



**యస్ రాయవరం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో గల పెనుగొల్లు గ్రామంలో ఉదయం 6 గంటలకే ఫించన్ లు పంపిణీ చేసిన హోం మంత్రి అనిత. ఇంటింటికి తిరుగుతూ ఫించన్ లు పంపిణి చేస్తూ-ప్రజలు యోగక్షేమాలు అడిగితెలుసుకున్న మంత్రి. అడుగడుగున ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఫించన్ లు పంపిణీ చేసిన హోం మంత్రి అనిత. పెనుగొల్లు గ్రామంలో ప్రజలు కోరిన డ్రైన్ నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించిన హోం మంత్రి.. అనిత ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మా కొండలను మా చెరువులను కాపాడే వారే లేరా?

**- మట్టి మాఫియా చూపు ఎర్రవరం చెరువు పై పడ్డాయి - గ్రామ ప్రజలు మా చెరువును కాపాడండి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు - పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు పాటించని వారు కూడా జనసైనికులు అని చెప్పుకోవడం విడ్డూరం**



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో ఎర్రవరం గ్రామంలో ఉన్న ఒక్కగాని ఒక్క చెరువు పై మట్టి మాఫియా చూపు పడిందంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఎర్రవరం లో ఉన్న గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసుకొని గుడి అభివృద్ధి పేరుతో చెరువులో సర్వే నంబర్ 145 లో సుమారుగా 14 ఎకరాలు చెరువు నుంచి 1000 లోడ్లు మట్టి తోలకం ప్రారంభం చేస్తారని కొంతమంది కూటమి నాయకులు గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి మా ఊరి నాయకులతో మాట్లాడి సుమారుగా నాయకులకు 10 లక్షలు గుడికి కూటమి నాయకులకు ఇవ్వడానికి అంగీకారం జరిగిందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మా ఊరు సంపదను ఎలా తీసుకెళ్తారని మా పిల్లలు చదువుకుని ఉద్యోగం చేసి డబ్బులు సంపాదిస్తారు కానీ మట్టిని సంపాదించలేరు కదా అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు కానీ మా చెరువు నుండి మట్టిని తీసుకువెళ్తే మేము ఎక్కడ వరకు వెళ్లడానికి అయినా సిద్ధంగా ఉన్నామని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికే చెరువు పక్కన కొండను ఆనుకొని ఉన్న భూముల యాజమాన్యం శుభ్రంగా కొండలు తవ్వి కొండపక్కనుండి ఫెన్సింగ్ వేసుకున్న పట్టించుకునే నాయకులూ కానీ అధికారులు కానీ ఎవరూ కనబడలేదు. అలా అయితే మట్టి తవ్వేసిన తర్వాత మా చెరువు కూడా డబ్బున్న వారి చేతిలో పడడం ఖాయమని ముకుమ్మడిగా ప్రజలంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## వసుధ ఫార్మా డైరెక్టర్ ప్రసాద్ రాజు ఆత్మహత్య

### పరిశ్రమలో ఆర్థిక వ్యవహారాలే కారణం అంటూ స్నేహితుల ఆవేదన

**పరవాడ, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** పరవాడ ఫార్మసిటీలో వసుధ ఫార్మా అంటే ముందుగా గుర్తొచ్చేది ఆ పరిశ్రమ డైరెక్టర్ మంతెన వెంకట సూర్య నాగ వరప్రసాద రాజు. ఫార్మాసిటీ ప్రాంతంలో పరిశ్రమలలోనూ, సమీప గ్రామాలలో కూడా వసుధ ప్రసాద్ రాజు గారి గా ఎంతో పేరు సంపాదించిన వ్యక్తి ఆకస్మాత్తుగా ఆత్మహత్య చేసుకోవడంతో అతను స్నేహితులు, సమీప గ్రామాల ప్రజలు నమ్మలేకపోయారు. సోమవారం మధ్యాహ్నం స్టీల్ ప్లాంట్ ప్రగతి మైదానంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారనే విషయం తెలుసుకున్న ప్రసాదరాజు అభిమానులు కలత చెందారు. అందరితో ఎంతో కలివిడిగా ఉంటూ సమీప గ్రామాల్లో ఆలయాలు, పండగలు వంటి కార్యక్రమాలకు విరివిగా విరాళాలు అందిస్తూ అందరితో సరదాగా ఉండే రాజుగారు ఇక లేరు అంటే చాలామంది నమ్మలేకపోయారు. మరోవైపు దగ్గర స్నేహితుల మాత్రం వసుధ పరిశ్రమలో ఆర్థిక వ్యవహారాలే రాజుగారి ఆత్మహత్యకు కారణమని అంటున్నారు. గత కొంతకాలంగా వసుధ పరిశ్రమలలో లావాదేవీల వ్యవహారాల్లో ప్రసాదరాజు ని పక్కన పెట్టడంతోనే బాధతో ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని ఫార్మా పరిశ్రమలలో అనుకుంటున్నారు. స్టీల్ ప్లాంట్లో ఆత్మహత్యకు పాల్పడిన ప్రసాదరాజు మృతదేహాన్ని రాంకీ కమర్షియల్ హబ్ కు తీసుకువచ్చి అక్కడి నుండి వారి స్వస్థలం మచిలీపట్నం తీసుకెళ్తారని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. అందరితో మంచి అనిపించుకున్న రాజు అకస్మాత్తుగా ఆత్మహత్య చేసుకోవడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. వసుధ ప్రసాద రాజు మృతికి పలు ఫార్మా పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు ఆయన అభిమానులు సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు.




## మూడు రోజులు జిల్లాలో భారీ వర్షాలు : కలెక్టర్ అంబేద్కర్



**విజయనగరం సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ :** మయన్మార్ తీరప్రాంతం, దానికి ఆనుకుని ఉన్న ఈశాన్య బంగాళాఖాతంపై ఏర్పడిన ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉందని, ఉపరితల ఆవర్తనం వలన వచ్చే మూడు రోజులుపాటు విజయనగరం జిల్లాలో అక్కడ క్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ తెలిపారు. ఈసందర్భంగా రెవిన్యూ డివిజన్ కార్యాలయాలు, తహసీల్దార్ల కార్యాలయాలు, నగరపాలక సంస్థ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి 24 గంటలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అంచనా వేస్తూ కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్‌కు 08922-236947 సమాచారం అందజేయాలన్నారు.

# 30 ఏళ్ల సీఎంగా చంద్రన్న ఘనత



**చీపురుపల్లి సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల క్రితం ఇదే రోజున బాధ్యతలు చేపట్టారని జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున తెలిపారు. సోమవారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. మూడు దశాబ్దాల కాలంలో 4 మార్లు సిఎంగా చంద్రబాబు ప్రజా సంక్షేమం కోసం తీసుకువచ్చిన సుమారు 30 అతి కీలకమైన పథకాలు ప్రజలకు ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారి ప్రజల వద్దకు పాలన కార్యక్రమం చంద్రన్న పాలనలోనే జరిగింద న్నారు. అలాగే ప్రజల భాగస్వామ్యం తో జన్మభూమి కార్యక్రమం నిర్వహించిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. ప్రజా చైతన్యంతో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం కూడా చంద్రన్న పాలనలోనే సాధ్యపడిందన్నారు. అంతేకాకుండా బాలికా విద్యకు ప్రాధాన్యం , మహిళలకు దీపం పథకం వంటి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఇదిలా ఉండగా కులవృత్తులకు గౌరవం, బిసిలకు ఆదరణ పథకం వంటి సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. దళితుల రక్షణ కోసం పున్నయ్య కమిషన్ సూచనల అమలు చేశారన్నారు. బిసిలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ నుండి చంద్రబాబు నాయుడు చేసిన కృషి హర్షణీయమన్నారు.

మైనారిటీల సంక్షేమం, భద్రతకు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత చంద్రన్నకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో తొలి సారి డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటు చేసి మహిళా అభ్యున్నతి కోసం ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. విద్యుత్ రంగ సంస్కరణల అమలు, ఫలితాల సాధన ఆయన పాలనలోనే సాధ్యపడిందన్నారు. ప్రైవేటు రంగంలో తొలి విమానాశ్రయం, టెలికాం సంస్కరణలకు కీలక సూచనలు, పిపిపి విధానంలో నేషనల్ హైవేస్ కు అంకురార్పణ, గ్రామగ్రామాన రోడ్ల అభివృద్ధి కొరకు చంద్రబాబు పాలనలో సాధ్యపడిందన్నారు.

ఐటీ కి ప్రాధాన్యత, హైటెక్ సిటీ నిర్మాణం, పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజ్‌లు, ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజ్ ల ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, విజన్ 2020తో పాలనకు కొత్త రూపు తీసుకురావడంతో పాటు విద్యా రంగంలో మార్పులు, 1.80 లక్షల టీచర్ల నియామకం, నాలెడ్జ్ ఎకానమీకి చంద్రన్న నాంది పలికారన్నారు. సపర్యాటక రంగానికి అత్యంత ప్రాధాన్యం, దేవాలయాల పరిరక్షణ, డిజిటల్ గవర్నెన్స్ తో సేవలు సులభతరం చేయడం చంద్రబాబు పాలనలోనే సాధ్యపడిందన్నారు. డిజిటల్ కరెన్సీ కమిటీకి, స్వచ్ఛభారత్ కమిటీకి నేతృత్వం, అన్నా క్యాంటీన్ లు నిర్వహణ, రైతుల కోసం దేశంలో తొలి సారి ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ తీసుకువచ్చింది చంద్రబాబు నాయుడని ఆయన అన్నారు. అన్నదాతకు అండగా రైతులకు సబ్సిడీలు, యాంత్రీకరణ, సాగునీటి ప్రాజెక్టులకు చంద్రబాబు నాయుడు ప్రాధాన్యం కల్పించారన్నారు. నదుల అనుసంధానంలో విజయం, అట్టడుగున ఉన్న దళితుల కోసం ఎస్సీ వర్గీకరణ అమలు, రియల్ టైం గవర్నెన్స్, పారదర్శక పాలన అందించారన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి నిర్మాణంతో పటు 30 ఏళ్ల సుదీర్ఘ అనుభవం గల ముఖ్యమంత్రి ప్రత్యేకించి రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కొరకు ప్రస్తుతం పి ఫోర్ విధానాన్ని అమలు చేయడం హర్షణీయమన్నారు.

## మైనింగ్ తెరిపించండి... కార్మికులను కాపాడండి

### - ఎమ్మెల్యే కిమిడికి కార్మికుల వినతి



**చీపురుపల్లి సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ :** గత యాభై ఏళ్ల నుండి దేవాడ, నాగల వలస, తోంద్రంగి, గుర్ల, గరివిడి, తదితర ప్రాంతాలకు చెందిన సుమారు పదివేల మంది మైనింగ్ కార్మికుల బ్రతుకులు రోడ్డున పడకుండా కాపాడాలంటూ సిఐటియు నాయకులు అంబల్ల గౌరి నాయుడు, విశ్వనాథరాజు, పి.అప్పలనాయుడు తదితరులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావుకు చీపురుపల్లి లోని పార్టీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ సదానంద పురం మైనింగ్ లీజు కి సంబంధించి ఈ ఏడాది సెప్టెంబర్ 14 తో ముగుస్తున్న నేపథ్యంలో సుమారు పదివేల మంది కార్మిక కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని శాసనసభ్యులకు వివరించారు. అదే లీజును తిరిగి పునరుద్ధరణ జరుపుతూ కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో కార్మికుల నాయకులు, కార్మికులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు గవిడి నాగరాజు, రౌతు కాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిమర్ల పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాలకు తాగునీటి సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని కమిషనర్ టి.జయరాం తెలిపారు. స్థానిక రైల్వే ట్రాక్ సమీపంలో తాగునీటి పైపు బద్దలైంది. సోమవారం ఆయన పైప్ లైన్‌ను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న 130 కేఎల్ రిజర్వాయరుకు నీటిని పంపింగ్ చేసే పైపు బద్దలయ్యిందన్నారు. దీంతో 5, 6, 10 వార్డులకు చెందిన అగురు వీధి, జంగాల వీధి, సువ్వాన వీధి, యాత వీధి,ఎరుకుల వీధి, నాయుడు కాలనీ ప్రాంతాలకు రెండ్రోజుల పాటు కుళాయిల ద్వారా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు విషయం గ్రహించాలని కమిషనర్ కోరారు.

## గణేష్ ఊరేగింపు నిమజ్జనంలో బీకేర్ ఫుల్ : రూరల్ సిఐ



**లక్కవరపు కోట, సెప్టెంబర్1 (మేజర్ న్యూస్) :** ఎస్.కోట రూరల్ పరిధిలోని ఎల్.కోట, వేపాడ, జామి మండలాల పరిధిలో ఉన్న వినాయక మండపాల నిర్వాహకులు (కమిటీ సభ్యులు) గణేష్ ఊరేగింపు నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించా లని రూరల్ సీఐ ఎల్.అప్పల నాయుడు నిర్వాహకులకు సూచిం చారు ఆయన సోమవారం సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ భారీగా వర్షాలు పడుతుండడంతో నదులు ఇంకా చెరువులు పూర్తి స్థాయి లోనీటి తో నిండటము వలన గణపతి నిమజ్జనం సమయంలో ఈతరాని వారు అలాగే చిన్నపిల్లలు నది చెరువుల్లో దిగకూడదని హెచ్చరించారు. అంతేకాకుండా మద్యం సేవించకుండా ఊరేగింపు నిమజ్జనంలో భక్తితో పాల్గొనాలని అలాగే ప్రమాదాలు జరగకుండా కమిటీ సభ్యులు తగిన జాగ్రత్త లు తీసుకోవాలి అని సూచించారు ఎక్కువ లోతు వున్నా చెరువులు వద్ద అత్యంత జాగ్రత్త గా ఉండాలి అన్నారు నిమజ్జనం సమయం లో లైట్స్ ఉండేలా చూసుకోవాలి అని తెలిపారు ఎంత సంతోషం గా మొదలు పెట్టారో అంతే సంతోషం గా ఈ చవితి ఉత్సవాలు ముగింపు ఉండాలి అన్నారు ఈ సమావేశం ఎల్ కోట ఎస్ఐ నవీన్ పడాల్ పాల్గొన్నారు.

### పినపెంకి ఉపకేంద్ర పరిధిలో

## నేడు విద్యుత్ అంతరాయం

**బాడంగి, సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్ :** గ్రామాలకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు, కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం, అలాగే సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు 11కె వి ఆర్ డి ఎస్ ఎస్ ఎజి ఎల్ సెగ్రిగేషన్ పనులు చేపడుతున్నట్టు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.ఈ పనుల కారణంగా నేడు మంగళవారం 33/11కెవి పినపెంకి ఉపకేంద్రం పరిధిలోని 11కెవి ఆనవరం ఫీడర్ పై ఉన్న గ్రామాలు బొత్సవానివలస, ఆనవరం, అల్లుపాల్తేరు, హెచ్.పాల్తేరు, పాల్తేరు ులకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడనుంది.అదే విధంగా 11కె వి లైన్ ఆర్డబ్ల్యూఎస్ ఫీడర్ పై ఉన్న పాల్తేరు ఆర్డబ్ల్యూఎస్ త్రాగునీటి పంప్ హౌస్‌కు కూడా మంగళవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏపీ ఈపీడీసీఎల్ బొబ్బిలి విభాగ ఇంజనీర్ ఇ.ఈ. బి.రఘు తెలిపారు.

## నిమజ్జనాలు శాంతియుత వాతావరణంలో చేయాలి : రూరల్ సీఐ కె.నారాయణరావు





**రామభద్రపురం, సెప్టెంబర్ 1 (మేజర్ న్యూస్) :** గ్రామాల్లో జరుగుతున్న వినాయక నిమజ్జన కార్యక్రమాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయ ఎణరావు సూచించారు. మండలంలోని పాతరేగ గ్రామంలో సోమవారం సాయంత్రం ఆయన నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ఎతూ గణపతి నిమజ్జన ఊరేగింపులో ట్రాఫిక్ నియంత్రణ పాటించాలని తెలిపారు. ఊరేగింపులో వివాదాస్పద గీతాలు, అసహజమైన చర్యలు నిరోధించాలన్నారు. నిమజ్జనం సకాలంలో పూర్తి చేయాలని, ఊరేగింపులో మద్యపానం, మత్తు పదార్థాలతో పాల్గొంటే కమిటీ ప్రతినిధులే బాధ్యత వహించాలన్నారు. ఎత్తైన విగ్రహాలు నిమజ్జనానికి తరలించే సమయంలో డీజే బాక్స్లులు, వాహనాలపై ఎక్కి నిలుచోవడంవల్ల మార్గమధ్యంలో వేలాడే విద్యుత్ వైర్యుల తగిలే ప్రమాదాలు ఉన్నాయని, జాగ్రత్త వహించాలని సూచించారు. ఎటువంటి అవాంచనీయ సంఘ ఎటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు.

# జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు

- **రైతులు ఆందోళన చెందవద్దు**
- **ఎరువుల సరఫరాపై కలెక్టర్ హామీ**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** జిల్లాలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు జిల్లాలో వరి, ఇతర పంటలు కలిపి 3,73,000 ఎకరాల విస్తీర్ణంలో సాగు జరిగిందని ఆయన వివరించారు. ఈ సాగుకు గాను మొదటి, రెండో విడతలలో కలిపి 20,481 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమయ్యిందని అన్నారు. అయితే రైతుసేవా కేంద్రాలు, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 11,443 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల ద్వారా 12,393 మెట్రిక్ టన్నులు కలిపి, మొత్తం 23,836 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటివరకు రైతులకు సరఫరా చేసినట్లు కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం రైతుసేవా కేంద్రాలు, సహకార సంఘాల వద్ద 415.3 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల వద్ద 123 మెట్రిక్ టన్నులు, బఫర్‌లో 561 మెట్రిక్ టన్నులు కలిపి మొత్తం 1,099 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అదనంగా సోమవారాం స్పీక్ కంపెనీ ద్వారా శ్రీకాకుళం రోడ్డు (ఆముదాలవల) రైలు హెడ్ వద్దకు 589 మెట్రిక్ టన్నులు సరఫరా అవుతున్నాయని చెప్పారు. ఎరువుల సరఫరాపై ఎటువంటి ఇబ్బందులు లేకుండా రెవెన్యూ, విజిలెన్స్ శాఖల సహకారంతో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రాబోయే రబీ సీజన్‌కు కావలసిన ఎరువుల నిల్వలను కూడా సమయానికి అందుబాటులో ఉంచే చర్యలు తీసుకుంటామని, రైతులు ముందస్తుగా వాటిని నిలువ చేసుకోవద్దని స్పష్టం చేశారు.




## గ్రామ పంచాయితీ ఆస్తుల్ని కాపాడండి

### గ్రీవెన్స్‌కి ఫిర్యాదు చేసిన ప్రదీప్



**పాతపట్నం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** పాతపట్నం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ భవనము కూల్చివేసి అన్నా క్యాంటీన్ నిర్మాణానికి తలపడుతున్న వైన్యాన్ని ఆపివేసి పంచాయతీ ఆస్తులను కాపాడాలని పాతపట్నం మండల పార్టీ అధ్యక్షుడు స వి రి గాన ప్రదీప్ సోమవారం గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేశారు పంచాయితీ భవనాలు, స్థలం గ్రామపంచాయతీ ప్రజలుదని ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించింది కాదని ఇందులో అన్నా క్యాంటీన్ నిర్మిస్తామంటూ బిల్డింగులు కూల్చివేయడం మంచి పని కాదని ఈ పనులు ఆపివేయాలని అధికారులు కోరారు పంచాయతీ ఇటువంటి పనులు చేయవద్దని పంచాయతీ వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ ఈవో కి వినతిపత్రం అందజేసినప్పటికీ ఈ చర్యలకు పూ ను కోవటం దురదృష్టకరమని ఆయన విమర్శించారు పాతపట్నం గ్రామపంచాయతీకి స్థలం లేకపోతే కొంతమంది దాతలు స్థలము గిఫ్ట్ గా ఇచ్చారని 30000 మందికి పైగా జనాలు కలిగిన ఈ పంచాయతీకి ఈ స్థలము అత్యంత ప్రధానమైనదని ఈ ప్రాంతంలోనే అన్ని ప్రభుత్వ కార్యకలాపాలు గ్రామానికి చెందిన అత్యవసర సమావేశాలు నిర్వహిస్తుంటారని అధికారులకు ఆయన తెలియజేశారు తక్షణమే ఇది ఆపివేయకపోతే స్థానిక ప్రజల నుంచి పోరాటం తప్పదని అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు బొచ్చు నారాయణమూర్తి తో పాటు వైసిపి నాయకులు గోకవలస రాము మజ్జి వరదరాజు టంకాల సుధాకర్ స వి రి గాని కృష్ణారావు ఎర్లింకి కాంతారావు గంట్యాడ రాము మజ్జి తిరుపతిరావు పెద్దింటి సుందర్రావు కంటుబోతు గోపి పిన్నింటి ఫల్గులరావు తమ్మి రెడ్డి వంశీ ఎన్ని శిరీష్ కోరుకొండ ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్



**టెక్కలి, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం టెక్కలిలోని పారిశుద్ధ్య నిర్వహణపై ఆయన పరిశీలన చేశారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీలోని డ్రైనేజీలు, పారిశుద్ధ్య నిర్వహణను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలపై పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలతో మలేరియా టైఫాయిడ్ విషయ జ్వరాలు సీజనల్ వ్యాధులతో ప్రజలు అనారోగ్యాలు బారిన పడుతుంటారని, ఎప్పటికప్పుడు డ్రైనేజీ పరిశుభ్రంపై దృష్టి సారించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఆర్డీఓ కృష్ణమూర్తి, డిప్యూటీ ఎంపీడీఓ సింహాద్రి, ఈఓ శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

## రైతుల పట్ల వైసీపీ మొసలికన్నీరు

- **ఐదేళ్లు రైతుల ముఖం చూడని వైసీపీ నాయకులు**
- **ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** 2019 నుంచి 2024 వరకు రైతుల వైపు కన్నెత్తి చూడని వైసీపీ నాయకులు ఇప్పుడు రైతుల కోసం ధర్నాలు, ర్యాలీలు అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని గొండు శంకర్ అన్నారు. ఈ మేరకు ఆయన తన కార్యాలయం నుంచి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులకు యూరియా కొరత లేకుండా చూసేందుకు ఇటీవల గన్నవరం పోర్టు నుంచి 10వేల టన్నులకు పైగా యూరియాను దిగుమతి చేయడం జరిగిందని వివరించారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతులంతా ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని వివరించారు. రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకం కింద నగదు సాయం అందించిందన్నారు. రైతుభరోసా పథకం ద్వారా 46,85,838 మంది మంది రైతులకు లబ్ధి కలుగుతుంది.నాడు రైతులకు సకాలంలో సాగునీరు, విత్తనాలు, ఎరువులు అందక నానా అవస్థలు పడ్డారని తెలిపారు. రైతు వెన్ను విరిచిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది వైఎస్ ఆర్‌సీపీ మాత్రమేనని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల మోముల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. రైతు సంక్షేమం కోసం పనిచేసే పార్టీ టీడీపీ అని, మన జెండాలోనే నాగలి గుర్తు ఉందని, అన్నదాత బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఇదే మన పార్టీ సిద్ధాంతం అని తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత



**మెళియాపుట్టి, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలం చిన్న హంస గ్రామము వద్ద ఎస్ఐ పి .రమేష్ బాబు తన సిబ్బందితో కలిసి అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న వాహనాన్ని సోమవారం పట్టుకున్నారు. కంచిలి నుండి నారాయణ వలస గ్రామం వైపు వెళ్తున్న వాహనంలో 6 గేదెలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.గేదెలను కొత్తవలస గోశాలకు తరలించినట్టు ఎస్సై తెలిపారు.

## తొలుసూరుపల్లిలో రేషన్ కార్డులు పంపిణీ



**టెక్కలి, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలం తొలుసూరుపల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు నూక కనకారావు ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతాల శ్రీనివాసరావు, సిగిలిపల్లి మదన్ కుమార్, వమరవెల్లి అశోక్ కుమార్ ,గునా గోపాలరావు పాల్గొన్నారు.

## వికలాంగులకు అన్యాయం జరగదు..

### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే వికలాంగుల సంక్షేమం అభివృద్ధి చెందుతుందని పలువురు వికలాంగులు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వద్ద పేర్కొన్నారు. నరసన్నపేట మండలం మాకివలస పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ క్రమంలో వికలాంగులకు పెన్షన్లు అందజేశారు. వికలాంగ లబ్దిదారులు మాట్లాడుతూ తమకు అన్యాయం జరుగుతుందని ఆవేదన పడ్డామని అయితే కూటమి ప్రభుత్వం వలన తాము లబ్ది పొందడం జరుగుతుందని వివరించారు. ముఖ్యంగా ఎటువంటి వికలాంగత్వం లేని వారు నకిలీ ధ్రువపత్రాలు పెట్టడం వలన మాకు ఇబ్బందులు తలెత్తేయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్లప్పుడు సంక్షేమంతో పాటు నిరుపేదలకు దివ్యాంగులకు చేయూతను అందించే దిశగా కృషి చేస్తుందని దీనికి నిదర్శనమే ఈరోజు పింఛన్ల పంపిణీ కార్యక్రమం అని స్పష్టం చేశారు. ఎవరు ఎటువంటి పరిస్థితుల్లో దివ్యాంగులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అసలైన దివ్యాంగులకు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్ , యూనిట్ ఇంచార్జ్ యాళ్ళ వేణుగోపాలరావు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తరాన్ని రాజకీయాలకు పరిచయం చేసిన చంద్రబాబు



**●నేనూ ఆయన ప్రొడక్టే**
**● హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ లా విశాఖకు గూగుల్ గేమ్ చేంజర్ ●భీమిలి ఎమ్మెల్యే గంటా**

**భీమిలి సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ :** కొత్త తరాన్ని రాజకీయాల్లోకి తీసుకువచ్చి నాయకులుగా తీర్చి దిద్దిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి దక్కుతుందని, తాను కూడా ఆయన ప్రొడక్టేనని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎం.వి.పి. కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్కరణలకు కొత్త భాష్యం చెప్పి పాలనను ప్రజలకు చేరువ చేసిన చంద్రబాబు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. తిరుపతి సమీపంలోని చిన్న గ్రామంలో జన్మించిన చంద్రబాబు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకపోయినప్పటికీ విద్యార్థి సంఘం నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా అంచెలంచెలుగా ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నారని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు రెండు సార్లు.. విభజిత ఆంధ్రప్రదేశ్ కు రెండు సార్లు.. మొత్తం 5,442 రోజుల పాటు బాధ్యతలు నిర్వర్తించిన ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారన్నారు. 1978 మార్చి 15 వ తేదీన ఎమ్మెల్యేగా ప్రస్థానం ప్రారంభించి 1980 అక్టోబర్ 11 న మంత్రిగా ప్రమాణం చేశారని పేర్కొన్నారు. నాదెండ్ల భాస్కరరావు సంక్షోభంలో ట్రబుల్ షూటర్ గా పార్టీలోని ఎమ్మెల్యేలను నడిపించిన తీరు చంద్రబాబు నాయకత్వ పటిమకు నిదర్శనమన్నారు. 1999 నుంచి 2004 మధ్యలో కీలక అంశాలపై నిర్ణయం కోసం ప్రధానులుగా పని చేసిన దేవెగౌడ, ఐ.కె.గుజ్రాల్ సహా ఢిల్లీ పెద్దలు చంద్రబాబు కోసం ఎదురు చూడడం ఆ సమయంలో ఎంపీగా ఉన్న తనకు తెలుసునని చెప్పారు. హైటెక్ సిటీకి శ్రీకారం చుట్టిన చంద్రబాబు మైక్రోసాఫ్ట్ తీసుకురావడం హైదరాబాద్ ఐటీకి గేమ్ చేంజర్ అని.. ఇప్పుడు విశాఖలో 6 బిలియన్ డాలర్లతో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ కూడా అలాంటి గేమ్ చేంజర్ కానుందన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు, 5 వేల ఎకరాల్లో శంషాబాద్ ఎయిర్ పోర్టు, కరోనా వ్యాక్సిన్ ఉత్పత్తి చేసిన జీనోమ్ వ్యాలీ చంద్రబాబు దూరదృష్టికి ఉదాహరణలుగా అభివర్ణించారు. అయిదేళ్ల పాలనలో వైసీపీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చగా.. ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ ను అత్యున్నత స్థాయికి తీసుకు వెళ్లాలన్నారు.

**రూ.500 దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలు చేసింది బాబే**

రూ.500 ఉన్న దివ్యాంగుల పెన్షన్ ను రూ.3 వేలు చేసింది.. ఇప్పుడు రూ.6 వేలకు పెంచింది చంద్రబాబేనని గంటా గుర్తు చేశారు. ఆర్థికంగా పటిష్టమైన మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు వంటి రాష్ట్రాలను మించి రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకూ పెన్షన్లు అందిస్తున్నామని వెల్లడించారు. సంక్షేమంతోనే ప్రభుత్వ పాత్ర పూర్తవదని.. పెట్టుబడుల ఆకర్షణతో సంపద సృష్టించే దిశగా ఆంధ్రప్రదేశ్ ను తీసుకువెళ్తున్నారని ప్రశంసించారు. విశాఖకు టీసీఎస్, అదానీ డేటా సెంటర్, కాగ్నిజెంట్, సత్వా, సిఫీ వంటి అంతర్జాతీయ కంపెనీలు రావడం వెనుక చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. విశాఖలో అయిదు నక్షత్రాల హొటల్స్ 6 ఏర్పాటు కానున్నాయని, భోగాపురం ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చాక విశాఖ పరిసరాల అభివృద్ధి శరవేగాన్ని అందుకుంటుందని అంచనా వేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ కూటమి ప్రభుత్వం విజయవంతంగా ముందుకు వెళ్తుండటంతో జగన్మోహన్ రెడ్డి ఫ్రస్టేషన్ పీక్స్ కు వెళ్లిపోయి.. మతి లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. మునిగిపోయిన వైసీపీ పార్టీ నాయకులు జనసేన, బీజేపీల వైపు వెళ్ళిపోతున్నారని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి సభలకు జనం రాకపోవడంతో గ్రాఫిక్స్ తో జిమ్మిక్కులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

**కేక్ కట్ చేసిన గంటా**

"ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు" ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పీవీ నరసింహం, పిల్లా మంగమ్మ, మొల్లి హేమలత, టీడీపీ నాయకులు గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, గాడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

# 45వ వార్డులో అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం,సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ :** విశాఖ నగర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ 5వ జోన్ 45 వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు , వార్డు కార్పొరేటర్ కంపా హనోక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధిలో రాష్ట్రంలోనే మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ ముందువరసలో ఉంద న్నారు. పార్టీలకతీతంగా వార్డుల అభివృద్దే ధ్యేయంగా విశాఖ నగరాభివృద్ధి జరుగుతుంద న్నారు. 45 వార్డులో జీవీఎంసీ నిధులతో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించేందుకు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. 45 వ వార్డు లక్ష్మీనారాయణ పురం - 2 అంగన్వాడీలో 19.40 లక్షలతో రక్షణ గోడ, టాయిలెట్ నిర్మాణం కొరకు, శివ శంకర రజకుల కాలనీ లో 18.80 లక్షలతో సిసి రోడ్లు ,డ్రైన్లు కొరకు, నరసింహ నగర్ లో 11 లక్షలతో 600 ఎంఎం సిసి డ్రైన్లు మరమ్మత్తుల కొరకు, ఎన్ హెచ్ 16 సర్వీస్ రోడ్డు వాసుదేవా నగర్ లో 18 లక్షలతో %ఎ=జజ% రిటైనింగ్ వాల్ నిర్మాణం కొరకు, ఎన్ హెచ్ 16 నుండి ఎ ఎస్ ఆర్ నగర్ టాయిలెట్ వరకు 19.85 లక్షల వ్యయంతో డ్రైన్ పునర్నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశామని మేయర్ తెలిపారు. అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అలాగే ఉత్తర నియోజకవర్గం లోని 45 వార్డులలో పలు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. ఉత్తర నియోజవర్గంలోని అన్ని వార్డులను సమదృష్టితో అభివృద్ధి చేస్తామని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు శ్యామలా దీపిక,మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాల నాయుడు, టిడిపి వార్డు ప్రెసిడెంట్ భరణికాన రాజు, టిడిపి నాయకులు గొలగాని సౌజన్య, పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**ఆనందపురం సెప్టెంబర్ 1 (మేజర్ న్యూస్) :** భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాస రావు నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అంద చేశారు. ఆనందపురం మండలం లోడగలవాని పాలెం గ్రామానికి చెందిన కడియం నానాజీ కి ,శాసనసభ్యులు భీమిలి జన సేన పార్టీ నాయకులు శాఖరి శ్రీనుబాబు ఆధ్వర్యంలో 67 వేల 729 రూపాయలు బాధితులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవలస పిఎసిఎస్ ఛైర్మన్ రౌతు నాగరాజు, లోడగల సురేష్ కుమార్, కొయ్య నాని, నమ్మి శ్రీను, టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ లోడగల రమణ, మాజీ ఎంపిటిసి లోడగల వెంకట్రావు , బమ్మిడతారక్, వైస్ సర్పంచ్ ఈగల నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ పీజీఆర్ ఎస్ లో 106 వినతులు

**● నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**

**విశాఖపట్నం,సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 106 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి కమిషనరు కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 106 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 14, 3వ జోన్ కు 13, 4వ జోన్ కు 09, 5వ జోన్ కు 15, 6వ జోనుకు 09, 8వ జోన్ కు 10, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 34 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అకౌంట్సు విభాగమునకు 11, రెవెన్యూ విభాగమునకు 11, ప్రజారోగ్య విభాగమునకు 02, పట్టణ ప్రణాళిక విభాగమునకు 44, ఇంజినీరింగు విభాగమునకు 34, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 03 కలిపి మొత్తంగా 106 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు పి.వి.వి. సత్యనారాయణ రాజు, అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్,



ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఏ.ప్రభాకర రావు, పర్యవేక్షక ఇంజనీర్లు పల్లమరాజు, కె.శ్రీనివాసరావు, సంపత్ కుమార్, డిడిహెచ్ ఎం.దామోదర రావు, కార్యనిర్వాహక ఇంజినీర్లు రాయల్ బాబు, ఎమ్.ఆర్.ఎస్ అప్పారావు, పిఒ-యుసిడి పి.ప్రసన్నవాణి, డిపిఓ విజయశంకర్, శాంతి కుమారి, డీసీపీలు వెంకటేశ్వరావు, హరిదాసు, మధుసూదనరావు, రామమోహనరావు, ఏసీపీ లు, సివిఒ డా.ఎన్.కిషోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, టి.పి.ఆర్.ఒ రజినికుమారి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ



**ఆరిలోవ, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ, 13వ వార్డులో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి తో కలిసి వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ వార్డులో వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. వార్డులో గల అన్న క్యాంటీన్ పరిశీలించారు. అనంతరం ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ కార్యక్రమంలో భాగంగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డులో ఎన్టీఆర్ పించన్ భరోసా పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డులో నోటీసులు ఇచ్చిన 16 దివ్యాంగ పెన్షన్లను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి నేరుగా పెన్షన్లు అందజేయడం ద్వారా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అందిస్తుందనే విషయం మరోసారి రుజువైంది పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని, సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలిచి, వారికి గౌరవప్రదమైన జీవనానికి అవకాశం కల్పించడం తమ బాధ్యత అని అన్నారు. పెన్షన్లతో పాటు ఆరోగ్యం, విద్య, ఉపాధి, గృహనిర్మాణం వంటి అన్ని రంగాల్లో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, అభివృద్ధి సంక్షేమం అనే రెండు కళ్ళను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు పి ఐ బాలరాజు, వడిసెల శ్రీను, గురుమూర్తి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ రహిత ఆంధ్రప్రదేశ్ గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం..



**●రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ●కేజీహెచ్ లో రూ.42 కోట్లతో వైద్య పరికరాల ప్రారంభం**

విశాఖపట్టం, సెప్టెంబరు:01 (మేజర్ న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ను క్యాన్సర్ రహిత రాష్ట్రంగా మార్చటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. కేజీహెచ్ క్యాన్సర్ చికిత్సా కేంద్రంలో సుమారు రూ.42 కోట్లతో సమకూర్చిన అధునాతన వైద్య పరికరాలను, స్క్రీనింగ్ యంత్రాలను ఆయన సోమవారం ప్రారంభించారు. వాటిలో 25 కోట్ల రూపాయలతో లీనియర్ యాక్సిలరేటర్, 9.5 కోట్లతో సిటీ సిమ్యులేటర్,7.5 కోట్లతో బ్రాకీథెరపీ పరికరాలకు మంత్రి శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు 42 కోట్లతో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. దీంతో సర్జికల్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ విభాగాలలో సేవలు అందుతాయని, ఇప్పటి వరకు ఇక్కడ సరైన సదుపాయాలు లేకపోవడం వల్ల, క్యాన్సర్ రోగులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇక నుంచి కేజీహెచ్ లో ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. కేజీహెచ్ తో పాటు రాష్ట్రంలోని కర్నూలులో కూడా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, దీనికి గాను కేంద్రం ఇప్పటికే నిధులు కూడా కేటాయించిందని వివరించారు. క్యాన్సర్ లక్షణాలున్న వారిని గుర్తి%శీ%చ్చేందుకు తరలో ప్రత్యేక సర్వే చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ ఒక పెద్ద సవాలుగా మారిందని, 2022 ఐసీఎంఆర్ సర్వే ప్రకారం భారతదేశంలో 15 లక్షల కొత్త కేసులు నమోదయ్యాయని, 8.84 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని మంత్రి తెలిపారు. కాగా క్యాన్సర్ మహమ్మారి కారణంగా తన కుటుంబంలో కూడా ముగ్గురు వ్యక్తులను కోల్పోయానని వైద్య విద్యార్థులు, వైద్యులతో జరిగిన సమావేశంలో మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, విష్ణుకుమార్ రాజు, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ డీఎంఈ డా. రఘునందన్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. ఐ. వాణి, అడ్మినిస్ట్రేటర్ బీవీ రమణ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. సంధ్యాదేవి, సీఎస్ ఆర్ఎంవో డా. శ్రీహరి, ఆంకాలజీ విభాగం వైద్యాధికారులు డా. ఎం. శ్రీనివాస్, డా. శిల్ప, పాండురంగా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకం సూపర్ హిట్ : ఎంపీ భారత్



గోపాలపట్నం సెప్టెంబరు:01 (మేజర్ న్యూస్) : కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్లో భాగంగా స్త్రీ శక్తి పథకం లో భాగంగా 90 వార్డ్ ఎన్ఎడి కొత్త రోడ్ నందు ప్రభుత్వ విప్ గణబాబు ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించాడం జరిగింది. ముఖ్య అతిథి విశాఖ పార్లమెంట్ సభ్యులు భరత్ పాల్గొని వివిధ రంగాల్లో రాణించిన,ప్రతిభ కనబరిచిన మహిళలను శాలువా కప్పి సీల్డుతో సత్కరించటం జరిగింది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భారత్ చేతుల మిదిగా 2,77,000 రూపాయలు చెక్కును పంపిణీ చేయడం జరిగినది. ఈ బహిరంగ సభ భారత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళలు అన్నిరంగాల్లో ఆర్థికంగా రాణించే విదంగా స్త్రీ శక్తి పథకం ద్వారా సంక్షేమ పథకాలను మహిళలకు అమలు చేస్తున్నారు అని అన్నారు. గణబాబు మాట్లాడుతూ మహిళలకు కూటమి ప్రభుత్వం లో అనేక సంఖ్యమ పథకాలను అమలు చేయడం జరిగిందని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్లో భాగంగా స్త్రీ శక్తి పథకం తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ పరిశీలికులు రంగానాయకులు టీడీపీ కార్పొరేటర్లు బొమ్మిడీ రమణ,దాడి వెంకట రమేష్, గల్లా చిన్న, శరగడం రాజశేఖర్, జనసేన నాయకురాలు అంగ ప్రశాంతి, బిజెపి నాయకురాలు నాదెళ్ల జ్యోతి, మరియు నియోజకవర్గ కూటమి నేతలు,మహిళ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన నగర మేయర్



**విశాఖపట్నం, సెప్టెంబర్ 1 (మేజర్ న్యూస్) :** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లతోనే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులకు ఆర్థిక భరోసా కలుగుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన 8వ జోన్ 96 వార్డు పరిధిలో వెలంపేట ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పించను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలతో పాటు దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న వారి ఉన్నతకి ఎంతో కృషి చేస్తుందన్నారు. కనీస అవసరాలు తీర్చుకోలేని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులుకు చంద్రబాబు అండగా ఉంటూ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రతి నెల 1వ తేదీన అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరో సా సామాజిక పింఛన్లను అందిస్తున్నారని తెలిపారు. 96 వ వార్డులో పలువురికి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ సామా జిక పింఛన్లను అందించడం జరిగిందని తెలిపారు. సామాజిక పింఛన్ల పెంపు అనేది తెలుగు దేశం ప్రభు త్వం తోనే సాధ్యమని, 40 శాతం కన్నా తక్కువ అంగ వైకల్యం కలవారికి పింఛన్లు తొలగిస్తున్నట్లు కొన్ని ప్రతి పక్షాలు గగ్గోలు పెడుతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏ ఒక్కరి పింఛన్లు తొలగించలేదని, తొలగిం చబోదని గత ప్రభుత్వ కాలంలో అనర్హులకు పింఛన్లు ఇచ్చారని వాటిని తొలగించే క్రమంలో ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఏపిడి చిరంజీవి, వార్డ్ సచివాలయం వెల్ఫేర్ కార్యదర్శి, కూటమి నాయకులు గొర్లి రాము, వేగి పరమేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, కిల్లి రమేష్, బండారు నాగు, మౌళి తదితరులు పాల్గొన్నారు.

# హైమాస్ట్ లైట్లు ప్రారంభం



**గాజువాక , సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ :** గాజువాక జోన్ పరిధి 72 వార్డు లో హైమాస్ట్ లైట్లను వార్డు కార్పొరేటర్ ఏ జె. స్టాలిన్ సోమవారం ప్రారంభించారు . వార్డు పరిధి లోని శ్రీనగర్ పార్కు , సోషల్ వెల్ఫేర్ కాలనీ లో హైమాస్ట్ లైట్లను స్టాలిన్ ప్రారంభించి మాట్లాడుతూ వార్డు పరిధిలో మౌళిక సౌకర్యాలు తో పాటు హైమాస్ట్ లైట్లను ప్రారంభించడం జరిగిందని అన్నారు. వార్డు పరిధిలో పార్కుల అభివృద్ధి తో పాటు రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ మెరుగు కోసం కృషి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు టీడీపీ అధ్యక్షులు ఏ.లక్ష్మణ్ రావు , సాలపు రామారావు , దొడ్డి సత్యారావు , ప్రతినిధులు ఎం.మహాలక్ష్మి నాయుడు, సత్యనారాయణ , మూర్తి . దాసరి విజయ సాయి , పి. సత్యనారాయణ , రాంబాబు , మురళీ , మూర్తి ,అనురాధ ,ఉమా దేవి , సిపిఐ కార్యదర్శి జి.ఆనంద్ పాల్గొన్నారు

# జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్‌గా పీవీవీ సత్యనారాయణ రాజు బాధ్యతలు స్వీకరణ



**విశాఖపట్నం సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన ఇంజినీరు గా పి.వి.వి.సత్యనారాయణ రాజు సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఇంజనీర్ విభాగంలో బాధ్యతలను స్వీకరించారు. ప్రభుత్వం ప్రధాన ఇంజనీరుగా పదోన్నతిని కల్పిస్తూ జీవీఎంసీ లో పోస్టింగ్ కల్పించిందని, దీనిని ఎంతో బాధ్యతగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి మౌలిక వసతుల కల్పనకు నిత్యం కృషి చేస్తానని బాధ్యతలను స్వీకరించిన సత్యనారాయణ రాజు పేర్కొన్నారు. అనంతరం విశాఖ నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిశానని తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ లో పర్యవేక్షక ఇంజనీరు గా విధులు నిర్వహిస్తూ అదే జీవీఎంసీలో ప్రధాన ఇంజనీరుగా పదోన్నతిని పొందడం అభినందనీయమన్నారు.



జీవీఎంసీలో ప్రధాని ఇంజనీరుగా జీవీఎంసీ లో చేపడుతున్న అభివృద్ధి పనులను, ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని అలాగే చేపట్టబోతున్న కొత్త ప్రాజెక్టులపై , ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూ ప్రధాన ఇంజనీర్ పి వి వి సత్యనారాయణ రాజును మేయరు అభినందిస్తూ ప్రశంసించారు.

# విద్యుత్ తీగలతో పొంచి ఉన్న ప్రమాదం - విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం



**తగరపువలస సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ :** చిట్టీవలస విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వలన నిత్యం జనాలు తిరిగే రోడ్డు పక్కన విద్యుత్ స్తంబాలకు ఉన్న విద్యుత్ తీగలు మూళ్ళ చెట్లు కొమ్మలు మధ్యలో నుంచి ఉన్నాయి. దానివలన ప్రయాణం చేసే ప్రజలకు గాని పశువుల గాని ఆ చెట్లు వలన ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఆలా సరే ఉన్న అధికారులు పట్టించుకునే దాఖలాలు లేవు. వివరాలు చిట్టీవలస శివాలయం దగ్గర లో ఉన్న గుడివాడ నుంచి వందలాది దివిస్ ఉద్యోగులు, గుడివాడ నుంచి చిట్టీవలస లోఉన్న అనేక పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల ఆ రోడ్డు మార్గంలో ప్రయాణిస్తారు. చాలా మంది ప్రజలు ఆ కరెంట్ తీగలు వలన ప్రమాదం ఉంది అని భయాందోళన చెందుతున్నారు. అలాగే చిట్టీవలస జ్యూటీ మిల్లు రోడ్డు లో కూడా అనేక చెట్లు కరెంట్ తీగలపై ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుంది అని భయపడుతున్నారు. ఎటువంటి ప్రమాదం జరకముందు అధికారులు తగు చర్యలు చేపట్టాలి అని ప్రజలు కోరుతున్నారు

# 10 వ వార్డు లో రేషన్ డిపో ప్రారంభం



**ఆరిలోవ, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ,10 వ వార్డు రవీంద్రనగర్ లో సోమవారం 548 నెంబర్ గల రేషన్ డిపో ను 10 వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ముఖ్య అదితిగా హాజరై ప్రారంభించారు. ఎస్ ఐ జి నగర్ రామాలయం వీధిలో కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి ఆధ్వర్యంలో కొత్త పెన్షన్ ను అందజేశారు. ఈకార్య క్రమంలో 10 వ వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, 11 వ వార్డు ఇంచార్జి రాగతి అచ్చుతారావు, 11 వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, జిల్లా కమిటీ నాయకులు, మోదీ అప్పారావు,గుత్తుల తులసి పార్వతి,క్లస్టర్ ఇంచార్జి, మద్దిల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.




## పిహెచ్‌ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్‌ఓ పద్మావతి



**సీతానగరం సెప్టెంబర్1, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిహెచ్‌ఓ డిఎంహెచ్వో పద్మావతి సోమవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రికార్డులను ఎప్పటికప్పుడు అప్ టు డేట్‌లో ఉండాలని అలాగే ఎంసీ కార్డులను ల్యాబ్ రికార్డులను పరిశీలించారు అన్ని ఆన్లైన్లో వర్కులు ఎప్పటికప్పుడే పూర్తి చేయాలన్నారు. అనంతరం అంటిపేట ఎస్సిపి సెంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి పి ఉషారాణి సిహెచ్‌ఓ ఎస్‌వి రమణ, యుడిసి మురళి వైద్య సిబ్బంది స్టాప్ పాల్గొన్నారు.

### ప్రపంచంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా
# తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

– మొదటిసారి ముఖ్యమంత్రి అయి 30 ఏళ్లు – అభినందనలు తెలిపిన ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 1 (మేజర్ న్యూస్) :** ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీర్చి దిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయన మొదటిసారి ముఖ్యమంత్రి అయ్యి నేటికి 30 ఏళ్లు అయిన సందర్భంగా కురుపాం నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు పూర్తయిందన్నారు. 1995 సెప్టెంబర్ 1న తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి, నేటి వరకు నాలుగుసార్లు సీఎం పదవిలో కొనసాగుతూ 14 ఏళ్లు 11 నెలలు (5,442 రోజులు) ప్రజాసేవలో అపారమైన కృషి చేసిన నాయకుడిగా నిలిచారని అన్నారు. హైదరాబాద్ రూపురేఖలు మార్చిన హైటెక్ సిటీ, సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులు ఆయన దూరదృష్టికి నిదర్శనమని గుర్తుచేశారు.

నాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ, నేడు అమరావతిలో క్వాంటం వ్యాలీ రూపకల్పన చేసిన నాయకుడు చంద్రబాబని అన్నారు. అలాగే 2024లో మరోసారి ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ అమరావతి, పోలవరం, విశాఖ, రాయలసీమ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. "మీ పరిపాలన దక్షత, క్రమశిక్షణ, నిబద్ధత, కృషి, అంకితభావం, పట్టుదల అన్ని తరాలకు ఆదర్శం కావాలని అన్నారు. మీ నాయకత్వంలో ఎమ్మెల్యేగా పనిచేయడం నాకు గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత కార్యాలను రాష్ట్రం కోసం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి అన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరం : పార్వతీపురంఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ :** చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరంని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. పార్వతీపురం పట్టణంలోని 19 వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్సన్లను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర లబ్దిదారులకు సోమవారం పంపిణీ చేసారు. అదికారులు, టీడీపీ నాయకులతో కలిసి లబ్దిదారుల ఇళ్లకు వెల్లిన ఎమ్మెల్యే, పెన్షన్ దార్లను కలిసి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ మొత్తాన్ని వారికి అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విదంగా పెద్దమొత్తంలో పెన్షన్లు అందచేస్తోందని తెలిపారు. ప్రతీ నెలా ఒకటో తేదీన అధికారులు ఇంటివద్దకే వచ్చి పెన్షన్లు అందించడం దేశంలో మొదటిసారి అని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్దులు, వికలాంగులు, వితంతువులకు కొండంత భరోసానిస్తున్నాయని వెల్లడించారు. ప్రజల కష్టాలు తెలిసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని, సమాజంలో ప్రతీఒక్కరు ఎదగాలని నిరంతరం తపన పడుతుంటారని తెలిపారు. కాగా కొందరు పనిగట్టుకొని పెన్సన్లు తొలగిస్తున్నారంటూ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పనసలపాడు గిరిజనులకు పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చెయ్యండి



**పాచిపెంట, సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్ :** మండలంలో పి కోనవలస పంచాయతీ పరిధిలో గల పనసలపాడు గ్రామానికి చెందిన పలువురు గిరిజనులకు పింఛన్లు రేషన్ కార్డులు మంజూరు చేయాలంటూ స్ఫూర్తి మహిళా మండల్ డైరెక్టర్ మరియు ఉమ్మడి జిల్లాల ఏఐటియుసి నాయకురాలు బలగ రాధ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న గ్రీవెన్స్ లో స్థానిక ఎంపీడీవో కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫనసల పాడు గ్రామంలో అర్హులు ఉన్నప్పటికీ కూడా పింఛన్లు మంజూరు చేయకపోవడం పట్ల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే రేషన్ కార్డులు కొరకు ఎన్నిసార్లు సచివాలయానికి వెళ్లిన ఏదో ఒకటి సంబంధం లేని అభ్యంతరాలు పెట్టి వెనక్కి పంపించడం సచివాలయ సిబ్బందికి అలవాటు అయిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అయినా మా రాతలు మారుతాయి అని ఇంతవరకు ఆశాభావంతో ఉన్నామని గిరిజనులు వాపోయారు. అర్హులైన వారికే పించులు మంజూరు చేయాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అధికారులు మాత్రం మంజూరు చేయడం లేదని అన్నారు. పనసలపాడు గ్రామంలో ఎంతోమంది లబ్ధిదారులు పింఛన్లు మంజూరు కొరకు అర్హులుగా ఉన్నప్పటికీ కూడా 2022 నుండి ఎన్నిసార్లు దరఖాస్తులు పెట్టుకున్న వృద్ధాప్య, వితంతువులు పింఛన్లు మంజూరు చేయడం లేదని ఎంపీడీవో ముందు వాపోయారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం మూడు నెలలు కావస్తున్న కాబట్టి మాకు పింఛన్లు మంజూరు చేసి, రేషన్ కార్డులు చెయ్యాలని కోరారు. ఆధార్ కార్డు లు చాలామందికి లేవని తెలపగా వెంటనే స్థానిక ఎంపీడీవో బి వి జె పాత్రో స్పందించి పనసలపాడు గ్రామంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసి అందరికీ ఆధార్ కార్డులు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మహిళ అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మహిళ అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ అన్నారు. పట్టణంలో శ్రీ కోటదుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణం నందు సోమవారం నిర్వహించిన "స్త్రీ–శక్తి" పథకం విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందని, వారికి ఏసమస్య వచ్చినా తాను ముందుంటానని హామీ ఇచ్చారు. రాష్ట్రం బాగుండాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో గంట సంతోష్, కర్నేన అప్పలనాయుడు, తేజోవతి, సుధారాణి, పాలకొండ నియోజకవర్గ వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు, మహిళ నాయకులు మరియు కార్యకర్తలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన కూటమి నాయకులు

– నాగూరులో పింఛన్లు పంపిణీ చేసిన కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మధు
– సంతోషపురంలో పంపిణీ చేసిన సర్పంచ్ అంబటి రాంబాబు





**గరుగుబిల్లి, సెప్టెంబరు 1, మేజర్ న్యూస్ :** పేదల ముఖంలో ఆనందం చూడడ మే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదన రావు అన్నారు. మండల పరిధిలోని నాగూరు గ్రామములో పేదల సేవలలో భాగముగా ఎన్టీఆర్ భరోసా పింఛ న్లను సోమవారం పంపిణీ చేశారు. అదే విధంగా సంతోషపురం గ్రామ పంచాయతీలో అంబటి తవిటి నాయుడు (రాంబాబు) ఎన్ టి ఆర్ భరోసా ఫించన్ ల ను పంపిణీ చేశా రు. అనంతరం రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు మాట్లాడుతూ పింఛన్లు పంపిణీ కేవలం సంక్షేమము మాత్రమే కాదని ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను వ్యక్తం చేస్తుందని తెలి పారు. ప్రతి నెల ఒకటవ తేదీన పింఛ న్లను అందజేయడం జరుగుతుంద న్నారు. ఒకవేళ ఒకటవ తేదీ ఆదివా రం అయితే ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. సంతోషపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటి నాయుడు(రాంబాబు) మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి కి సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని పేర్కొన్నారు.

# అశోకుని చెంత.. అభిమానుల పులకింత

గోవా గవర్నర్‌ను కలిసిన భోగాపురం తెదేపా నాయకులు



**భోగాపురం, సెప్టెంబరు 1, మేజర్ న్యూస్ :** రాజకీయ చరిత్రలో మకుటం లేని మహారాజుగా వెలుగొంది.. జిల్లా ఔన్నత్యాన్ని దేశాలు దాటించిన ఘనత ఒక్క అశోకునికే దక్కిందని తెదేపా భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ అన్నారు. గోవా గవర్నర్ గా పదవిని అలంకరించి తొలిసారిగా విజయనగరం విచ్చేసిన పూసపాటి అశోకగజపతిరాజును సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతాంజలి తెలియజేశారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్నో పదవులను అలంకరించి నేడు గోవా గవర్నర్‌గా ఉన్నతమైన పదవి లభించడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా అశోకునికి దుస్సాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు, కోరాడ తాతారావు, రౌతు రామ కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ముగడలో సామూహిక పలు పత్రద్రావణం తయారీ



**బాడంగి, సెప్టెంబర్ 1 (మేజర్ న్యూస్) :** మండలంలోని ముగడ యూనిట్ పరిధిలోని ముగడ గ్రామంలో సోమవారం రైతులు సామూహికంగా పలు పత్రద్రావణం తయారు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దరకాల ఆకులను సేకరించి, ప్రతి రకం రెండు కిలోల చొప్పున యాపాకు, సీతాఫలం, జిల్లేడు, బొప్పాయి, జామి, నేరడు, ముసిడి, మారడు వంటి ఆకులను ఉపయోగించారు పలు పత్రద్రావణం తయారీలో భాగంగా పువ్వులు,గోమూత్రం, పేడ నీరు కలిపి నాలుగు రోజుల్లో ఉపయోగానికి సిద్ధమయ్యే విధంగా ప్రాసెస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌వన్‌వై ఈశ్వరరావు, ఐసీఆర్‌పీలు గౌరమ్మ, పూర్ణమ్మ, మహిళా రైతు ధనలక్ష్మి తదితర మహిళా రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సామూహిక ప్రయత్నం ద్వారా రైతులు సహజ సాగుకు అనువైన జీవావళి ఆధారిత పద్ధతులను ఆచరిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.

## నేటి నుంచి ఏడు రోజులు పాటు పోషకాహార వారోత్సవాలు



**బొబ్బిలి, సెప్టెంబర్ 01: మేజర్ న్యూస్ :** పోషకాహార వారోత్సవాలు సెప్టెంబర్ 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరుగుతాయని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి జాగాన విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల కు, గర్భవతుల కు, బాలింత ల కు సరియైన పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని చెప్పారు. అలాగే తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి. మొదటి,రెండవ సెక్టార్ వైజర్ వైజర్ లు ప్రభావతి,రమ లు మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో ఆయా తల్లి తండ్రులకు పోషకాహారంపై అవగాహన కలిగించడం జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు సోమవారం 27, 28 వార్డు లు ఐటిఐ కాలనీ,1, 2 అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్లు మరియు పిల్లల తల్లులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, ఎంఎసకెలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంట పై నానో యూరియా, నానో డిఏపి మీద రైతులకు అవగాహన



**బొబ్బిలి సెప్టెంబర్ 01: మేజర్ న్యూస్ :** మండలం లోని పారాది గ్రామంలో సోమవారం ప్రత్తి పంటపై నానో యూరియా మరియు నానో డిఏపి పిచికారి చేయించడం జరిగినది. అల్లు వెంకటరమణ అనే రైతు ప్రతి పంటపై గత 25 రోజుల క్రితం ఇదేవిధంగా న్యానో యూరియా మరియు నానో డిఏపి పిచికారి చేయాలి. దానికి ఎటువంటి రసాయన ఎరువులు వాడలేదు అయినా రసాయన ఎరువులు వాడిన ప్రత్తి పంటకి కేవలం నానో యూరియా నానో డిఏపి వాడిన ప్రత్తి పంటకి ఎటువంటి తేడా లేదని వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులు వరి పంటలో లేదా ప్రత్తి పంటలో మొదటి దఫా ఎరువు వేసిన తర్వాత రెండో దఫా కేవలం నానో యూరియా లేదా నానో డిఏపి వాడుకోవడం వలన ప్రస్తుత పరిస్థితుల్లో యూరియా బయుదులు నానో యూరియా వాడుకోవడము ఎంతో మేలని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తాం : మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ :** ఆరు గ్యారంటీ లు అమలు చేసే వరకు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను ప్రజలకు గుర్తు చేస్తూ ఉంటామని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు బాబు షూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణ పరిధిలోని 21 వ వార్డు ఇందిరమ్మ కాలనీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ వైసీపీ నాయకులతో కలిసి రీకాలింగ్ చంద్రబాబు కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు గారు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా శంభంగి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి మోసపోయామని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, మాజీ బుడా చైర్మన్ ఇంటి గోపాలరావు,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు షేక్ అన్వర్ భాషా,వైసీపీ నాయకులు రుత్తల నాగేశ్వరరావు,వివిధ వార్డు ఇంచార్జులు, వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అన్నమాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

**పింఛన్ పంపిణీలో పలు గ్రామాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీ నాయన**

**తెర్లాం, సెప్టెంబరు 1 మేజర్ న్యూస్ :** ఎన్నికల వాగ్దానంలో ఏవైతే కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిందో అవి తూ.చా తప్పకుండా అమలు చేస్తూ అన్న మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వమని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ ఆర్ కె కె రంగారావు (బేబీ నాయన) అన్నారు .సోమవారం మండల పరిధిలోని రంగప్ప వలస నెమలాం గంగన పాడు గ్రామాల్లో పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రంగప్ప వలస గ్రామ ప్రజలు ఎమ్మెల్యే బేబీ నాయన కు సాధార స్వాగతాన్ని పలుకుతూ ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారమే నెల ఒకటో తారీఖున పేదలకు వృద్ధులకు వికలాంగులకు ఆర్థిక భరోసా ఉండేలా పింఛన్లు సకాలంలో అందిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని సగర్వంగా పలికారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దూసుకుపోతున్న విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు .సూపర్ సిక్స్ వంటి పథకాలు బడుగు బలహీన వర్గాలకు నాంది పలుకుతున్నాయని వాటిని ఆయా వర్గాల వారు సద్విని చేసుకోవాలని కోరారు. ఇటీవల ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వేలాదిమంది మహిళలు ఇప్పటికే దాదాపు కోట్ల రూపాయల్లో విలువైన ఉచిత ప్రయాణాన్ని సాగిస్తున్న విషయం ఒక్కసారి గ్రహించాలన్నారు. అదేవిధంగా బొబ్బిలి



నియోజకవర్గం ఇప్పటికే 9 కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణాలు రహదారుల బాగువేత వంటి కార్యక్రమాలు నిర్వహించి ఎంతో అభివృద్ధి పదంలో నడుస్తుందని అది కూడా ప్రజలు దృష్టి సారించి తమకు మరింత చేదోడు వాదోడుగా నిలవాలని కోరుకుంటానని అన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు బొబ్బిలి ఏఎంసి చైర్మన్ నర్సుపల్లి వెంకట నాయుడు తెర్లాం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు మాజీ జడ్పిటిసి ప్రతినిధి నర్సిపల్లి వెంకటేశ్వరరావు పలు గ్రామాల టిడిపి జనసేన బిజెపి పార్టీ నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రామభద్రపురం మండలంలో గ్రీన్ అంబాసిడర్ల ఆకలి మంటలు

రాంభద్రపురం, మేజర్‌న్యూస్ : మండలంలో ఉన్నటువంటి గ్రీన్ అంబాసిడర్లకు బకాయున్న జీతాలు వెంటనే విడుదల చేయాలి. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బలస. శ్రీను డిమాండ్. సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బలస. శ్రీను మాట్లాడుతూ గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతున్నటువంటి గ్రీన్ అంబాసిడర్స్ కి సుమారుగా 10 నుంచి 18 నెలల వరకు జీతాలు బకాయి ఉంచడం చాలా అన్యాయం అన్నారు. ఇన్ని నెలలు జీతాలు బకాయి ఉంచితే వాళ్ల కుటుంబాన్ని వారు ఎలా పోషిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పది నెలలు జీతాలు బకాయి ఉంటే మూడు నెలలు లేదా రెండు నెలలు బకాయి ఉందని చూపించడం చాలా అన్యాయం అన్నారు. వెంటనే దీనిపైన సమగ్ర దర్యాప్తు చేసి బకాయి ఉన్నటువంటి గ్రీన్ అంబాసిడర్స్ జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతి వలె సర్పంచ్ అకౌంట్లో కాకుండా నేరుగా గ్రీన్ అంబాసిడర్ అకౌంట్లో జీతాలు వెయ్యాలి అని డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీవో గారికి వినతిపత్రం ఇచ్చి సమస్యను వివరించారు. ఎంపీడీవో గారు వచ్చే 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి తప్పకుండా జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జీతాలు వెంటనే ఇవ్వకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని సిఐటియు నాయకులు, గ్రీన్ అంబాసిడర్లు హెచ్చరించారు...గొల్లపల్లి. సూర్యనారాయణ, ఎస్. రాములు, కారంగి .భవాని, గుంప. సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



## పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, సెప్టెంబర్ 01: మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో సోమవారం తెల్లవారుజామున నుంచి టీడీపీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది కలిసి ఇంటింటికీ వెళ్లి అర్హులందరికీ పింఛను అందజేస్తున్నారు. ఈ పింఛను పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్.వీ. ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) పాల్గొన్నారు. ఈ మేరకు బొబ్బిలి పట్టణం 5వ వార్డులో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛను అందజేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్, బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ వెలగాడ హైమవతి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలకు ఆత్మరక్షణ విద్యపై శిక్షణ కార్యక్రమం



**తెర్లాం, సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ :** పాఠశాలలో చదువుతున్న బాలికలకు ఆత్మరక్షణ ఆత్మస్థైర్యం పెంపొందించే విధంగా ఆత్మరక్షణ విద్య కార్యక్రమం పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక ఎస్సై సాగర్ బాబు మండల విద్యాశాఖ అధికారులు జే త్రినాధరావు ఆర్ పాపారావు ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు . వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సనల్గా వ్యవహరించి ఆత్మరక్షణ విద్యను బాలికలకు తెలియజేశారు ఈ సందర్భంగా ఎస్ఐ సాగర్ బాబు మాట్లాడుతూ బాలికలు తమ ఆత్మ రక్షణ కోసం ఈ శిక్షణ విధిగా తీసుకోవాలన్నారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న చదువుతున్న బాలికలకు ఈ ఆత్మ రక్షణ విద్య ఎంతో అవసరం అన్నారు. మీ మీ ఆత్మస్థైర్యం రక్షణ కోసం ఈ విద్య అవసరమైనప్పుడు నీకు రక్షణగా నిలుస్తుందని అందుకు ప్రతి బాలిక ఈ విద్యను తప్పనిసరిగా శిక్షణ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ చదువు ఎంత ముఖ్యమో ఈ ఆత్మ రక్షణ విద్య కూడా అంతే అవసరమని ఎలాంటి ప్రమాదాలైనను ఎదుర్కొనేందుకు ఈ ఆత్మ రక్షణ విద్య ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎస్ రమేష్ ఇతర ఉపాధ్యాయులు స్థానిక పోలీస్ ఎ.ఎస్.ఐ భాస్కరరావు పోలీస్ సిబ్బంది వ్యాయామ ఉపాధ్యాయులు పోలీసులు ఇతర సిబ్బంది బాలికలు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూలో "డెవ్ ఆస్ట్రా క్లబ్" ఆవిష్కరణ



**విజయనగరం, సెప్టెంబరు 1, మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ గురజాడ విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ–జివి)లో విద్యార్థుల సాంకేతిక ప్రతిభను వెలికితీయడానికి, కొత్త ఆవిష్కరణలకు వేదికగా "డెవ్ ఆస్ట్రా క్లబ్" ను సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డి. రాజ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్. రాజేశ్వరరావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. అరుణకుమారి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథంతో ముందుకు సాగి సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను తీసుకురావడం ఈ క్లబ్ ప్రధాన విజన్ అని పేర్కొన్నారు. డెవ్ ఆస్ట్రా క్లబ్ మిషన్ విద్యార్థులను డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వెబ్ టెక్నాలజీలు, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ ఇవ్వడం, వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీకి సిద్ధం చేయడం. భవిష్యత్తులో ఈ క్లబ్ ఇన్నోవేషన్ ల్యాబ్‌లు, ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు, స్టార్టప్ ఆలోచనల ద్వారా విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు తగ్గ నైపుణ్యాలను అందిస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్టను మరింతగా పెంచనుంది.

## సేవ.. దాతృత్వం.. ఆధ్యాత్మికం బంగార్రాజు సొంతం..



**భోగాపురం, సెప్టెంబర్ 1: మేజర్ న్యూస్ :** ఆయనొక ఆధ్యాత్మిక పర్వతమనే చెప్పొచ్చు. సేవ, దాతృత్వం, సహాయార్థం అక్కడ పుష్కలంగా ఉంటాయి. ఆయన చేసే ప్రతి పనిలోనూ తన ప్రాంతం బాగుంటే మనం బాగుంటామనే గొప్ప స్నేహశీలి భావం. ఆయనే ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, తెదేపా నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జి కర్రోతు. బంగార్రాజు.. భీమిలి మండలం తగరపువలస నందు నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ ఉమారామ లింగేశ్వర, అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి రూ.లక్ష రూపాయలు విరాళం అందజేశారు. పోలిపల్లి స్వగృహం నందు సోమవారం ఆయా ఆలయ కమిటీ సభ్యులకు విరాళాన్ని బంగార్రాజు అందజేశారు. మనుషులను పుట్టించిన భగవంతునికి ఎలాంటి కల్మషం లేకుండా చేసే సేవ ఎంతో ఆనందంగా ఉంటుందని బంగార్రాజు అన్నారు.

## వాడాడలో పింఛన్ల పంపిణీ-ప్రజల సంక్షేమమే లక్ష్యం

**– ఎమ్మెల్యే బేబీ నాయన**



**బాడంగి, సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్ :** మండలంలోని వాడాడ గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే బేబీ నాయన వృద్ధులు, దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హుడికిన్యాయంజరిగేలాచర్యలుతీసుకుంటున్నామని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అర్హులందరికీ పింఛన్లు అందేలా పర్యవేక్షణ జరుగుతోందని, ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు ఆర్థిక భారం లేకుండా గౌరవప్రదంగా జీవించేందుకు అవకాశం కల్పించబడుతోందని ఎమ్మెల్యే అన్నారు ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో నాణ్యమైన విద్యా వసతి మధ్యాహ్న భోజనాలు సౌకర్యాలపై ఆరా తీశారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, పాల్తేరు పి ఎ సి ఎస్ చైర్మన్ మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు,బాడంగి పిఏసిఎస్ చైర్మెన్ ఎల్ సత్యం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూలో "డెవ్ ఆస్ట్రా క్లబ్" ఆవిష్కరణ



**విజయనగరం, సెప్టెంబరు 1, మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ గురజాడ విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ–జివి)లో విద్యార్థుల సాంకేతిక ప్రతిభను వెలికితీయడానికి, కొత్త ఆవిష్కరణలకు వేదికగా "డెవ్ ఆస్ట్రా క్లబ్" ను సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డి. రాజ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్. రాజేశ్వరరావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. అరుణకుమారి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథంతో ముందుకు సాగి సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను తీసుకురావడం ఈ క్లబ్ ప్రధాన విజన్ అని పేర్కొన్నారు. డెవ్ ఆస్ట్రా క్లబ్ మిషన్ విద్యార్థులను డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వెబ్ టెక్నాలజీలు, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ ఇవ్వడం, వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీకి సిద్ధం చేయడం. భవిష్యత్తులో ఈ క్లబ్ ఇన్నోవేషన్ ల్యాబ్‌లు, ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు, స్టార్టప్ ఆలోచనల ద్వారా విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు తగ్గ నైపుణ్యాలను అందిస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్టను మరింతగా పెంచనుంది.

# ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి పెద్దదిక్కుగా ఉన్నారు

**– ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు**



**భోగాపురం, సెప్టెంబర్ 1: మేజర్ న్యూస్ :** ప్రతి కుటుంబం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని తమ కుటుంబ పెద్దగా భావిస్తూ ఆనందంగా జీవిస్తున్నారని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం మండలంలోని రాజాపులోవ, గుడివాడ, చెరుకుపల్లి గ్రామాలలో చేపట్టారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రూ.1000 నగదు పింఛను దార్లకు ఇచ్చేందుకు ఐదేళ్ల కాలం పట్టిందని, అయితే ఈ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకంగా వెయ్యి రూపాయలు పెంచి వారి కళ్ళల్లో ఆనందం నింపిందన్నారు. నేడు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సమాంతరంగా వెళుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిల్ల జమున, క్లస్టర్ ఇంచార్జ్ దాసరి అప్పలస్వామి, యూనిట్ ఇంచార్జి కొండపు ఈశ్వరరావు, సచివాలయం సిబ్బంది, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# పలుపత్ర ద్రావణంతో అధిక పంట దిగుబడి



**బొబ్బిలి, సెప్టెంబర్ 1 (మేజర్ న్యూస్) :** తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలంటే రైతులు సహజ వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా పలుపత్ర ద్రావణం పంట పొలాల్లో వినియోగించాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం.టి. శ్రీను, ఎల్. వన్.పి. సూర్యలక్ష్మి రైతులకు సూచించారు.సోమవారం బొబ్బిలి మండలం గొల్లపల్లి యూనిట్ పరిధిలోని గ్రామంలో వారు 400 లీటర్ల పలుపత్ర ద్రావణం సామూహికంగా తయారు చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపలుపత్ర ద్రావణం వలన పంటలకు తగినంత పోషకాలు లభిస్తాయి.రసాయనాల అవసరం తగ్గిపోవడంతో రైతుల వ్యయభారం తగ్గుతుంది.పంటలు ఆరోగ్యకరంగా పెరిగి అధిక దిగుబడి వస్తుంది అని చెప్పారు తయారీ ప్రక్రియలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, వాటిని సరైన రీతిలో వాడితే కలిగే లాభాలను రైతులకు వారు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఐ సి ఆర్ పి లు, తేలు సునీత, వంజరపు రాధా, పువ్వుల కన్నమనాయుడు, గొర్ల శ్రీరాములు, గొర్ల సత్యవతి, సిరాపు శ్రీరాములు .తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే పేదలకు, వృద్ధులకు ఆర్థిక భరోసా



బాడంగి, సెప్టెంబర్ 1 (మేజర్ న్యూస్) : అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంతోనే పేదలకు, వృద్ధులకు నిజమైన ఆర్థిక భరోసా లభిస్తోందని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ, గజరాయుని వలస ఎంపిటిసి పాలవలస గౌరు అన్నారు.సోమవారం ఆయన ఆధ్వర్యంలో ప్రజా సేవలో భాగంగా ఎరుకులపాకలు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులందరికీ సామాజిక భద్రతా పింఛన్లు అధికారులతో కలిసి పంపిణీ చేశారు.తదుపరి కార్యక్రమంలో వీరసాగరం గ్రామంలో ఎఫ్పి.ఓ మరియు గ్రామ పెద్ద ఎల్. ఈశ్వరరావు ఆధ్వర్యంలో, పెద్దపల్లి గ్రామంలో సర్పంచ్ ప్రతినిధి ఆవు సత్యనారాయణ సమన్వయంతో, బాడంగి గ్రామంలో ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ కండి రమేష్, టిడిపి నాయకులు అంబటి గణపతి తదితరులు అధికారులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లోనా పండగ వాతావరణం లో పింఛన్లను పంపిణీ చేశారుఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని పేదలు, వృద్ధులకు అండగా నిలిచే ఈ పథకం ఉపయోగాలను వివరించారు.

# బాడంగిలో 95.46% పింఛన్ల పంపిణీ




బాడంగి, సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్ : బాడంగి మండలంలోని 25 గ్రామపంచాయతీల్లో 8,368 మంది పింఛన్ల లబ్ధిదారులు ఉండగా సోమవారం 7,988 మంది లబ్ధిదారులకు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా సామాజిక భద్రతా పింఛన్లను పంపిణీ చేశారు వాటిని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ పింద్రంగివలస, డొంకినవలస, తదితర గ్రామాల్లో పర్యటించి పర్యవేక్షణ చేసి పంపిణీ చేశారు. మిగిలినవి 380 (4.54%) పింఛన్లను మంగళవారం పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును కలిసిన కలెక్టర్, ఎస్పీ, జేసీ



**విజయనగరం, సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్ :** గోవా గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజును జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ గా బాధ్యతలను స్వీకరించి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన అశోక్ గజపతిరాజును, ఆయన బంగ్లాలో వీరంతా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేసి, అభినందనలు తెలియజేశారు. వివిధ అంశాలపై కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, పలువురు రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.


# జాతీయస్థాయి పోటీలకు రెడ్డి. జాహ్నవి.. మరో ఘనతను సాధించిన పరుగుల రాణి




**మెరకముడిదాం సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్** : మెరకముడిదాం మండలంలో పరుగుల రాణిగా గుర్తింపు పొంది ఎన్నో రికార్డులను సొంతం చేసుకున్న చెల్లాపురం గ్రామానికి చెందిన రెడ్డి. జాహ్నవి ఖాతాలో మరో అరుదైన ఘనత నమోదైంది. ఇటీవల నరసరావు పేటలో జరిగిన రాష్ట్రస్థాయి మోడరన్ పెంటాతలిన్ లేజర్ రన్ పోటీల్లో పాల్గొన్న జాహ్నవి అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 4నుంచి 7వరకూ బీహార్ లో జరిగే తొమ్మిదవ లేజర్ రన్ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించింది. ఆ పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న జాహ్నవిని పాఠశాల ప్రధానో పాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు. మండలంలోని బాదం పెంటయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతున్న రెడ్డి జాహ్నవికి రికార్డులు కొత్తేమీకాదు. ఇటీవలే జరిగిన రాష్ట్రస్థాయి లేజర్ రన్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి శెభాష్ అనిపించు కుంది. కేవలం ఆటల్లోనేకాకుండా చదువులోనూ రెడ్డి జాహ్నవి చురుకుగా ఉంటుంది. కాగా, బాదం పెంటయ్య ఉన్నత పాఠశాల సాధిస్తున్న విజయాలు అభినందనలు పొందుతున్నాయి. మొన్నటి పదవ తరగతి పరీక్షల్లో మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఇక్కడ ఉత్తీర్ణులైన విద్యార్థుల్లో అత్యధికులు ట్రిపుల్ ఐటీ లో అధిక సీట్లు సాధించడం పాఠశాలకు గర్వకారణంగా నిలుస్తోంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది నిరంతర పర్యవేక్షణతో విద్యార్థుల్లో క్రమశిక్షణ పాదుకొల్పారనడంలో సందేహం లేదు. విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యమిస్తూ విద్యార్థులను మెరికల్లా తీర్చిదిద్దడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా, రెడ్డి జాహ్నవి జాతీయస్థాయి రన్ పోటీలకు ఎంపికవడంతో పాఠశాల కీర్తిప్రతిష్ఠలు మరోమెట్టును అధిరోహించిందని చెప్పడం అతిశయోక్తి కాదు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎస్ ఆచార్యులు రాంబాబు పర్యవేక్షణ, అధ్యాపకుల కృషి ఫలితంగా ఈ పాఠశాలకు మండలంలోని కాదు నేడు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం శుభ పరిణామముగా చెప్పు కోవచ్చు.

# ఆయాలు సేవలను గుర్తించి వేతనం పెంచండి

## మెరకముడిదాం పాఠశాలల ఆయాలు కలక్టరుకు వినతిపత్రం
## ఉద్యోగ భద్రత, పీఎఫ్ సౌకర్యంపై విజ్ఞప్తి
## ఆయాల సమస్యలపై పోరాటం: వైసీపీ అధికార ప్రతినిధి రేగిడి



**మెరకముడిదాం సెప్టెంబర్1 మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో ఆయాలుగా పనిచేస్తున్నవారికి కనీసవేతనం అమలుచేయాలని మెరకముడిదాం మండలానికి చెందిన ఆయాలు కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కోరారు. గొండేల. కుమారి ఆధ్వర్యంలో వారంతా సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్)లో ఈమేరకు కలెక్టరుకు మెమోరాండం అందజేశారు. రోజు రోజుకూ పనిభారం పెరుగుతోందని వారు వాపోయారు. ప్రభుత్వం తమ సేవలను గుర్తించి వేతనం పెంచాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, తమకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆర్థిక ఆసరా కోసం ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఉద్యోగ భద్రతతోపాటు, అనారోగ్య పరిస్థితుల్లో వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. కలెక్టర్ ను కలసినవారిలో మాడుగుల భవానీ, ఎన్ శిరీష, బొత్స ఎల్లమ్మ, టి. పోలమ్మ, ఎమ్. పోలమ్మ, వెంకటలక్ష్మి, ఎస్. దుర్గ, అప్పలమ్మ, సుభద్ర, సత్యవతి తదితరులు ఉన్నారు. తమ మెమోరాండంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారని వారు తెలిపారు. ఇదిలావుండగా, పాఠశాలల ఆయాల సమస్యలపై వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగిడి లక్ష్మణరావు స్పందించారు. కార్మికచట్టం ప్రకారం ఆయాల కనీసవేతనం 20 నుంచి 22 వేల రూపాయలు వరకూ ఉండాలని లేబర్ యాక్ట్-2025 చెబుతోందని అన్నారు. ఈ యాక్ట్ ప్రకారం ఆయాల్లాంటి ఆన్ ఆర్గనైజ్డ్, మెనిమమ్ వేతన వర్గాల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు జరగాల్సి ఉందన్నారు. కానీ, రాష్ట్రస్థాయిలో స్థానిక జీవన ఖర్చుల ఆధారంగా కనీస వేతనం 10 నుంచి 12వేలు చొప్పున ఇవ్వాల్సి ఉంటుందని లక్ష్మణరావు పేర్కొన్నారు. ఈ కనీస వేతనాన్ని ఇదేళ్లకొకసారి జీవనఖర్చు సూచిక ఆధారంగా తనిఖీ చేసి పెంచాల్సి ఉందని చెప్పారు. పాఠశాలల ఆయాల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని లక్ష్మణరావు డిమాండ్ చేశారు.

# ఘనంగా జీవిత బీమా వారోత్సవాలు




**విజయనగరం టౌన్, సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్ :** నగరంలో ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో జీవిత బీమా సంస్థ 69వ వార్షికోత్సవం సందర్భంగా బీమా వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. డీసీసీబీ సీఈఓ సిహెచ్ ఉమామహేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలసీ దారులకు మెరుగైన సేవలు అందించడంలో ఎల్ఐసి ముందంజలో ఉందని చెప్పారు. ప్రజల నమ్మకం, ఆదరణతోనే 69 ఏళ్ల నుంచి విశేషమైన సేవలు అందిస్తుందని చెప్పారు. జీవిత బీమా ప్రజలకు రక్షణగా ఉంటుందని తెలిపారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్.జగదీష్ బాబు మాట్లాడుతూ ప్రజలకు ఆపదలో ఆర్థిక భరోసాను అందించే అనేక పాలసీలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరు ఎల్ఐసి పాలసీ చేసి తమ కుటుంబానికి ఆర్థిక రక్షణ కల్పించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుమిలిలో ఎంపీడీవో సమక్షంలో పింఛన్ల పంపిణీ

**పూసపాటిరేగ, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ :** మండలంలోని కుమిలి పంచాయతీ ప్రధాన కేంద్రంలో ఎంపీడీవో రాధిక ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం కూటమి నాయకుల చేతుల మీదుగా పింఛన్ల దారులకు అందజేశారు.. పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ కుమిలి రావలసి ఉండగా కొన్ని అనివార్య కారణాల వలన కలెక్టర్ పర్యటన రద్దయింది. దీనితో ఎంపీడీవో రాధిక సమక్షంలో కూటమి నాయకుడు గౌతమ్ రెడ్డి చేతుల మీదగా పింఛల్లో పంపిణీని ప్రారం భించే లబ్ధిదారులకు అందజేశారు. కూటమి ప్రభుత్వము అంగవైకల్య పింఛన్లలో కొంతమందిని తొలగించారు అంటూ అసత్య ప్రచారాలు జరిగాయని, తాజాగా అందిస్తున్న పింఛన్లలో ఏ ఒక్కరికి కోతలను విధించకుండా అందరికీ పింఛన్లను పంపిణీ చేసినట్లు ఈ సందర్భంగా కూటమి నాయకుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి వెంకటరావు, కొండపల్లి లక్ష్మణరావు, ఎస్ఎంసి చైర్మన్ చందక రామకృష్ణ, మండల పంచాయతీ విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్రావు, ఆర్ ఐ మాధురి పాల్గొన్నారు.



# రాజ్యాంగ రక్షణ కోసం పోరాటం.. గ్రామ గ్రామాన బీసీ జెండాలు ఎగరాలి

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు



**విజయనగరం సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్:** జిల్లా నియోజక వర్గాల కమిటీలతో పాటు, మండల కమిటీలు ఏర్పాటు చేసి, గ్రామగ్రామాన ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమసంఘం జెండాలు ఎగిరేలా, నిర్మాణ పటిష్టతకు విస్తృతికి కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. సోమవారం విజయనగరం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షునికి, రాష్ట్ర అధ్యక్షుల వారి చేతుల మీదుగా పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు నియామక పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ, బీసీ 139 కులాల ప్రజలందరి అవసరాలు... ఆకాంక్షలు నెరవేర్చేందుకు, ప్రజలందరి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీల హక్కుల సాధనకు- రాజ్యాంగబద్ధ రక్షణల కోసం పోరాడుతూనే ఉన్నామన్నారు. విద్యార్థుల వసతి గృహాల సమస్య నుండి, జాతీయస్థాయిలో జనగణనతో పాటే కుల గణన చేయాలనే వరకు, అనేక సమరశీల పోరాటాలు నిర్వహించి, ఎన్నెన్నో విజయాలు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం సాధించిందన్నారు. గతంలో ఈ జిల్లా మొత్తం బీసీ ఉద్యమాలకు పట్టుగొమ్మగా ఉందని, అంతకుమించి నూతన జిల్లా అధ్యక్షుల నాయకత్వంలో, బీసీ ఉద్యమ నిర్మాణానికి, సంఘాన్ని మరింత బలోపేతం చేయటానికి కృషి చేయాలని కోరారు. ఇంకా ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత పని విధానాన్ని మెరుగుపరుచుకుంటూ, సమిష్టి నాయకత్వంలో ఉమ్మడి కార్యాచరణతో ప్రతి ఒక్క కార్యక్రమం జయప్రదం అయ్యేలా కృషి చేయాలన్నారు. విజయనగరం జిల్లాలో గ్రామ, మండల, స్థాయిలో బీసి సంఘాల కమిటీ వేసి సాంఘ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గోర్లే సూరిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి బుజ్జిబాబు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు వాళ్ళే హరిప్రసాద్, గువ్వల ప్రసాద్ సబ్బి నాగేశ్వరరావు, దువ్వ వేణు,జిల్లా కార్యదర్శి వడిశల శ్రీనివాసరావు, దేనబోయిన అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి



**విజయనగరం టౌన్ సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని, తద్వారా ప్రాణదాతలు కావాలని జనసేన నేత గురాన అయ్యలు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక వై.ఎస్.ఆర్ నగర్ లో ఏబీ ఛారిటబుల్ ట్రస్ట్, డి-కింగ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గురాన అయ్యలు ముఖ్య అతిధిగా పాల్గొని రక్తదాతలకు అభినందనలు తెలిపి, సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరతను అధిగమించేందుకు గణపతి నవరాత్రి ఉత్సవాల్లో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాలో ఎనీమియా, తలసేమియా, సికిల్‌సెల్ వంటి సమస్యలు ఉన్నాయని, వీటితో పాటు అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించేందుకు సరిపడా నిల్వలు లేవని అన్నారు. జిల్లాలో రక్త కొరత తీరాలంటే అపోహాలు విడనాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాన కార్యక్రమంలో పురుషులతో పాటు మహిళలు పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇదే స్ఫూర్తితో ఆరోగ్యవంతు లైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 2 టౌన్ సీఐ టి.శ్రీనివాసరావు, ఏబీ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ ఎం.ఎస్.శ్వారూప్ , వైఎస్ఆర్ నగర్ జనసేన నాయకులు పిడుగు సతీష్ , పిడుగు రాజ్యలక్ష్మీ, టిడిపి నేతలు తోట రమేష్, జి.చిట్టి రాజు, వైకాపా నేత తోనంగి రెడ్డి, వై ఎస్ ఆర్ నగర్ యువత దుర్గ ప్రసాద్, బుల్లెట్ శ్రీను సాయి , బల్ల గౌరీ శంకర్ , బండారువంశీ , భాస్కర్ , విగ్నేష్, చరణ్ , భాను, వర్ధన్ , కళ్యాణ్ , విక్రమ్ , స్వామి, సందీప్ , చిట్టి, రవి, జయంత్ ,రాజేష్ , విక్కీ , చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# బూర్జలో పింఛన్లను పంపిణీ చేసిన కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**సీతానగరం,సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ :** మండలం బూర్జ గ్రామంలో ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. పేదల సేవలో భాగంగా ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లను సోమవారం పంపిణీ చేశారు. గ్రామంలో స్వయంగా ఇంటింటికీ వెళ్లి బడుగు, బలహీన వర్గాలకు చెందిన వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు కలెక్టర్ పింఛన్లు అందించారు. పింఛను పంపిణీ కేవలం సంక్షేమం మాత్రమే కాదని, ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను వ్యక్తం చేస్తుందని తెలిపారు. పింఛన్ల పంపిణీ అనంతరం ప్రజల స్పందనను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు..ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతుందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదల ముఖంలో ఆనందం చూడడమే ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు ఇలా ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించి వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న సంగతిని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం.సుధారాణి, తహసీల్దార్ ప్రశాంత్ కుమార్. ఎంపీడీఓ ఎం.ఎల్.ఎన్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో కేకే వర్మ. వెలుగు ఏపీఎం భారతి తో పాటు సంక్షేమ సహాయకులు. స్థానిక టిడిపి పార్టీ నాయకులు. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి : జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, డిఆర్ఓ కె.హేమలత, ఎస్డిసీ పి.ధర్మచంద్రారెడ్డి, డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణిలతో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన అర్జీదారులు నుంచి వినతులను స్వీకరించిన కలెక్టర్, ప్రతి సమస్యను సావదానంగా విని, సమస్యకు తగిన పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అధికారులు ఎప్పటికపుడు అర్జీలను గమనించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారా అర్జీలు పెండింగ్ ఉండబోవని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ, ఉద్యానవన,పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖాధికారులు కె.రాబర్ట్ పాల్,వై.క్రాంతి కుమార్,టి.కొండలరావు,ఎస్.భాస్కరరావు, ఐసీడిఎస్, డ్వామా పీడీలు టి.కనక దుర్గ, కె.రామచంద్ర రావు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, సీపీఓ ఎస్.ఎస్.ఆర్.కె. పట్నాయక్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే



**చీపురుపల్లి సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్:** ప్రభుత్వం అందిస్తున్న వృద్ధ, వికలాంగుల, వితంతు పింఛన్లను స్థానిక శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు లబ్దిదారులకు అందజేశారు. సోమవారం చీపురుపల్లిలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అదేవిధంగా చీపురుపల్లి మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయాలంటూ అధికారులకు నిర్వాహకులకు పిలుపునిచ్చారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అన్నా క్యాంటిన్ నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ప్రభుత్వ మాజీ విప్ గద్దె బాబురావు, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కె రామ మల్లిక్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రౌతు కామనాయుడు, కనకమాలక్ష్మి ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రేగాన రామారావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి హేమ సుందరరావు, తహశీల్దార్ ధర్మరాజు, మహిళా ప్రతినిధులు సబ్బి సోనియా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దూరు బీసీకాలనీలో ఘనంగా వినాయకచవితి ఉత్సవాలు

**ఉప సర్పంచ్ ఎల్లంనాయుడు ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహణ**
**వెంకటరమణశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు**
**అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఏర్పాట్లు... ఎల్లంనాయుడు**



**గరుగుబిల్లి, సెప్టెంబరు 1, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలోని బీసీ కాలనీలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ మేరకు వినాయక చవితి ఉత్సవాల లో భాగముగా సోమవారం హోమ ము కార్యక్రమమును అర్చకులు బంకుపల్లి వెంకటరమణశర్మ ఆధ్వ ర్యంలో నిర్వహించారు.హోమము లు కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.అదే విధంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు ఉచిత ప్రసాదమును పంపిణీ చేశారు.బీసీ కాలనీలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలలో పాల్గొన్న గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లం నాయుడు తదితరులు ప్రత్యేక పూజలు జరిపారు.ఈకార్యక్రమంలో కొత్తకోట గణపతి గంట సింహాచలం నాయుడు లచ్చిపతుల ఉమ, ఎస్ శ్రీనివాస్, మత్రాపు సూరపునాయు డు ,డోకుల సత్యనారాయణ, తెర్లి నవీన్, డోకుల తిరుపతి, వెంపటాపు సింహాచలం దంపతులు పాల్గొని హోమమును జరిపించుకున్నారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఎస్.ఈ.జెడ్.కు భూమిని గుర్తించండి

## ఏపీఐఐసీ అధికారులను ఆదేశించిన గంటా



**విశాఖపట్నం, సెప్టెంబర్1, మేజర్ న్యూస్ :** మహిళ స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్.ఈ.జెడ్) కోసం భీమిలి నియోజకవర్గంలో 50 ఎకరాల భూమిని గుర్తించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఏపీఐఐసీ అధికారులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ప్రత్యేక ఎస్.ఈ.జెడ్. కావాలని మహిళా పారిశ్రామికవేత్తలు ఎప్పటినుంచో కోరుతున్నారన్నారు. 2014-19 మధ్య తాను మంత్రిగా ఉన్నప్పుడు 100 ఎకరాలు గుర్తించామని, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ విషయాన్ని పూర్తిగా విస్మరించిందని చెప్పారు. ఓజోన్ వ్యాలీ, బావికొండ ప్రాంతాల్లో 25 ఎకరాల నుంచి 50 ఎకరాలు అందుబాటులో ఉన్నాయని ఏపీఐఐసీ అధికారులు గంటాకు తెలియజేశారు. కణమాంలో ఎస్.ఈ.జెడ్.కు అవసరమైన భూమి అందుబాటులో ఉందన్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు కాబోతున్న ఐటీ కంపెనీలకు ఇచ్చిన భూముల సమాచారాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. భీమిలి నియోజకవర్గంలో ఏపీఐఐసీ సేకరించిన, సేకరిస్తున్న భూముల గురించి తెలిపారు. ప్రభుత్వ విధానాల మేరకు ఐటీ, ఇతర పరిశ్రమల అవసరాలకు భూములను సేకరించి సిద్ధంగా ఉంచాలని గంటా శ్రీనివాసరావు సూచించారు. జోనల్ మేనేజర్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన సౌకర్యాలతో క్రీడా మైదానాలు

**భీమిలి సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్:** భీమిలి బ్యాంకు కాలనీ లో నూతనంగా ప్రారంభించిన బ్లూమింగ్ స్టార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం చొరవ....విద్యార్థులతోపాటు మిగతావారికి అవకాశం. విశాఖ నగరానికే పరిమితమైన అధునాతన సౌకర్యాలతో క్రీడా మైదానాలు గ్రామీణ క్రీడాకారులకు సైతం అందుబాటులో ఉండే లక్ష్యంతో బ్లూమింగ్ స్టార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో విశాఖ జిల్లా భీమునిపట్నం జోన్ బ్యాంక్ కాలనీలో పాఠశాల ఆవరణలో బహుళ క్రీడా మైదానాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా డైరెక్టర్ సుకుమార్ పాత్రికేయుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పాటు ఔత్సాహికులకు స్కేటింగ్, క్రికెట్ క్రీడలలో సుశిక్షితులైన కోచ్ ల పర్యవేక్షణలో శిక్షణ ఇప్పిస్తామన్నారు.స్కేటింగ్, బ్యాడ్మింటన్, క్రికెట్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్ బాల్ వాలీబాల్,పికెల్ బాల్(యూఎస్ బేస్డ్) మైదానాలు అందుబాటులో కి తీసుకువచ్చామన్నారు. సోమవారం సాయంత్రం నుండి స్కేటింగ్, క్రికెట్ క్రీడాంశాల శిక్షణ ప్రారంభించామన్నారు .ఈ అకాడమిక్ సంవత్సరం నుండే వివిధ క్రీడాంశాలలో పోటీలు కొనసాగుతాయన్నారు . ఫ్లడ్ లైట్ల వెలుతురులో క్రీడలు నిర్వహిస్తామన్నారు. ఎంతోమంది తమ పిల్లలను వ్యయ, ప్రయాసలకు లోనై క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. క్రీడాంశాల తర్ఫీదు కోసం సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న నగరానికి పంపిస్తున్నారన్నారు. దీంతో క్రీడలో కొంతమందికే పరిమితం అవుతున్నాయన్నారు.ఔత్సాహికులైన క్రీడాకారుల నైపుణ్యాలను ప్రదర్శించేందుకు,శిక్షణ పొందేందుకు అధునాతన సౌకర్యాలు కలిగిన క్రీడామైదానాలు లేవన్నారు. ఈ నేపథ్యంలోనే గ్రామీణ క్రీడాకారులు, ఔత్సాహికులను సైతం ప్రోత్సహించేలా వివిధ క్రీడాంశాల మైదానాలను సుందరీకరించామన్నారు. సదవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు



# అవంతిలో ముగిసిన ప్రాంప్ట్ ఇంజనీరింగ్ పైన వర్క్ షాప్



**తగరపువలస సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ :** తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఒక వారం రోజుల పాటు అనగా ఆగష్టు 25 నుండి 31 వరకు బ్రెయిన్ ఓ విజన్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – డేటా సైన్స్ విభాగం వారు ప్రాంప్ట్ ఇంజనీరింగ్ మీద బీటెక్ మూడవ సంవత్సర విద్యార్థులకు హాండ్స్ ఆన్ ట్రెయినింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రైనర్ గా బ్రెయిన్ ఓ విజన్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి దాసరి ఓబులయ్య వ్యవహరించడం జరిగినది. విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకతను, నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పి. శ్రీలక్ష్మి , హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్, అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – డేటా సైన్స్ విభాగాధిపతి, ఈ కార్యక్రమానికి యు. సంగీత మిశ్రా కోఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వహించారు.

## 12వ వార్డు అధ్యక్షులుగా గాడి సత్యం నియమకం



**ఆరిలోవ, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్** :టీడీపీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా విశాఖ తూర్పు 12వ వార్డు నూతన కమిటీని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీఒమ్మి సన్యాసిరావు నేతృత్వంలో సోమవారం 12వ వార్డు టిడిపి కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వార్డు అధ్యక్షునిగా గాడి సత్యంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా వార్డు కార్యదర్శిగా పోతిన భరత్ ను, ఉపాధ్యక్షులు సూరల బ్రహ్మం, కొత్తలి గోపాల్ ను వార్డు టిడిపి సీనియర్ నాయలు, మహిళా నాయకురాలు ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు తెలిపారు. అనంతరం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు, పార్లమెంట్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలారావు, పార్లమెంట్ పార్టీ కమిటీ సెక్రటరీ ఏడువాక సన్యాసిరావుతదితరులుపాల్గొన్నారు.

## నేరెళ్లవలస వాంబే కాలనీ పరిష్కారించాలని

# జోనల్ కమీషనర్ కు వినతి

**భీమిలి సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ :**భీమిలి నేరెళ్ల వలస వాంబే కాలనీ నివాసం ఉంటున్న ప్రజల సమస్యలపై ఈరోజు సిఐటియు జోన్ కమిటీ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ గారిని కలవడం జరిగింది! ఈ సందర్భంగా సిఐటియు జోన్ కార్యదర్శి ఎస్ అప్పలనాయుడు మాట్లాడుతూ జీవీఎంసీ నాలుగో వార్డ్ నేరెళ్ల వలస వాంబే కాలనీలో డ్రైనేజీ సైడ్ కాలవలు తుప్పలు పల సమస్యలు ఉన్నాయని సమస్యలు వెంటనే పరిష్కా రం చేయాలని! అప్పలనాయుడు డిమాండ్ చేశారు గ్రీవెన్స్ సందర్భంగా జోనల్ కమిషనర్ కి లెటర్ ఇవ్వడం జరిగింది! ఈ కార్యక్రమంలో పంపాను సూర్యనారాయణ అన్నా బత్తుల నర్సింగ్ రావు బాలాజీ శ్రీనివాస్ తదితర వాంబే కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## ఆరిలోవలో అన్నసమారాధన



**ఆరిలోవ, సెప్టెంబర్1, మేజర్ న్యూస్ :** ఆరిలోవ టిబిసి పాయింట్ విగ్నేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన గణేష్ ఉత్సవం వేడుకల్లో మహా విశాఖ నగర్ మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం విగ్నేష్ యూత్ 3వేల మందికి నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమం స్టాల్స్ ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. అనంతరం మాట్లాడుతూ ఆ గణనాథుడి ఆశీస్సులు ఆరిలోవ ప్రజలతో పాటు విశాఖ నగర ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువత ప్రధాన కార్యదర్శి పీతల అప్పిచి, పీతల చందు, విగ్నేష్ యూత్ కమిటీ సభ్యులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు వరి రైతులకు తప్పనిసరి



భీమిలి సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ :భీమిలి సబ్ డివిజన్ లో వరి పంట విస్తర్ణం సుమారు గా 10388 ఎకరాలు. ఆనందపురం, పద్మనాభం మరియు భీమిలి మండలంలో ఆగష్టు 31 తేది నాటికీ 8230ఎకరాలు వరి నాట్లు పూర్తి చేసారు. పద్మనాభం మండలంలో వరి ఊడుపులు ఎక్కువ విస్తీర్ణం చేశారు. పద్మనాభం లో 7576 ఎకరాలు గాను 6709 ఎకరాలు వరి ఊడుపులు పూర్తి చేశారు. ఆనందపురం మండలం లో 1529 ఎకరాలకు గాను 771 ఎకరాలు, అలాగే భీమిలి మండలం లో 1283 ఎకరాలు గాను 750 ఎకరాలు ఈ ఖరీఫ్ సీజన్ కు పూర్తి అగుతున్నందున రైతు లు అందరూ వారు వేసిన వరి ఇతర పంటలకు ఈ క్రాప్ ద్వారా నమోదు చేయించుకావాలి అని తెలియజేసారు. ఈ పంట నమోదు గ్రామ సచివాలయం లో రైతు సేవా కేంద్రం లో ఆఫీస్ వారు మీ పంట వద్ద కు వచ్చి ఫోటో తీసి పంట కు సంబందించిన వివరాలు డిజిటల్ క్రాప్ సర్వే అప్ లో నమోదు చేసి రైతు ఆధార్ కార్డు నెంబర్ మరియు ఫోన్ నెంబర్ ను లింక్ చేయటం జరుగుతుంది. అలాగే ఈ పంట నమోదు వలన పంట బీమా, పంటలు ఋణం పొందేందుకు ఈ నమోదు తప్పకుండ వర్తిస్తుంది. రైతు పండించే పంట కు మద్దత్తు ధర కల్పించడం జరుగుతుంది అని ఒక్కవేల ఈ క్రాఫ్ చేయించు కొనటువంటి రైతు లకు అన్నదాతా సుఖీభవ,పిఎమ్ కిషన్ నిధులు విడుదల కు ఆటంకాలు కలిగే అవకాశం ఉంది అని భీమిలి వ్యవసాయ సంచాయకులు తెలియపరచారు.

## స్వర్ణకార నూతన కమిటీ ఎన్నిక



విశాఖపట్నం, సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ : విశాఖ నగర స్వర్ణ కార సంఘం అధ్యక్షులుగా కర్రి త్రినాధరావు నియమితులయ్యారు. అలాగే సంఘ కార్యదర్శిగా పాటోజు రామకృష్ణ (నాని), కోశాధికారిగా కర్రి రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక స్థానిక విశ్వబ్రాహ్మణ కళ్యాణమండపం లో జరిగింది. విశాఖ నగర విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార సంఘం , ఫైవ్ మేన్ కమిటీ , రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షతన జరిగినటువంటి సమావేశంలో నూతన కమిటీని సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ నేతలు గోడి నరసింహచారి, అలమండ శ్రీను, పక్కి కొండబాబు, గురజాపు రవి, ముదపాక రవి, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# మెట్టూరు మండలం ఏర్పాటుకు సహకరించండి

### ఎమ్మెల్యే యం జి ఆర్ కు మెట్టురు నేతలు విజ్ఞప్తి



**కొత్తూరు, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం నుండి విడదీసి మెట్టూరు కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటు కు కృషి చేయాలని మెట్టూరు నేతలు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావును సోమవారం కలసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే గోవిందరావు ను కలసి మండల ఏర్పాటు ఆవశ్యకత, పరిస్థితులు వివరించారు. మెట్టూరు నూతన మండలంగా ఏర్పడితే విద్య , వైద్యం, త్రాగునీరు, తదితర మౌలిక సదుపాయాలు కలుగుతాయని మెట్టూరు నేతలు ఎమ్మెల్యే కు తెలియ జేశారు. నూతన మండలం గా ఏర్పడితే గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అభివృద్ధి జరుగుతుందన్నారు. వంశధార ప్రాజక్ట్ నిర్మాణం లో భాగం గా పన్నెండు వేల కుటుంబాలు వలస వచ్చి మెట్టూరు ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొన్నారని, వలస వచ్చిన కుటుంబాలు తో సహా స్థానికం గా ఉండే గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక మండలం ఆవశ్యకత ఉందని అందుకు మీ సహకారం అవసరమని వారు ఎమ్మెల్యే గోవిందరావు కు మెట్టూరు నేతలు తెలియ జేశారు. ఆయనను కలసిన వారిలో ఒంద్రుజోల వాసి సామాజిక వేత్త యం పి హెచ్ దవలపర్స్ సియండి బామిడి రాజు, చుక్కా రాంబాబు, సీనియర్ దేశం నేత గెడ్డవలస కమలాకర రావు,గొర్లె గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఏపీ ని అగ్రగ్రామిగా నిలబెట్టాలన్నదే చంద్రబాబు సంకల్పం

### - 30 ఏళ్ల చంద్రబాబు పాలనతో రాష్ట్రానికి కొత్త పుంతలు

### : పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

**పలాస, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** దేశంలో ఆంధ్ర రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలనదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం అని, 30 ఏళ్ల తన పాలనతో రాష్ట్రం కొత్త పుంతలు సంతరించు కుందని పలాస నియోజకవర్గ శాసనసభ్యులు గౌతు శిరీష పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె పలాస లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం స్థానిక మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల క్రితం తొలిసారి ఇదే రోజు న (సెప్టెంబర్ 1 వ తేదీ) సిఎంగా బాధ్యతలు చేపట్టారని, ఈ 3 దశాబ్దాల కాలంలో 4 సార్లు సిఎంగా చంద్రబాబు తెచ్చి న 30 అతి కీలకమైన పథకాలు,కార్యక్రమాలు, సంస్కరణలను వివరించారు. దేశంలోనే సంచలనం సృష్టించిన ప్రజల వద్దకు పాలన అని,ముందెన్నడూ చూడని ప్రజల భాగస్వామ్యం.. జన్మభూమి కార్యక్రమం అని అన్నారు. ప్రజా చైతన్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం,బాలికా విద్యకు ప్రాధాన్యం, మహిళలకు దీపం పథకం,కులవృత్తులకు గౌరవం, బిసిలకు ఆదరణ పథకం,ఎస్సీల రక్షణ కోసం పున్నయ్య కమిషన్ సూచనల అమలు, బిసిలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, మైనారిటీలకు సంక్షేమం, భద్రత,ప్రత్యేక పథకాలు తొలి సారి డ్వాక్రా మహిళా లోకానికి సంఘాల ఏర్పాటు, విద్యుత్ రంగ సంస్కరణల అమలు,ఫలితాల సాధన,ప్రైవేటు రంగంలో తొలి విమానాశ్రయం, టెలికాం సంస్కర ణలకు కీలక సూచనలు, పిపిపి విధానంలో నేషనల్ హైవేస్ కు అంకురార్పణ,గ్రామగ్రామాన రోడ్లు, ఐటీ కి ప్రాధాన్యత –హైటెక్ సిటీ నిర్మాణం,పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజ్ లు,ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజ్ ల ఏర్పాటు,విజన్ 2020 తో పాలనకు కొత్త రూపు,విద్యా రంగంలో మార్పులు ఇవన్నీ ఒక విజన్ కలిగిన చంద్రబాబు నాయుడు కే సాధ్యం అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.



# ఎరువులు కొరతతో రైతులకు ఇబ్బందులు

### ఏఐకేఎం, రైతు సంఘం నాయకులు



**పలాస, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** ఎరువులు కొరతతో జిల్లాలో గల రైతు అందరూ ఇబ్బందులు పడుతున్నారని ఏఐకేఎం రైతు సంఘం నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో వారు మాట్లాడుతూ బొడ్డపాడు గ్రామ 'రైతు సేవా కేంద్రాని'కి రావలసిన ఎరువులు కోటా యూరియా,డి ఏ పి,పోటాష్ ఈ ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ముగుస్తున్నప్పటికి ఎరువులు ఇంతవరకు అందలేదని అన్నారు. ఇదే విషయంపై పలుమార్లు సంబంధిత కాశీబుగ్గ అగ్రికల్చర్ ఆఫీసర్ వారిని మరియు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పలాస వారిని సంప్రదించినా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమం లో బొడ్డపాడు సచివాలయ లో సచివాలయ సెక్రటరి రవి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. బొడ్డపాడు రైతు సేవా కేంద్రం లో ఎరువులు యూరియా,డిఏపి,పోటాష్ గ్రోమోర్,అందుబాటులో ఉన్న సేంద్రియ ఎరువులు సైతం అందుబాటులో ఉంచాలని అఖిల భారత కిసాన్ మహాసభ (ఎఐకేయం) శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ మద్దిల రామారావు డిమాండ్ చేసారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఐ యంయల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు,రైతు నాయకులు పోతనపల్లి. అప్పారావు,నెయ్యిల. యుగందర్ బోనేల హేమా రావు తదితర రైతులు ఉన్నారు.

# కూటమి సూపర్ సిక్స్- సూపర్ హిట్ చేసింది..

### - మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ



**సారవకోట, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి సూచనల మేరకు సారవకోట మండలంలో గుమ్మాపాడు, అక్కివలస, గోపాలపురం,భద్రి, చీడిపూడి తదితర గ్రామాల్లో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాల్లో పాల్గొన్న సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తి వెంకటరమణ. ఈ సందర్భంగా కత్తిరి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు "సూపర్ సిక్స్" అని చెప్పి, నేడు అధికారం లోకి వచ్చేక "సూపర్ హిట్" చేసి చూపించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని సారవకోట మండల టిడిపి అధ్యక్షుడు కత్తి'రి వెంకటరమణ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ భరోసా – ఒకేసారి వెయ్యి పెంచి రూ.4 వేల పెన్షన్ చేసాం, వికలాంగుల పెన్షన్ రూ.6,000 మరియు 10వేలు, 15వేలు ఇవ్వటం ద్వారా ఈ నెలకు 63.48లక్షల మంది రూ.2,750 కేటాయించటం,తల్లికి వందనం – ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి రూ.15 వేలు చొప్పున ఇచ్చాం,అన్నదాత సుఖీభవ – మొదటి విడతగా 48 లక్షల రైతులకు ఒక్కొక్కరికి రూ.7 వేలు వాళ్ళ అకౌంట్ మొత్తం రూ.3143 కోట్లు జమ చేయటం, దీపం పథకం ద్వారా – రూ.2,648 కోట్లుతో సంవత్సరానికి అర్హతగల కుటంబానికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. స్త్రీ శక్తి – ఆడబిడ్డలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తీసుకొచ్చాం, మెగా డీఎస్సీ 4 నెలలు లో పూర్తి చేసి – 16,347 టీచర్ పోస్టులు నియామకం, పోలీసు ఉద్యోగ నియామక ఫలితాలు విడుదల, యువగలం పాదయాత్రలో యువనేత నారా లోకేష్ బాబు ఇచ్చిన మాట ప్రకారము 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఇప్పటికే 10 లక్షల కోట్ల'తో నూతన పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

# ప్రజల జీవనోపాధి గురించి ఆరా తీసిన ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్



**రణస్థలం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ( ఎన్ ఈ ఆర్ ) కోష్ట రోడ్డుపక్కన కూరగాయలు అమ్ముతున్న వ్యాపారస్తులను కలుసుకుని ఆత్మీయంగా మాట్లాడారు. "ఏవమ్మా కూరగాయల వ్యాపారం ఎలా ఉంది..? అంటూ కూరగాయల రేట్లు ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన కూరగాయలనే అందించ డానికి నేరుగా రైతుల నుండే కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే కూరగాయల వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలు, కష్టసుఖాలు అడిగి తెలుసుకుంటూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ప్రభుత్వం నుంచి సహాయం అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పేదల పెద్దన్న చంద్రబాబుకు ఇంటింటా కృతజ్ఞతలు



**నరసన్నపేట, సెప్టెంబర్ 1, మెజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కళింగ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణం నాయుడు, మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ సాసు పల్లి కృష్ణబాబు. సోమవారం ఉదయం నూతనంగా మంజూరైన డయాలసిస్ పెన్షన్ 10000 రూపాయలు గాంధీనగర్ కు చెందిన అంపలాం లిఖిత అందజేశారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను పథకం కింద ప్రభుత్వం ప్రతిష్టాత్మంకముగా చేపట్టి ప్రతి నెల1వ తేదీన లభిదారుని ఇంటికి తెల్లవారేసరికి అధికారులు కూటమి నాయకుల ద్వారా చేర్చే విధానంతో పింఛన్ లబ్ధిదారుల కల్లలో ఆనందాన్ని నింపి, పెద్ద కుమారుడులా ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటున్న, పేదల పెద్దన్న చంద్రబాబుకు పింఛన్దారులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని కృష్ణబాబు అన్నారు . పేద ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని నింపిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారని, పింఛన్ అందించిన ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యులంతా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని రోనంకి అన్నారు. నరసన్నపేట పట్టణంలోని గాంధీ నగర్,కోవిలివీధిలో ఇంటింటా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో వీరితోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయకుని ఉత్సవాలు..



**నరసన్నపేట, సెప్టెంబర్ 1, మెజర్‌న్యూస్:** స్థానిక శ్రీదేవినగర్, సాయినగర్ కాలనీలలో వినాయకుని ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్య క్రమంలో భాగంగా ఆదివారం రాత్రి కోలాటాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసన్నపేట పట్టణంలో శ్రీదేవినగరం సాయినగర్ భక్తులతో కిక్కిరిసిపోయింది కమిటీ సభ్యులు శ్రీలక్ష్మి, ఎన్టీవీ మధుసూదన్ రావు, హరి, ప్రమీల మాట్లాడుతూ గత 27వ తేదీ వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించడంతో నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. తొమ్మిది రోజులు కచేరీలు కోలాహటాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సుమారుగా 200 మందితో ముత్తయిదువులతో కుంకుమ పూజలు, సంస్కృతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు అన్నారు.

## పెన్షన్ పంపిణీ చేసిన ప్రగడ నాగేశ్వరరావు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురం మండలం ఇరువాడ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ పేటెంట్ రైట్ ఒక్క తెలుగుదేశం పార్టీకే చెందుతుందని, సహతోన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేస్తారని, తెలుగుదేశం పార్టీ పాలనలో పెన్షన్ అనేది ప్రజల హక్కు మరియు పేదలకు భరోసాని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు సారధ్యం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి ఒక్క అర్హుడికి కూడా పెన్షన్ ఆపలేదు అని,కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలుపై ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అనర్హులు మరియు వారి పార్టీ కార్యకర్తలకు పెన్షన్లను కేటాయించారని, ఇప్పటివరకు ఒక్క అర్హులైన లబ్ధిదారుని పెన్షన్ కూడా తొలగించలేదని, ఎవరి పెన్షన్ను ఏ పరిస్థితులను తీసివేయడం జరగదు అని తెలిపారు.క్లస్టర్ ఇంచార్జ్ మామిడి శివ అప్పారావు, గ్రామ శాఖ అధ్యక్షులు కుందిరి అప్పలరాజు,బండి సూరిబాబు, పిల్లా వెంకటరావు, నాగరాజు, కన్నాం నాయుడు,పిల్లా స్వామి,కట్టుమూరి చిట్టేశ్వరావు, అప్పలరాజు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాలకు వైకల్యం గుర్తింపు శిబిరం



**రావికమతం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ఉచిత ఉపకరణాలు పంపిణీకి అవసరమైన వైకల్యం గుర్తింపు శిబిరం ఈ నెల 3న నిర్వహించనున్నారని ప్రత్యేక ఉపాధ్యాయులు బొడ్డు మహాలక్ష్మి నాయుడు జగన్నాథ నాయుడు సోమవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ - సమగ్ర శిక్ష మరియు ఆల్మి కో సంస్థ సంయుక్తంగా 0 నుండి 18 సంవత్సరాల లోపు పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు చోడవరం జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిబిరానికి తరలి వెళ్లాలని వీరు తెలిపారు. శారీరక వైకల్యం గల దివ్యాంగ విద్యార్థులు మోటారైజ్డ్ బ్యాటరీ ట్రై సైకిల్స్, వీల్ చైర్లు, ట్రై సైకిల్స్, సిపి చైర్లు , రోలేటర్స్, వాకర్స్, వినికిడి లోపం గల దివ్యాంగ విద్యార్థులు వినికిడి యంత్రాలు, దృష్టిలోపం గల దివ్యాంగ విద్యార్థులు బ్రెయిలీ కిట్స్ , మేధో వైకల్యం గల దివ్యాంగ విద్యార్థులకు ఎం .ఆర్ కిట్ లు ఉచితంగా పొందుటక చోడవరం నియోజకవర్గం లో ఉన్న నాలుగు మండలాలు తోపాటు రోలుగుంటలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు ఈ శిబిరానికి రావాలని కోరారు. దివ్యాంగ విద్యార్థులు యూ. డి .ఐ .డి కార్డ్ ,సదరం సర్టిఫికెట్ , ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్ ,ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ ,రెండు ఫొటోలును గుర్తింపు శిబిరానికి తీసుకురావలసిందిగా కోరారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి :సిఐటియు




**అచ్చుతాపురం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** కుటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈరోజు అచ్చుతాపురం దోసూరు తిమ్మరాజుపేట గ్రామాల్లో భవన నిర్మాణ కార్మికుల సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, కన్వీనర్ కె సోమునాయుడు మాట్లాడుతూ సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేసి కార్మికులకు రక్షణ కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలు చేయాలని ఈ నెల 15వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అధిక సంఖ్యలో భవననిర్మాణ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగ్లో ఉన్న క్లైములు పరిష్కరించి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు భవననిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని గుర్తింపు కార్డులు ఈఎస్ఐ పీఎఫ్ పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల అధ్యక్షులు రాజన్న అప్పలనాయుడు రమేష్ రాజు వసంత చిట్టిబాబు పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు సి.ఐ. గా శ్రీనివాసరావు



**కొయ్యూరు, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** కొయ్యూరు పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఈయన గతంలో కొయ్యూరు స్టేషన్లో ట్రైనీ ఎస్సైగా జాయిన్ అయ్యారు. అటుపై 2008 నుండి 2010 వరకు రెగ్యులర్ ఎస్సైగా కొయ్యూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు. ఇంతవరకు కొయ్యూరు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించిన పి. వెంకటరమణ అల్లూరి సీతారామరాజు జిల్లా సోషల్ మీడియా సైబర్ సెల్ కు బదిలి అయ్యారు.

## ఐద్వా జిల్లా మహాసభలో విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు

### అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు మాణిక్యం





**అచ్చుతాపురం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా మహాసభ కసంకోటలో జరిగింది31..8...205 ఈ సభకి అనకాపల్లి జిల్లా నలుమూలల నుంచి మహిళలు 100 మంది ప్రతినిధులు హాజరయ్యారు అలాగే రాష్ట్ర అధ్యక్షులు బలివాడ ప్రభావతి రాష్ట్ర నాయకులు సత్యవతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సభలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ మహిళలకు రక్షణ కరువైందని రక్షణ కల్పించాలని ప్రభుత్వాలు మద్యం గంజాయి మత్తు పదార్థాలు నియంత్రించాలని ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టంగా అమలు చేయాలని నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలని మహిళ ఉపాధి కల్పించాలని ఫ్రీ బస్సులు పెంచాలని అనకాపల్లి జిల్లా నుంచి వచ్చిన 100 మంది ప్రతినిధులతో మాట్లాడి జిల్లా కమిటీని ఎన్నుకొని జిల్లా ప్రెసిడెంట్ సెక్రటరీ ఎన్నిక చేయడం జరిగింది. ఈ ఎన్నికలో ఏకాగ్రేయంగా జిల్లా అధ్యక్షులు పి మాణిక్యం జిల్లా సెక్రెటరీ డిడి వరలక్ష్మి జిల్లా ట్రెజరర్ కెవిఎస్ సూరి ప్రభ జాయింట్ సెక్రెటరీ ఆర్ లక్ష్మి జాయింట్ సెక్రెటరీ కె మంగతాయారు జాయింట్ సెక్రటరీ గంగిరెడ్ నారాయణమ జిల్లా కమిటీ సభ్యులు కే వాణి గారు గౌరవ అధ్యక్షులు జి గౌరీ తుంపాల అన్నపూర్ణ మన్యాల బంగారమ్మ నాగమణి అనకాపల్లి జిల్లా ఐదో మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా అధ్యక్షులు భీమానికి డిడి వరలక్ష్మి ఎన్నికవ్వడం జరిగింది కమిటీ సభ్యులు 16 మంది పాల్గొన్నారు.

## రెవెన్యూ రికార్డులు తారుమారు చేస్తున్న

# గొలుగొండ అధికారులపై చర్య తీసుకోవాలి

### ఏపీ ఆదివాసి సంఘం కన్వీనర్ రాజు



**రావికమతం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** సాగులో ఉన్న ఆదివాసీల పేర్లు రెవెన్యూ రికార్డులు నుంచి తొలగిస్తున్న గొలుగొండ రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏపీ ఆదివాసి సంఘ జిల్లా కన్వీనర్ మోసూరు రాజు డిమాండ్ చేశారు. చీమలపాడు పంచాయతీ వలసల పాలెం లో సోమవారం ఈ సంఘ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొలుగొండ మండలం పాత మల్లంపేట గ్రామంలో 36 ఎకరాల భూములును తాతల నాటి నుంచి సాగు చేస్తూ అడంగల్ లో కూడా పేర్లు నమోదయి ఉన్న ఆదివాసీలకు ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా రెవెన్యూ రికార్డుల నుంచి పేర్లు తొలగిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ ఆర్ఓఆర్ చట్టం ప్రకారం సాగులో ఉన్నవారు ఎవరైనా వారికి తహసీల్దార్ స్థాయి అధికారి నోటిస్ ఇచ్చి అభ్యతంరాలు స్వీకరించిన తరువాత మాత్రమే రెవెన్యూ రికార్డులు సవరించాలని చట్టం లో ఉందని రాజు తెలిపారు. అయినప్పటికీ గొలుగొండ రెవెన్యూ అధికారులు చట్టాన్ని తుంగలో తొక్కి 36 ఎకరాలలో 23 ఎకరాలు అమెరికా పౌరసత్వం కల వ్యక్తికి ఆదివాసీలు సాగు చేస్తున్న భూములను కట్టబెట్టాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు ఈ విషయమై గ్రామంలో జిల్లా కలెక్టర్ స్థాయి అధికారిచే సమావేశం నిర్వహించి వాస్తవాలను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. అడ్డదారులు తొక్కిన రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

## ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దువ్వాడ శ్రీధర్

**పలాస, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త,పలాస పిఏసీఎస్ పూర్వ అధ్యక్షులు,పలాస శివాజీ నగర్ శ్రీ శిరిడి సాయి సంస్థాన్ ట్రస్టు అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ (బాబా) కోరారు.వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి శివాజీ నగర్, వాసుదేవ పేట, రాజగోపాల పురం తదితర ప్రాంతాలలో గణనాధునికి ఏర్పాటుచేసిన మండపాలలో పలురూపాలలో కొలువైన బొజ్జ గణపయ్య ను సోమవారం దువ్వాడ శ్రీధర్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వమే వినాయకుని తత్వమని అన్నారు.వినాయక చవితి అంటే చిన్న పిల్లలు,విద్యార్థులలోను ఒక ప్రత్యేకత సంతరించుకున్న పర్వదినమని చెప్పారు.కుల మత ప్రాంతీయ బేధాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకునే పండుగ వినాయక చవితి అని శ్రీధర్ చెప్పారు.ఈ సందర్భంగా పలు మండపాలలో శ్రీధర్ కు పూజా కమిటీ నిర్వాహకులు దుశ్శాలువతో సన్మానించి సత్కరించారు.కార్యక్రమం లో సప్ప సింహాచలం,దాసరి విజయ్,కాల తిరుమల, కిల్లి ఆనంద్,మార్పు శ్యామ్,పిట్ట రవి కుమార్,ప్రదీప్ పండా,కాళీ మాస్టారు,జినగ రాంనరేష్,తిరుణగరి శ్రీనివాస్,సుబ్బి రెడ్డి,మూల దయాకర్,కింతలి బాబురావు,సాయి వర్ధన్



తదితరులు పాల్గొన్నారు.అలాగే పలాస మండలం మాకన్నపల్లి గ్రామం లో శివాలయం గ్రానైట్ ఫ్లోరింగ్ నిర్మాణానికి దువ్వాడ శ్రీధర్ (బాబా) చేతులు మీదుగా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ పెద్దలు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# చంద్రన్న 30 ఏళ్ల పాలనలో

# 30 అభివృద్ధి సోపానాలు...

### రాష్ట్ర కళింగ వెల్ఫేర్ డెవలప్మెంట్, కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణ నాయుడు



**నరసన్నపేట, సెప్టెంబరు 1, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల క్రితం తొలిసారి సెప్టెంబరు 1వ తేదీన సిఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ 3 దశాబ్దాల కాలంలో 4 సార్లు సిఎంగా చంద్రబాబు తెచ్చిన 30 అతి కీలకమైన పథకాలు, కార్యక్రమాలు, సంస్కరణలు అమలు చేశారని ఆంధ్రప్రదేశ్ కళింగ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణ నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తన 30 ఏళ్ల పాలనలో అవసరమైన విజన్ తో ముందుకు సాగిన ముఖ్యమంత్రి పాలనా సంస్కరణలు..

1. దేశంలోనే సంచలనం ప్రజల వద్దకు పాలన 2. ముందెన్నడూ చూడని ప్రజల భాగస్వామ్యం.. జన్మభూమి కార్యక్రమం 3. ప్రజా చైతన్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం 4.బాలికా విద్యకు ప్రాధాన్యం - మహిళలకు దీపం పథకం 5.కులవృత్తులకు గౌరవం- బిసిలకు ఆదరణ పథకం 6.ఎస్సీల రక్షణ కోసం పున్నయ్య కమిషన్ సూచనల అమలు 7. బిసిలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 8.మైనారిటీలకు సంక్షేమం, భద్రత, ప్రత్యేక పథకాలు 9.తొలి సారి డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటు 10. విద్యుత్ రంగ సంస్కరణల అమలు, ఫలితాల సాధన 11.ప్రైవేటు రంగంలో తొలి విమానాశ్రయం 12.టెలికాం సంస్కరణలకు కీలక సూచనలు 13.పిపిపి విధానంలో నేషనల్ హైవేస్ కు అంకురార్పణ- గ్రామగ్రామాన రోడ్లు 14.ఐటీ కి ప్రాధాన్యత -హైటెక్ సిటీ నిర్మాణం 15. పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజ్‌లు 16.ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజ్ ల ఏర్పాటు 17.విజన్ 2020 తో పాలనకు కొత్త రూపు 18.విద్యా రంగంలో మార్పులు - 1.80 లక్షల టీచర్ల నియామకం-నాలెడ్జ్ ఎకానమీకి నాంది 19. స్థానిక టూరిజానికి అత్యంత ప్రాధాన్యం- దేవాలయాల పరిరక్షణ 20.డిజిటల్ గవర్నెన్స్ తో సేవలు సులభతరం 21.డిజిటల్ కరెన్సీ కమిటీ కి నేతృత్వం 22.స్వచ్ఛభారత్ కమిటీకి నేతృత్వం 23.అన్నా క్యాంటీన్ లు 24. రైతుల కోసం దేశంలో తొలి సారి ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ 25.అన్నదాతకు అండ- రైతులకు సబ్సిడీలు, యాంత్రీకరణ, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం 26. నదుల అనుసంధానంలో విజయం 27.అట్టడుగున ఉన్న దళితుల కోసం ఎస్సీ వర్గీకరణ అమలు 28. రియల్ టైం గవర్నెన్స్ - పారదర్శక పాలన 29.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి నిర్మాణం 30. పేదరిక నిర్మూలన-పి 4. వంటి వినూత్న పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు రోణంకి కృష్ణం నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. సంక్షేమము అభివృద్ధి సమపాళ్లలో ప్రజలకు అందిస్తూ ఎన్డీఏ కూటమి సహకారంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి రాష్ట్ర ప్రజలందరూ సహకరించాలని, కూటమి ప్రభుత్వ సారధ్యానికి సంపూర్ణ మద్దతు ఇస్తూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కృష్ణం నాయుడు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ విధ్వంసకర 2019 -24 పాలనతో విసుగు చెందిన ప్రజలు చూపించిన తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి అఖండ మెజారిటీని అందించి సుస్థిర అభివృద్ధి పాలనకు అవకాశం కల్పించిన వెంటనే ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ అభివృద్ధిలో ముందుకు సాగుతూపాలన సాగిస్తున్న చంద్రబాబుకు ఆ భగవంతుడు సహకరించాలని, కూటమి ప్రభుత్వ సారధ్యం, చంద్రబాబు దార్శినికత విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా అభివృద్ధికి ఎంతో అవసరమని రోణంకి కృష్ణమనాయుడు అన్నారు..

# పాతినవానివీధిలో మహా అన్నదానం

**ఆముదాలవలస, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆమదాలవలస పట్టణంలో ఉన్న పాతినవాని వీధిలో అన్నదాన కార్యక్రమాన్ని వినాయక నిర్వాహ కమిటీ సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. స్థానిక మాజీ కౌన్సిలర్ పొన్నాడ చిన్నారావు, డీలర్ పాతిన రమణ, బాగాది శ్రీహరి, యువత ఆధ్వర్యంలో సుమారు 1500 మందికి అన్న సంతర్పణ చేశారు. పశ్చిమబెంగాలికి చెందిన కొంతమంది యువకులు ఎలక్ట్రికల్ పని నిమిత్తం ఈ ప్రాంతంలో ఉన్నారు. ఆ యువకులు పాతినవాని వీధిలో జరిగే అన్నదాన కార్యక్రమంలో గూనచారు తయారు చేశారు. దీన్ని భక్తులు ఆప్యాయంగా ఆరగించారు. ఉదయం వర్షం కురుస్తున్నప్పటికీ వంటల తయారీ జరిగింది. భోజనాలు సమయానికి కొంత ఉపశమనం కలగడంతో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యువత వివిధ వర్గాల రాజకీయ నాయకులు పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

# ఆటుపోట్లు ఎదుర్కొనే నేత చంద్రబాబు

### - 30 ఏండ్లు రాజకీయాల్లో మార్గదర్శిగా నిలిచిన వ్యక్తి


### - చంద్రబాబు రాజకీయలో మహిళలు అభివృద్ధికి కృషి



**కొత్తూరు, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథం లో నడిపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకట రమణ మూర్తి అన్నారు. తన రాజకీయ ప్రస్థానం నేటితో ముప్పై ఏండ్లు పూర్తి చేసుకొన్న సందర్బంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఈ విధంగా అన్నారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ లో ఐటీ అభివృద్ధి విశేష కృషి చేసి ఐటీ హాబ్ గా రూపొందించిన ఘనత అయనదే నన్నారు. అదేవిధంగా విభజన ఆంధ్రప్రదేశ్ లో క్వాంటం వ్యాలి ఏర్పాటుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు. హుదూత్ తుపాన్ వచ్చినప్పుడు విశాఖ లో మాకాం వేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకొని పాలన గాడిలో పెట్టారని అన్నారు. అదే విధంగా తిత్లీ తుపాన్ లో శ్రీకాకుళం జిల్లా పలాస లో ఉండి సహాయక చర్యలు చేపట్టారని అన్నారు. గతంలో వచ్చిన తుపాన్ కు భువనేశ్వర్ రాకపోకలు నిలిచిపోతే శ్రీకాకుళం జిల్లా నుండి యంత్రాంగాన్ని పంపించి సహాయక చర్యలు చేపట్టి ఒడిశా ప్రజలు, పాలకులు, అధికార్లు మన్ననలు పొందారని అన్నారు. రాష్ట్రంలో ఎన్ని అడ్డంకులు ఉన్న పోలవరం, అమరావతి రాజధాని నిర్నీత గడువ లో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మహిళలు పక్ష పాతిగా చంద్రబాబు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, డ్వాక్రా సంఘాల ఏర్పాటుచేసి వారి అభివృద్ధి కు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యం లో స్త్రీ శక్తి పథకం అమలు చేసి ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని అన్నారు. తన రాజకీయ ప్రస్థానంలో నిత్య కృషీ వళుడుగా రాష్ట్ర అభివృద్ధి లో తన ముద్ర ఉందనడం లో అతిశయోక్తి లేదని అన్నారు. మీడియా సమావేశం కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాసు నాయుడు, యస్ రాజారావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

### అధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు అదికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర రెడ్డిలతో సోమవారం సాయంత్రం మాట్లాడి వర్షపాతం, నదులలో ప్రవాహ పరిస్థితులపై ఆయన సమాచారం తీసుకున్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా ప్రభుత్వం జారీ చేసే బులెటిన్లను పాటించాలన్నారు. ముందు రోజుల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని మంత్రి సూచించారు. కాల్వలు, చెరువులపై క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షణ చేయాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖకు ప్రత్యేక సూచనలు చేశారు. విద్యుత్, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖలు కలసి వర్షాల ప్రభావాన్ని అంచనా వేసి చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే నివేదించాలని ఆదేశించారు. ఉత్తర కోస్తాలో వచ్చే వారంలో 10-30 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరికలు, అలాగే వాతావరణ మార్పుల ప్రభావంతో సెప్టెంబరులో ఏర్పడే అల్పపీడనాలు వాయుగుండాలుగా మారి విశాఖ పరిసరాల్లో తీరం దాటే అవకాశం 60 శాతమని నిపుణులు చెబుతున్నారని, విపత్తుల నిర్వహణ సంస్థ కూడా రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ ఇప్పటికే తెలిపిందని మంత్రి అచ్చెన్నాయుడు గారు గుర్తు చేశారు.

# డ్వాక్రా విఏఓపై చర్యలు తీసుకోవాలని పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు



అచ్యుతాపురం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్: అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామంలో డ్వాక్రా విఏఓగా ఎరిపల్లి కోదండమ్మ అనే యువతి పని చేస్తున్నందున ఆమె వద్ద అనేక మంది వివాహితుల ఫోన్ నెంబర్లు ఉండటంతో ఆమె వివాహం అయిన వారిని విడగొట్టి మరొక వ్యక్తిని అంటగట్టి వారి నుండి అధిక మొత్తం సొమ్ము అక్రమంగా సంపాదిస్తూ ఎందరో అమాయక ప్రజల కుటుంబాలతో చెలగాటమాడుతుందని, ఇది వరకే అనేక సార్లు డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న వారిని మోసగించి అన్యాయంగా వారి నుండి డబ్బులు కాజేసిందని, ప్రశ్నిస్తున్న వారిపై అక్రమంగా కేసులు పెట్టి భయాళోందనకు గురిచేస్తుందని ఆమె పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మేరుగు నూకమ్మ మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులతో కలిసి ఈరోజు పీజీఆర్ఎస్ లో అనకాపల్లి జిల్లా కలెక్టర్ కు మరియు జిల్లా ఎస్పీకి చేసిన ఫిర్యాదు చేయడం జరిగింది అని నూకమ్మ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై. అరుణ,మంగ,దేవి,నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో పెన్షన్లు పంపిణీ చేసిన స్పీకర్ సతీమణి పద్మావతి




నర్సీపట్నం, సెప్టెంబరు 1, మేజర్‌న్యూస్: నర్సీపట్నం మున్సిపాలిటీ 26వ వార్డుకు చెందిన కౌన్సిలర్, గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి సతీమణి చింతకాయల పద్మావతి గారు సోమవారం తెల్లవారుజామున 6 గంటలకు ప్రారంభమైన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఇంటింటికీ స్వయంగా వెళ్లి అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ – "పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు ప్రతి అర్హుడికీ నెలకు రూ.4,000 చొప్పున పెన్షన్ అందజేస్తున్నాం. ఇది ప్రజలలో ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి వికలాంగుడికి పెన్షన్ అందుతోందని, వికలాంగుల పెన్షన్లు తీసివేస్తున్నారనే అసత్య ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. ఎవరి పెన్షన్లు కూడా తీసివేయలేదని, అందరికీ పెన్షన్లు సకాలంలో అందుతున్నాయని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల మేలు చేసే ప్రభుత్వం, కీడు చేసే ప్రభుత్వం కాదని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి ప్రోత్సాహంతో నర్సీపట్నం పట్టణ అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని పద్మావతి గారు తెలిపారు. గత ఏడాది మున్సిపాలిటీకి రూ.21 కోట్ల నిధులను తీసుకురాగా, తాజాగా మరో రూ.6 కోట్ల రూపాయలను విఎంఆర్‌డిఏ నిధులు మంజూరు చేయించడంలో స్పీకర్ గారి కృషి అపారమని కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ కోరుప్రోలు శ్రీనివాస్ రావు, వార్డు కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు రద్దయిన దివ్యాంగులకు కూడ పెన్షన్ల పంపిణీ

### ఎండిఓ సీతారామస్వామి



రావికమతం, సెప్టెంబర్ 1 , మేజర్‌న్యూస్: పెన్షన్లు రద్దయిన దివ్యాంగులకు కూడ సెప్టెంబర్ నెల పెన్షన్ ను సోమవారం పంపిణీ చేశామని ఎండిఓ ఎన్. సీతారామస్వామి తెలిపారు మండలం లో 375 మందికి దివ్యాంగ పెన్షన్లు ప్రతినెల పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందేనన్నారు. ఇటీవల ఈ లబ్ధిదారుల వైకల్యంపై వైద్యులు తనిఖీ చేసి 56 మంది దివ్యాంగ పెన్షన్లు పొందుటకు అనర్హులు గా గుర్తించడంతో వీరందరికీ పెన్షన్ రద్దు చేస్తున్నట్టు వ్యక్తిగతంగా ప్రభుత్వ ఆదేశాలు కూడ అందజేశామని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయం పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈ 56 మంది తమకు దరఖాస్తు చేసుకున్నారని ఆయన వివరించారు. అయితే వీరందరికీ సెప్టెంబర్ నెలకి సంబంధించి పెన్షన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినందున పెన్షన్ పంపిణీ చేశామని ఆయన తెలిపారు. సెప్టెంబర్ నెలకి సంబంధించి భర్తలు చనిపోయిన 12 మంది భార్యలకు పెన్షన్ మంజూరు అయిందని దీనిని కూడా పంపిణీ చేశామని చెప్పారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి మృతి



సబ్బవరం, సెప్టెంబర్ 1 , మేజర్‌న్యూస్: సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సబ్బవరం లో బి.ఏ., హిస్టరీ మేజర్ కోర్స్ రెండవ సంవత్సరం చదువుతున్న కేసుబోయిన సుబ్రహ్మణ్యం నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు, కళాశాల ప్రిన్సిపల్, డాక్టర్ బి శంకర్ గారు తెలియజేయడంతో పాటు, విద్యార్థి మృతి పట్ల, అధ్యాపకులు మరియు విద్యార్థులు ప్రగాఢమైన సానుభూతి తెలియజేస్తూ, సుబ్రహ్మణ్యం మృతి వారి తల్లిదండ్రులకు తీరని శోకం అని, డాన్స్ మరియు వాలీబాల్ లో మంచి ప్రతిభ గల వాడు అని, గుర్తు చేసుకుంటూ, ఆయన ఆత్మ శాంతించాలని, ప్రతి ఒక్క విద్యార్థి, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని కోరారు.

## ఉద్ద పాలెం గ్రామంలో భారీ అన్న సంబరాధన

### శ్రీ కొత్తమ్మ తల్లి యూత్ ఆధ్వర్యంలో



అచ్యుతాపురం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్: మండలంలో ఆర్ఆర్ కాలనీ లో గల ఉద్దపాలెం కాలనీలో శ్రీ కొత్తమ్మ తల్లి యూత్ ఆధ్వర్యంలో కొత్తమ్మ తల్లి గుడిలో ఏర్పాటుచేసిన శ్రీ సిద్ధి వినాయకుని నవరాత్రుల మహోత్సవంలో భాగంగా సోమవారం కమిటీ సభ్యులు సహాయంతో సుమారుగా 2500 మందికి అన్న సంబరాధన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజన భాష సీఎం రాజన నర్సింగ్ రావు వైస్ సర్పంచ రాజు శేఖర్ రాజు గోపి కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జల్లూరు బ్రిడ్జి వద్ద మల్లవరం ఛానల్ గండి

### పరిశీలించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, సెప్టెంబరు 1, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా, మాకవరపాలెం మండలం గిడుతూరు గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం, గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు కోటవురట్ల మండలం జల్లూరు బ్రిడ్జి వద్ద సుకలయ చెరువు మల్లవరం వాటర్ ఛానల్‌లో ఇటీవల గండి పడిన ప్రాంతాన్ని స్వయంగా వెళ్లి పరిశీలించారు. తరువాత మీడియా సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా వాటర్ ఛానల్ గండిపడిన ప్రాంతాన్ని వెంటనే పూడ్చకపోతే సుమారు 850 ఎకరాల పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. గండి పడిన విషయం తెలుసుకున్న వెంటనే తక్షణ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. గండి మరమ్మతుల కోసం అధికారులు అంచనాలు వేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడినట్లు స్పీకర్ వివరించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే, నాతవరం మండలం తాండవ రిజర్వాయర్ కింద సుమారు 53 వేల ఎకరాలకు సాగునీరు అందుతున్నదని తెలిపారు. ఈ రిజర్వాయర్ అభివృద్ధికి సంవత్సర కాలంలో రూ.6.30 కోట్ల నిధులతో 75 పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. అదనంగా, రూ.2.66 కోట్ల అంచనాలతో 25 పనుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఈ రిజర్వాయర్ దుగ్గాడ ఛానల్ ద్వారా కోటవురట్ల మండలంలోని 2,800 ఎకరాలకు సాగునీరు అందుతున్నదని, ఈ సంవత్సరం ఇరిగేషన్ బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించి 2,800 ఎకరాల భూమికి సాగునీరు నిరంతరం అందేలా చర్యలు తీసుకుంటామని స్పీకర్ వివరించారు. కాలువ గట్టు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసిన స్పీకర్, రైతుల జీవనాధారమైన కాలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా రైతులదేనని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నాయుడు, మాకవరపాలెం మండలం పార్టీ ప్రెసిడెంట్ ఆర్ వై పాత్రుడు, మాకవర పాలెం టిడిపి నాయకులు అల్లంపల్లి వెంకటరమణ. ఉప సర్పంచ్ లాలం రాము. ఆర్డీవో వి.వి. రమణ, ఇరిగేషన్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి అలంకరణకు కాదు.. ప్రజా సేవకు నిలవాలి

**దివంగత నేతలు లచ్చన్న,విశ్వనాథం ఆదర్శం కావాలి**

**మాజీ ఎంపి కణితి,విగ్రహావిష్కరణ సభలో ఎమ్మెల్యే శిరీష**



**పలాస, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** రాజకీయాలలో పదవి అలంకరణకు కాకూడదని,ప్రజా సేవకు నిలవాలని,దివంగత నేతలు గౌతు లచ్చన్న,కణితి విశ్వనాథం ఆదర్శం కావాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు.పలాన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం డాక్టర్ కణితి విశ్వనాథం విగ్రహావిష్కరణ మరియు ఆడిటోరియంలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీష పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవులతో వచ్చిన అధికారం కన్నా ప్రజాభిమానంతో వచ్చిన గౌరవం గొప్పదని కణితి విశ్వనాథం నిరూపించారన్నారు.దివంగత నేతలు గౌతు లచ్చన్న, కణితి విశ్వనాథం విగ్రహాలు దేవాలయం లాంటి విద్యాసంస్థల్లో ఆవిష్కరించ బడ్డాయి అంటే వారు పదవులలో ఉన్న సమయంలో ఈ ప్రాంత అభివృద్ధికి వారు అందించిన సేవలు కారణమన్నారు.పలాస లో ప్రభుత్వ ఐటిఐ ఏర్పడిందని దానికి మూల కారణం విశ్వనాథం అని దీని వల్ల ఎంతో మందికి విద్య, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నరు.పదవీ కాలంలో ఆ వ్యక్తి చేసిన మంచి గుర్తుకు రావాలి తప్పితే కుల, మతాలు కాదన్నారు.కణితి విశ్వనాథం రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంతానికి ఎంతో అభివృద్ధి చేశారన్నారు.కణితి విశ్వనాథం విగ్రహావిష్కరణ సందర్భంగా ఆయన కుటుంబీకులు పది లక్షల రూపాయలతో పాఠశాల ఆవరణలో ఆడిటోరియంలో నిర్మించి విద్యార్థులుకు అందించడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు, ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు,పలాస ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు,తెదేపా నేతలు పీరికట్ల విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు యాదవ్, గురిటి సూర్యనారాయణ, బడ్డ నాగరాజు,మలిపెద్ది నరేంద్ర కుమార్ (చిన్ని),అంబటి కృష్ణమూర్తి,సప్ప నవీన్,సాసుమాన చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ తనిఖీలు



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** కార్మిక శాఖ ఉప కమిషనర్ కె. దినేష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఆన్లైన్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుజరాతిపేటలోని డిపార్ట్మెంటల్ స్టోర్స్ లో పనిచేస్తున్న 10 మంది కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం తక్కువ వేతనాలు చెల్లిస్తున్నట్లు గుర్తించారు. దాంతో యజమానుల నుండి రూ.85,094/- తేడా వేతనాన్ని డి.డి. రూపంలో కార్మికులకు చెల్లింపజేశారు. అదేవిధంగా మరో హొటల్ యజమాని పై కేసు నమోదు చేసి, స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా రెండు వేల రూపాయలు జరిమానా విధించారని ఉప కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా దినేష్ కుమార్ మాట్లాడుతూ, భవిష్యత్తులో దుకాణాలు, వ్యాపార సంస్థల యజమానులు తమ వద్ద పనిచేస్తున్న కార్మికులకు చట్టప్రకారం జీతభత్యాలు చెల్లించాలని, సంక్షేమం మరియు భద్రత కల్పించాల్సిన బాధ్యత వుందని, లేనిపక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పండగల యన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**కొత్తూరు, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలంలో యన్టీఆర్ భరోసా భరోసా పెన్షన్లు దేశం నేతలు పండగ లా పంపిణీ చేశారు. మాతల గ్రామంలో జిల్లా దేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ లబ్ది దారులకు అందజేశారు.మండల కేంద్రంలో మండల పరిషత్ నేత దేశం నాయకులు యల్ తులసీ వర ప్రసాదరావు తన అనుచరులు తో ఇంటింటి కి వెళ్లి వృద్దులకు యన్టీఆర్ భరోసా పెన్షన్లు అంద జేశారు. ఒంద్రుజోల వాసి యం పి హెచ్ డవలపర్స్ యం డి బామిడి రాజు గులివిందల పేట గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన తన దృష్టి కి తీసుకొని వస్తే పరిష్కరిస్తానన్నారు.అదేవిధంగా కోపరేటి సొసైటీ అధ్యక్షులు మాతల గాంధీ తన అనుచరులతో వృద్దులకు పెన్షన్లు పంపిణీ చేశారు.

## మత సామరస్యాన్ని పెంపొందించుకోవాలి

**కలెక్టర్ పిలుపు**




**శ్రీకాకుళం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** జిల్లాలో శాంతి-సామరస్యాలు నిలబెట్టడమే మతసామరస్య కమిటీ లక్ష్యమని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా మతసామరస్య కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ మతాలను అనుసరించే ప్రజల్లో అపార్థాలు, విభేదాలు రాకుండా కమిటీ కృషి చేస్తుంది.. పండుగలు శాంతియుత వాతావరణంలో, మత సామరస్యంతో జరగాలి. ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి : ఎస్పీ మహేశ్వర్ రెడ్డి. జిల్లాలో ఇప్పటివరకు 672 సీసీ కెమెరాలు అమర్చారని, మిగిలిన ప్రార్థనా స్థలాల్లో కూడా తప్పనిసరిగా వాటిని ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. దేవాలయాలు, చర్చి గోడలపై మత విద్వేషపూరిత రాతలు రాసిన వారిని గుర్తించి కోర్టుల ద్వారా కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. పండుగలు శాంతియుతంగా జరగాలి. మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. తరువాత మత పెద్దలు తమ ప్రాంతాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. అధికారులను ప్రశ్నించి స్పష్టత కోరారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీలు వివేకానంద, లక్ష్మణరావు, సీఐలు శ్రీనివాసరావు, సత్యనారాయణ, కేపీ నాయుడు, విజయకుమార్, ప్రసాద్, అవతారం, ఎస్సై సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కుల, మత పెద్దలు బహుదూర్ భాషా, షేక్ అబ్దుల్ సలీమ్, నిజాముద్దీన్, షేక్ బాషా, గాఫర్ఖాన్, పాస్టర్ అశోక్ కుమార్, కరుణాకర్, మోహనరావు, జాకబ్, హర్ష తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా దీపారాధన



**కోటబొమ్మాలి సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలోని నిమ్మాడ ఎస్సీ కాలనీ లో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ఘనంగా దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు దీపాలతో చేసి ఓంకారాన్ని ప్రతిబింబించేలా దీపాలంకరణ చేశారు. అనంతరం పిల్లలందరికీ పలక బలంతో పాటు అట్టలను కూడా పంపిణీ చేశారు. బుధవారం నుంచి నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు విగ్నేష్ ను పూజలతో పాటు ఆదివారం పిల్లలందరికీ ఆటల పోటీలను నిర్వహించారు. దీనిలో భాగంగా సోమవారం మహిళలదరికి దీపారాధన కార్యక్రమం నిర్వహించారు.

## సోషల్ ఆడిట్ పై గ్రామ సభలు

**సారవకోట, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలో 17వ విడతగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) నిధులతో ఖర్చు పై బైదలాపురం గ్రామం లో సుమారు 27 లక్షల రూపాయలు వరకు 2024వ సంవత్సరం ఏప్రిల్ నెల నుండి 2025 వ సంవత్సరం మార్చి 31 వరకు ఖర్చు చేసిన నిధులపై సోషల్ ఆడిట్ బృందం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి సోమవారం గ్రామసభ పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించి జరిగిన పనులు ఖర్చులు పై సామాజిక భద్రత పింఛన్లు పై సోషల్ ఆడిట్ బృందం చదివి వినిపించి తెలియజేశారు

పని ప్రదేశాలలో కొన్నిచోట్ల పని పేర్లు యొక్క బోర్డులు లేవని ఇద్దరూ చేపలు వ్యాపారం కులవృత్తుల వారికి కళాకారుల యొక్క గుర్తింపు కార్డు లేదని 2018 ఆగస్టు నెల నుండి పెన్షన్లు లబ్ధి పొందుతున్నారని పని ప్రదేశాలలో వేతన దారులకు నేడు కోసం టెంట్ సౌకర్యం మెడికల్ కిట్లు సౌకర్యం కల్పించలేదని గుర్తించారు ఈ గ్రామ సభకు పంచాయతీ కార్యదర్శి జి మురళి సర్పంచ్ ఎం గౌరమ్మ ఎస్ఆర్పి సూర్యనారాయణ ఏపీవో నారాయణరావు డిఆర్పిలు టి ఏ లుసంతోష్ శివ ఎఫ్ ఏ జె నీలయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు చిన్నగుజ్జువాడ గ్రామంలో 40 లక్షలు వరకు ఈ



నిధులతో ఖర్చు అయిన పనులు పై క్షేత్రస్థాయి విచారణలు తనిఖీలు సోషల్ ఆడిట్ బృందం నిర్వహించారు ఈ ఖర్చులు పనులపై గ్రామసభ సర్పంచ్ కె బాబురావు పంచాయితీ కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించి సోషల్ ఆర్టి బృందం చదివి వినిపించారు ఈ పంచాయతీలో జరిగిన పనులు కు వేతనదారులు సక్రమంగా వేతనం అందినట్లు లబ్ధిదారులు తెలిపారు గ్రామ పెద్దలు మరియు నాయకులు జామాన నీలయ్య అన్నయ్య నాయుడుసోషల్ ఆడిట్ ఎస్ఆర్పి ఏపీవో డి ఆర్ పి లు టెక్నికల్ అసిస్టెంట్ కాంతారావు ఎఫ్ ఎ బెలమర తవిటయ్య పాల్గొన్నారు.

# గిడుతూరులో పింఛన్ పంపిణీ

## పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

### అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందుతుంది స్పీకర్ అయ్యన్న

**నర్సీపట్నం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం గిడుతూరు గ్రామంలో సోమవారం పింఛన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు స్వయంగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి తమ చేతుల మీదుగా పింఛన్లు అందజేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా స్పీకర్ గారు మాట్లాడుతూ, పింఛన్ కార్యక్రమం ఈనాటిది కాదని, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు 1983లో 35 రూపాయలతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు గుర్తు చేశారు. “ఏ ఇతర రాష్ట్రంలో జరగని విధంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో మన రాష్ట్రంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతోంది” అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు పంపిణీ జరుగుతున్నాయని, ఈ నెలలో మొత్తం 63,19,309 మందికి పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 2,729.67 కోట్లు ఖర్చు చేస్తోందని వివరించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 41,882 మందికి రూ. 17.71 కోట్లు ఖర్చవుతున్నాయని చెప్పారు. మాకవరపాలెం మండలంలో 10,024 మందికి రూ. 4.27 కోట్లు, ప్రత్యేకంగా గిడుతూరు గ్రామంలోనే 885 మందికి రూ. 36.50 లక్షలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. అలాగే మాకవరపాలెం మండలంలో సీసీ రోడ్లు, డ్రైన్లు, స్మశానాల అభివృద్ధికి ఇప్పటివరకు 127 పనులకు రూ. 12.41 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గిడుతూరు గ్రామానికి సీసీ రోడ్ల కోసం రూ. 60 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. పెన్షన్లు తీసేస్తున్నారని అసత్య ప్రచారం జరుగుతోందని, అవి నమ్మవద్దని అన్నారు.



కేవలం దొంగ పెన్షన్లను మాత్రమే తొలగిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందుతున్నాయని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు లక్ష మంది దొంగ పెన్షన్లు తీసుకుంటున్నారని, వీరిని తొలగించడం ద్వారా మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే అత్యధికంగా నెలకు రూ. 4,000 పెన్షన్ అందిస్తున్నామని చెప్పారు. తన పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 4వ తేదీన రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి కనీసం 10 మంది వచ్చి పాల్గొనాలని పిలుపునిచ్చారు. రక్తదానంతో ప్రాణాలను కాపాడవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఆర్.వై. పాత్రుడు, టిడిపి నాయకులు అల్లంపల్లి వెంకటరమణ. లాలం రాము. కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎస్.వి.ఎన్. చినబాబు, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, నీటి సంఘం అధ్యక్షుడు ఎస్.వి.కె. దొర, గ్రామ పార్టీ అధ్యక్షుడు రుత్తల సర్వదేవుళ్లు, ఎంపీటీసీ కసిపెల్లి నూకరాజు, నర్సీపట్నం ఆర్డీఓ వి.వి. రమణ, మాకవరపాలెం మండలం తహసీల్దారు, మండల అభివృద్ధి అధికారిని, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కశింకోట, సెప్టెంబరు 1, మేజర్‌న్యూస్:** మండలంలోని బయ్యవరం శివారు హెరిటేజ్ వద్ద సోమవారం లారీ ఢీ కొట్టిన రోడ్ ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందాడని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మృతుడు గొలుగొండ మండలం రామనాపల్లి గ్రామానికి చెందిన చలపాక రామకృష్ణ తన స్వగ్రామం నుండి మోటర్ సైకిల్ పై గాజువాక వెళ్తుండగా టియన్ 52కె 6708 నెంబరు గల లారీ ఢకొట్టడంతో చల పాక రామక్రిష్ణ (36) అక్కడి కక్కడే మృతి చెందాడని చెప్పారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ లక్ష్మణరావు సిబ్బందితో చేరుకొని మృత దేహాన్ని శేవ పంచనామా నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతుడు బంధువులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి కారణం అయిన లారీని స్వాధీనం చేసుకొని డ్రైవరు ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

## విందు భోజనాన్ని తలపించిన అన్న సమారాధన



**రావికమతం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో యూత్ స్టార్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమం విందు భోజనాన్ని తలపించింది. గ్రామానికి చెందిన యూత్ స్టార్ సభ్యులు విశాఖ డైరీ పాల కేంద్రానికి సమీపంలో ప్రతి ఏడాది గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది తో ఈ ఉత్సవాలు 25 ఏళ్ళు పూర్తి అయినందున 25 రకాల ఆహార పదార్థాలతో విందు భోజనం ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న సమీప గ్రామస్తులు సైతం ఈ సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 3వేలు మందికి పైగా భక్తులు గణేష్ ప్రసాదాన్ని స్వీకరించారు.

## ప్రభుత్వం దృష్టికి కాంట్రాక్ట్ ఉద్యోగులు సమస్యలను తీసుకెళ్తానన్న ఎమ్మెల్యే బండారు



**వి మాడుగుల, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం గాదిరాయ గ్రామంలో జడ్పిహెచ్ హైస్కూల్లో స్కూల్ హెచ్‌ఎం కే నాగేశ్వరరావు స్కూల్ కమిటీ చైర్మన్ శనివాడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో పాఠశాలలో పార్ట్ టైం ట్రైనింగ్ టీచర్ గా పనిచేసిన దొండపాటి నాగ రాజేశ్వరిని ఉద్యోగ విరమణంలో శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు ఘనంగా సత్కరించారు ఈ అనంతరం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ తరఫున వినపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరు కలిసి ఉద్యోగాలు అందరూ కలిసి 35 వేల రూపాయలు చెక్కును రిటైర్మెంట్ అయిన నాగ రాజేశ్వరి కు శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి చేతులమీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లపరెడ్డి వెంకట రాజారాం ఎంపీడీవో కొంకి అప్పారావు ఎంఈఓ దేవుడమ్మ సర్పంచ్ పెంటకోట జగన్నాథ రావు పెద్దలు రిజర్వాయర్ చైర్మన్ అద్దిపల్లి జగ్గారావు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు కింతలి కోఆపరేటివ్ ప్రెసిడెంట్ ఉండూరు దేముడు మండలంలో గల టీచర్స్ హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి

**– పెసా కమిటీ కార్యదర్శి బాలకృష్ణ కు ఘన సన్మానం**

**– తెదేపా అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనందరావు.**



**చింతపల్లి, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** పంచాయతీలోని గ్రామాల అభివృద్ధి కి పెసా కమిటీలు ముఖ్యపాత్ర వహిం చాలని తెదేపా అరకు పార్ల మెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, తెదేపా చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద రావు అన్నారు. చింతపల్లి మండలం చిన్నగడ్డ – 2 సెగ్మెంట్లో ఇటీవల పెసా కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా చిన్న గడ్డ – 2 పెసా కమిటీ కార్యదర్శిగా వంతల బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెదేపా నాయకులు ఆధ్వర్యంలో సోమవారం బాలకృష్ణ ను దుస్సాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజను లకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాలు, హక్కుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అధి కారులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పంచాయతీ లోని గ్రామాల అభివృద్ధికి పెసా కమిటీలు కృషి చేయాలని ఈ సందర్భం గా వారు సూచించారు. ఈ సందర్భంగా పెసా కమిటీ కార్యదర్శి బాలకృష్ణ మాట్లా డుతూ తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి, అదేవిధం గా తనను సన్మానించిన తెదేపా నాయకులకు, సెగ్మెంట్లో ని ప్రజలందరికీ ఈ సందర్భం గా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మరణించిన హెూంగార్డ్ కుటుంబానికి యూనియన్ బ్యాంక్ బీమా చెక్ అందజేత




**రావికమతం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** అగ్నిమాపక కేంద్రంలో పని చేస్తూ ఇటీవల మరణించిన మండల కేంద్రానికి చెందిన హెూంగార్డ్ కుటుంబానికి బ్యాంక్ ఆఫ్ బరోడా అనకాపల్లి శాఖ సోమవారం బీమా సొమ్ము అందజేసింది అనకాపల్లి అగ్నిమాపక కేంద్రం లో పనిచేస్తూ మరణించిన అగ్నిమాపక కేంద్ర హెూమ్ గార్డ్ సేనాపతి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు బ్యాంకు అఫ్ బరోడా 15 లక్షల రూపాయలు బీమా చెక్కు ను అందచేసేరు.

# గ్రీవెన్స్‌కు 64 దరఖాస్తులు



శ్రీకాకుళం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్: జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. మొత్తం 64 పిర్యాదులు ద్వారా అధికారులు స్వీకరించారు. అందులో రెవెన్యూ శాఖకు గరిష్ఠంగా 21, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) కి 13, పంచాయతీరాజ్, విద్యుత్ పంపిణీ సంస్థలకు తలో 5, నీటివనరులకు 3, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయ శాఖలకు తలో 2 చొప్పున పిర్యాదులు అందాయి. మిగతా శాఖలకు ఒక్కొక్క పిర్యాదు చొప్పున నమోదైంది. పలువురు ప్రజలు తమ సమస్యలను జేసీకి విన్నవించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, పలు శాఖల అధికారులు హాజరయ్యారు.

# ఆశ్రయులకు అండగా నిలుస్తాం

**న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి హరిబాబు హామీ**



శ్రీకాకుళం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్: ఓల్డేజ్ హోమ్, అనాథ ఆశ్రయాల్లో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు, మహిళలు, పిల్లలకు ఎప్పటికప్పుడు చట్టపరమైన సహాయం అందిస్తామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు హామీ ఇచ్చారు. ఆయన కలెక్టరేట్ రోడ్డులోని ప్రశాంతి ఓల్డ్ ఏజ్ హోమ్, స్త్రీ సదనం, మాధవ మోటార్స్ ఎదురుగా గల మదర్ తెరిస్సా హోమ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రయవాసులతో సంభాషించి వారి జీవన పరిస్థితులు, ఆహారం, మౌలిక సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో కలవడానికి ఆసక్తి చూపితే వారిని కలిపేందుకు కూడా సహకరించనున్నట్లు హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.ఇందిరా ప్రసాద్ (అడ్వకేట్), బి.ఎ.ఎల్.ప్రసాద్ (ఫైనాన్స్ సెక్రటరీ, ప్రశాంతి ఓల్డ్ ఏజ్ హోమ్), యు.వి.రమణ (చీఫ్ కోఆర్డినేటర్), ఎస్.అరుణ (ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్) తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి మొక్కలు తొలగింపు..



నరసన్నపేట, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్: మండలం బొరిగివలస గ్రామ యువకులు స్వచ్ఛందంగా చందాలు పోగుచేసి స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు తొలగింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్మశాన వాటిక రహదారి కొంతమేర ఆక్రమణలకు గురయ్యాయని వాటిని గ్రామ యువకులు ఆధ్వర్యంలో తొలగించే కార్యక్రమం నిర్వహిస్తామని, దీనిలో రాజకీయ నాయకులు జోక్యం చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. సమిష్టి అవసరాలకు ఉపయోగించే రోడ్లు స్మశాన వాటికలు, చెరువులు ఆక్రమణలు సరికాదని స్వచ్ఛందంగా ఆక్రమణదారులు తొలగిపోవాలని బొరిగివలస గ్రామ యువత సూచించారు.

# కూటమి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

**రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన చింతాడ రవికుమార్**



ఆమదాలవలస, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న ఎరువుల కొరత, రైతులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై రైతన్నలకు మద్దతుగా రాష్ట్ర వైయస్సార్ పార్టీ పిలుపుమేరకు సోమవారం శ్రీకాకుళం పట్టణంలో కలెక్టర్ ఆఫీస్ దగ్గరలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సోమవారం తలపెట్టిన నిరసన ర్యాలీని రైతు వ్యతిరేక కూటమి ప్రభుత్వం అడ్డుకునే కుట్రలో భాగంగా ఆమదాలవలస నియోజకవర్గం నుండి ర్యాలీలో పాల్గొనేందుకు వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులతో పాటు వెళ్తున్న ఇన్చార్జి చింతాడ రవికుమార్ ను తన కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. రవికుమార్ అక్కడే రోడ్డుపై బైఠాయించి తన నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సకాలంలో రైతులకు ఎరువులు అందించటంలో చేతకాని ఈ కూటమి ప్రభుత్వం వారికి మద్దతుగా నిరసన తెలియజేస్తుంటే అడ్డుకోవడం అన్యాయమని మండిపడ్డారు. దీనిని రైతులపై కూటమి ప్రభుత్వ అణిచివేత ధోరణి గా పరిగణించాలని అన్నారు. గత వైకాపాలనలో రైతు భరోసాల కేంద్రాల ద్వారా రైతులందరికీ ఎరువులు అందించడం జరిగిందని అన్నారు. జిల్లాలో వ్యవసాయ మంత్రి ఉన్నప్పటికీ జిల్లాలో ఉన్న రైతులకు ఎరువులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం దండగ అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలే దీనికి నిదర్శనమని అన్నారు. రైతులకు జరుగుతున్న అన్యాయం పట్ల ప్రశ్నించే గొంతును నొక్కే ప్రయత్నం ఈ కూటమి ప్రభుత్వం చేస్తుందని అన్నారు. రైతులు తరపున శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళుతున్న కార్యకర్తలను అడ్డుకోవడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస నియోజకవర్గంలోని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# పింఛన్లతో వృద్ధులకు ఆర్థిక భరోసా



మెలియాపుట్టి, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్: పింఛన్ తో వృద్ధులకు ఆర్థిక భరోసా కలుగుతుందని మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో సచివాలయ సిబ్బందితో ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు పింఛన్ల సొమ్ములు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతీ నెల ఒకటో తేదీన పింఛన్లు తమ ఇంటి వద్దనే అందుకోవడం లబ్దిదారుల కళ్ళలో సంతోషం, ఒక నమ్మకం కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ కో కన్వీనర్ దుక్క శంకర్ రెడ్డి, గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మోహనకృష్ణ, బూత్ ఇంచార్జ్ గాలి.రామకృష్ణ, బస్వ. ధనుంజయ, మాడుగుల. రవణ , ఈ కార్యక్రమంలో మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనపాన. రాజశేఖర్ రెడ్డి ,యూనిట్ కో కన్వీనర్ దుక్క శంకర్ రెడ్డి, గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మోహనకృష్ణ, బూత్ ఇంచార్జ్ గాలి.రామకృష్ణ, బస్వ. ధనుంజయ, మాడుగుల. ఈ కార్యక్రమంలో మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనపాన. రాజశేఖర్ రెడ్డి ,యూనిట్ కో కన్వీనర్ దుక్క శంకర్ రెడ్డి, గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మోహనకృష్ణ, బూత్ ఇంచార్జ్ గాలి.రామకృష్ణ, బస్వ. ధనుంజయ, మాడుగుల. రవణ , లబ్దిదారులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్: వినాయకచవితి నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా దండుగోపాలపురం పెద్దవీధిలో కళింగ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీలలో ప్రథమ,ద్వితీయ స్థానాలలో సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు,తృతీయ స్థానంలో భోరుభద్ర వివేకానంద పాఠశాల విద్యార్థులు నిలిచారు. ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన వారికి గ్రామ పెద్దలు ఆరంగి వసంతరావు, బెండి అరుణ్ కుమార్ గారు చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో విద్యపై మరింత అవగాహన కల్పించేందుకు క్విజ్ పోటీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డి సూరిబాబు , తూట భాస్కరరావు , లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో అన్నదానం మిన్న!

**- ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు**



శ్రీకాకుళం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్: అన్ని దానాల్లో అన్నదానం మిన్న అని ఎస్ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని హయాతినగరం రెల్లివీధిలో రెల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సూర శ్రీనివాసరావు, 44వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ కవ్వాడి సుశీలలు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారని అన్నదానం చేయడం ఎంతో పుణ్యం కలుగుతుందన్నారు. ఏ దానం చేసినా మనిషికి సంతృప్తి ఉండదని అన్నం అందిస్తే మాత్రం కడుపు నిండిన తరువాత చాలు అని చెబుతారని, కావున మానవునికి అన్నదానం ద్వారా సంతృప్తి కలిగించగలమని వివరించారు. ప్రతీ ఏడాది హయాతినగరం రెల్లివీధి యూత్ ఐక్యం ఉంటూ వినాయక ఉత్సవాలను నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా యువతలో క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమాలో వీధి పెద్దలు ఆకుల అప్పారావు, ఆకుల కృష్ణ, ఆకుల శివ, ఇట్రాల రమణ, ధనాల లక్ష్మీకాంత్, యూత్ ఆకుల దేవి ప్రసాద్, నీలాపు జీవన్, ఆకుల నవనీత్‌రాజ్‌లతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలకు కోటి పది లక్షలతో భూమి పూజ

### ఎంపీ సీఎం రమేష్ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



**వి మాడుగుల, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** మాడుగుల లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కు కోటి పది లక్షలతో ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ భూమి పూజ శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి తో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు కాలేజ్ ప్రిన్సిపాల్ పీవీఎస్ఎస్ శాస్త్రి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు పెద్ద రిజర్వాయర్ చైర్మన్ అద్దిపల్లి జగ్గారావు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సంద్యాల సన్యాసిరావు ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ కింతలి పి ఎస్ ఎస్ అధ్యక్షులు ఉందూరు దేముడు జనసేన మండల పార్టీ అధ్యక్షులు శివాజీ బిజెపి జనసేన టిడిపి కూటమి నాయకులు క కళాశాల అధ్యాపకులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రి ప్రారంభించిన సత్య కుమార్ యాదవ్



**వి మాడుగుల, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** మాడుగులలో గవర్నమెంట్ 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభించిన ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అనకాపల్లి టిడిపి పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మాడుగుల మాజీ శాసనసభ్యులు గొ రెడ్డి రామానాయుడు హాస్పిటల్ సూపరిండెంట్ చంద్రశేఖర రావు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు పెద్దేరు చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సందారపు సన్యాసిరావు ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ నాయకులు జనసేన బిజెపి టిడిపి టిడిపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సీతయ్య పింఛన్ పంపిణీ



**అనంతగిరి, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** ఈరోజు అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ పరిధిలో గల గంగవరం దాంసరాయి పనస మానవలస గ్రామాలలో పెన్షన్ పంపిణీ చెయ్యడం జరిగింది ఈ కార్యక్రంలో సర్పంచ్ సార సీతయ్య బూత్ ఇంచార్జ్ సార చందు పాల్గొనడం జరిగింది.

# అయ్యప్పస్వామి" ఆలయ నిర్మాణానికి ఎం వివిఎస్ ప్రసాద్ భరోసా



**కొయ్యూరు, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** మల్లెపూల చదును ప్రాంతంలో చేపట్టనున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందచేస్తానని జీసీసీ మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ భరోసా ఇచ్చారు. మండల కేంద్రం కొయ్యూరులో ప్రసిద్ధిగాంచిన శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో గల ప్రాచీనమైన మల్లెపూల చదును ప్రాంతంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి మల్లికార్జున స్వామి ఆలయ అర్చకులు నాగసాయి శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు సంకల్పించారు. దీనితో ఆలయ నిర్మాణానికి సలహా సూచనలతో పాటు పెద్దల సహాయ సహకారాలు కోరుతూ విషయాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్, మల్లికార్జున స్వామి ఆలయ ధర్మకర్త ఎంవివి ప్రసాద్, స్థానిక సర్పంచ్ మాకాడ బాలరాజుల దృష్టికి తీసుకు వెళ్తూ ఆలయ నిర్మాణ వివరాలను వారికి వివరించేందుకు సభ్యులంతా మర్యాదపూర్వకంగా వారిని కలిశారు. ఈ సందర్భంగా సేవా సంఘం సభ్యులు ఆలయ నిర్మాణ ప్రణాళికలను వివరిస్తూ ఎంతో ప్రాచుర్యం గల అటవీ ప్రాంతంలో ఉన్న మల్లెపూల చదును ప్రాంతం కేరళ శబరిమల గిరుల వాతావరణాన్ని పోలి ఉండడంతో ఈ ప్రాంతంలో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మించాలని సంకల్పించినట్లు తెలిపారు. ఆలయ గర్భగుడి, మండపం, గోపురం, అన్న ప్రసాద భవనం వంటి వివిధ సౌకర్యాలతో నిర్మించబోయే ఆలయానికి సుమారు రెండున్నర కోట్ల మేర అవసరమని అంచనా వేసినట్లు తెలిపారు. అలాగే నిర్మించబోయే ఆలయానికి చేరుకునేందుకు వీలుగా సుమారు మూడు కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం గుండా రహదారి నిర్మాణం విద్యుత్ సరఫరా తదితర సౌకర్యాలు త్రాగునీరు వంటి ప్రధాన అంశాలపై వారితో చర్చించారు. ఆలయ నిర్మాణ విషయమై స్పందించిన ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ యోచన అభినందనీయమన్నారు. ఈ విషయమై తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందించడంతోపాటు రహదారి నిర్మాణం విద్యుత్ సదుపాయం తదితర విషయాల ఆవశ్యకతను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

### సి ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం



**చింతపల్లి, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్ర త తోనే వ్యాధులు దూరమవు తాయని సిఆర్పిఎఫ్ బీ /234 పటాలానికి చెందిన అసిస్టెంట్ కమాండెంట్ డి వినీత అన్నా రు. మండల కేంద్రమైన చింతపల్లిలో ఆ శాఖ ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు ఆమె సూచనలతో సి ఆర్ పి ఎఫ్ పోలీసులు సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మెయిన్ రోడ్ నుండి సంత మార్కెట్ వరకు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్య క్రమంలో సిఆర్పిఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా కుండపోత వర్షాలు

**పెదబయలు, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** అల్పపీడన ప్రభావం తో మండలంలో విస్తారం గా వర్షాలు కురుస్తున్నాయి. ఈ మేరకు గత గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు గిరి రైతులు ముమ్మరంగా వరి వారి పొలాలలో గాబులు తీతలో మునిగిపోయారు. మండలంలో ఎక్కడ చూసినా వరి పొలాల్లో గిరి రైతులు గాబులుతీతలో ఉన్నారు , అదేవిధంగా మరికొంతమంది వేరుశనగ తోటల్లో గొప్పలు వేస్తున్నారు, వేరుశెనగ సేకరిస్తూ వ్యవసాయ పనుల్లో నిమగ్న మయ్యారు. అక్కడక్కడ భారీ కుండపోత వర్షాలు పడుతుండడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి ఈ ఏడది అధికంగా వర్షాలు కురుస్తుండడం వలన మత్స్యగడ్డ ఉప్పొంగి ప్రహిస్తుంది వ్యవసాయ పనులు త్వరగా పూర్తి చేయాలనే సంకల్పంతో గిరి రైతులు నిమగ్నమై ఉన్నారు.

## క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీలు పరిష్కరించాలి

### పి జిఆర్.ఎస్.కు 260 అర్జీలు

### కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు సూచించారు. ఈ రోజు పి.జి.అర్.ఎస్.లో 260 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి, భూపరిపాలన, ఏ పి ఐ ఐ సి ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, రామ మణి,ఎస్. డి. అనిత, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, జిల్లా గృహ నిర్మాణ, డ్వామా గ్రామీణ అభివృధి పథక సంచాలకులు శ్రీనివాస్, పూర్ణిమ దేవి, శచి దేవి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, వివిధ శాఖ ల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భావనపాడు ఫిషింగ్ హార్బర్ కళ నెరవేర్చి మత్స్యకారుల రుణం తీర్చుకుంటా...

**- రాష్ట్ర వ్యవసాయ,మత్స్య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**- ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు, ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి అచ్చెన్న**

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**





**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** మత్స్యకారుల జీవనోపాధికి అవసరమైన భావనపాడు ఫిషింగ్ హార్బర్ నిర్మాణాన్ని చిత్తశుద్ధి, అంకితభావంతో పూర్తిచేసి మత్స్యకారుల రుణం తీర్చుకుంటానని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మండలం మత్స్యకార గ్రామమైన భావనపాడులో పేదల సేవలో భాగంగా మత్స్యకార, దివ్యాంగుల సామాజిక పింఛన్లు, క్యూఆర్ కోడ్ ఆధారిత కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి మంత్రి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు ఇచ్చిన హామీ మేరకు రెండు నెలల ముందు నుంచే పెంచిన పింఛన్ ను అందజేసినట్లు గుర్తు చేశారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారుల జీవన భృతికి 20వేల రూపాయలను అందజేసినట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్క దివ్యాంగునికీ పింఛన్ ను రద్దు చేయలేదని స్పష్టం చేశారు. జిల్లాలో నకిలీ అంగవైకల్య పత్రాలతో పింఛన్లు పొందుతున్నట్లు గుర్తించిన 90 మందికి నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అర్హత ఉన్నట్లు అప్పీల్ చేసుకుని నిరూపిస్తే తక్షణమే దివ్యాంగుల పింఛన్లను మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో అనర్హులకు పింఛన్లు మంజూరు చేసి పింఛన్ల వ్యవస్థను అస్తవ్యస్తం చేశారన్నారు. 2019 తర్వాత చాలామంది అర్హత ఉన్న పింఛన్లను తొలగించారని, ఆర్థిక పరిస్థితులను బట్టి తిరిగి పింఛన్లు మంజూరు చేస్తామని మాటిచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా మూడు లక్షల పింఛన్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉండడం అందరం చేసుకున్న అదృష్టమన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చామన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, అందులో భాగంగా మత్స్యకారులకు రూ .35 లక్షల విలువైన ఇంజన్లను పంపిణీ చేసి ఆదుకున్నామన్నారు.అలాగే బోట్లు, వలలు మంజూరు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం మత్స్యకారులకు ఆయిల్ రాయితీని నిలిపివేసిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులకు ఆయిల్ రాయితీ బిల్లులను చెల్లింపు చేసినట్లు వివరించారు. మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయని, భావనపాడులో ఒక ప్రక్క ఫిషింగ్ హార్బర్ నిర్మాణంకోసం, మరోపక్క టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో అక్కడి విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటుకు అవకాశాలను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఖరీఫ్ సీజన్ లో రైతులకు సరిపడా యూరియాను పంపిణీ చేసామని, ఇంకా అవసరం మేరకు యూరియాను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. యూరియా బఫర్ నిల్వలను పంపిణీ చేయమని ఆదేశించినట్లు తెలిపారు. కేంద్రం నుండి గన్నవరం పోర్టుకు యూరియా స్టాక్ వచ్చిందని, త్వరలో జిల్లాలకు అందుబాటులో ఉండనున్నట్లు చెప్పారు. ప్రైవేట్ డీలర్లు రైతులకు ప్రలోభాలు పెట్టి అధిక ధరలకు విక్రయించకుండా విజిలెన్స్ దాడులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని, రైతుల ఆందోళన చెందకుండా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

## కిడ్నీ రోగి బాధితుడికి పింఛన్ మంజూరు



**సారవకోట, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** గత కొంతకాలం నుండి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగి అలుదు గ్రామానికి చెందిన యారబాటి దాలయ్య కుమారుడు అబ్బాస్ కు నూతనంగా పింఛన్ కూటమి ప్రభుత్వం మంజూరు చేయడంతో సోమవారం టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు మరియు యూనిట్ ఇంచార్జ్ చల్ల ఆనందరావు చేతుల మీదుగా ఈ పింఛన్ పంపిణీ చేయగా అందుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు పెద్దలు పాల్గొన్నారు

## భవన నిర్మాణాలలో సెట్ బ్యాక్‌లు తప్పనిసరిగా పాటించాలి

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** విశాఖ నగరపు పరిధిలో భవన నిర్మాణదారులు నిర్మాణాలు చేపట్టినప్పుడు తప్పనిసరిగా సెట్ బ్యాక్స్ పాటించాలని , అలా పాటించని భవన నిర్మాణాల అనుమతులను తిరస్కరించబడునని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ సిటీ ప్లానర్ ధనుంజయతో కలిసి జోన్ 3 వార్డ్ 27లో ద్వారకా నగర్ మొదటి లైన్ లో బిల్డింగ్ అనుమతులకు కోరిన ప్రతిపాదిత వాణిజ్యసముదాయాన్ని పరిశీలించారు. ముందుగా బిల్డింగ్ అనుమతులను కోరుతూ ప్రతిపాదించిన జి ప్లస్ ఫోర్ వాణిజ్య సముదాయం యొక్క బిల్డింగ్ ప్లాన్ ను కమిషనర్ పరిశీలించారు. వాణిజ్య సముదాయంలో సెట్ బ్యాక్ లు విడిచిపెట్టిన స్థలాలకు, రోడ్డు వెడల్పుకు కొలతలు నిర్వహించి, మార్ట్ గేజ్ కోసం విడిచిపెట్టిన ఏరియాను కూడా పరిశీలించారు. ప్లాన్ కు సంబంధించిన దస్తావేజులను క్షుణ్ణంగా పరిశీలించి వాణిజ్య సముదాయం నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా ప్లాన్ ప్రకారం నిర్మాణం చేపట్టాలని, అలాగే నిర్మాణంలో సెట్ బ్యాక్ లు తప్పనిసరిగా పాటించి , గాలి వెలుతురు వచ్చేలా అంతర్గత నిర్మాణాలు కూడా ఉండేలా చర్యలు చేపట్టాలని సిటీ ప్లానర్ ధనుంజయరెడ్డి కు, భవన నిర్మాణ యజమానికి కమిషనర్ ఆదేశించారు. నిర్మాణం జరుగుతున్నప్పుడు పూర్తిగా గ్రీన్ మ్యాట్ కప్పి ఉంచాలని ,బిల్డింగ్ మెటీరియల్ రోడ్లపై వేయకుండా బిల్డింగ్ లోపల వేసుకొని నిర్మాణాలు చేపట్టాలని కమిషనర్ భవనిర్మాణదారునికి కమిషనర్ సూచించారు. నగరంలో భవనాలు, వాణిజ్యసముదాయాల నిర్మాణాలు చేపట్టేటప్పుడు సంబంధిత నిర్మాణదారులు సెట్ బ్యాక్ లు తప్పనిసరిగా పాటించేటట్లు చర్యలు చేపట్టాలని సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డికి ,జోనల్ కమిషనర్ కు కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ ,డిసిపి మధుసూదన రావు ,వార్డు ప్లానింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## 50వేల రూపాయలు విరాళం

### ఇచ్చిన దాత ధర్మాన తేజ్ కుమార్



**సారవకోట, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం టిడిపి పార్టీ మండల రథసారథి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ ఇదే మండలంలో ఉన్న కరడసింగే గ్రామంలో నూతనంగా నిర్మించబడుతున్న శ్రీరామ మందిర నిర్మాణం కోసం తనవంతుగా 50 వేల రూపాయలు చెక్కును గ్రామ పెద్దలకు విరాళంగా అందించారు ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కుజ్జి అప్పలనాయుడు యువ నాయకులు దువారి జయరాం పిల్ల నందకిషోరగ్రామ యూత్ కమిటీ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

## లక్ష్మీ నగర్‌లో మోకాల్లోతు నీరు...

**- ఇళ్లల్లో నుండి బయటకు రాలేని ప్రజలు..**



**నరసన్నపేట, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని మారుతి నగర్ చివర లక్ష్మీ నగర్ ప్రాంతంలో వర్షపు నీరు నిలిచి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీ మురుగు నీటి కాలువను కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని వీధివాసులు వాపోతున్నారు. వర్షం పడిన ప్రతిసారి కనీస అవసరాలు కూడా బయటకు రాలేని పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు తెలియజేశారు. ప్రజా ప్రతినిధులకు అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు, గ్రామపంచాయతీ దృష్టికి కూడా వీధివాసులు ఈ సమస్యను తీసుకెళ్లినట్లు తెలియజేశారు. సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం ఆవేదన గురిచేస్తుందని, నరసన్నపేట మేజర్ పంచాయతీలో కాలువల ఆక్రమణలపై కూడా చర్యలు చేపట్టేందుకు అధికారులు ఆసక్తి చూపకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని లక్ష్మీ నగర్ వీధివాసులు అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎంపీపీ పాఠశాలలో డి ఇ ఓ బ్రహ్మాజీ ఆకస్మిక తనిఖీ



**అనంతగిరి, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** ఈరోజు అల్లూరి సీతారామ జిల్లా అనంతగిరి మండలంలో విద్యాశాఖధికారి బ్రమ్మాజీ మండలం లో గల శివలింగ పురం ములియగూడ ప్రాధమిక పాఠశాల లలు మరియు అనంతగిరి మండల విద్యాశాఖాది వారి కార్యాలయం లలో తనికీ చేసి విద్యార్థుల లకు నాణ్యమైన విద్యా బోధన అందేలా చూడాలని లకు చెప్పడం జరిగింది శివలింగాపురంఎంపీపీ పాఠశాలలో టాయిలెట్ కీ నీటి సదుపాయం లేదని రహదారి లేదని మండీ పడ్డారు పిల్లలకు రహదారి సాకర్యం కల్పించాలని పాఠశాల సిబ్బంది కీ చూసించడం జరిగింది.

## గుంతల రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి





**చింతపల్లి, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** గుంతల రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బలపం పంచాయతీ ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు రహదారులను గుంతలు లేకుండా చేస్తామన్న కూటమి ప్రభుత్వ మాటలు నీటి మూటలు అయ్యాయని పంచాయతీ ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. చింతపల్లి మండలంలోని లోతుగెడ్డ గ్రామ సమీప వంతెన నుంచి బలపం కోరుకొండ వెళ్లే ప్రధాన రహదారి ఈ మధ్యకాలంలో అల్ప పీడన ప్రభావా లతో కురిసిన వర్షాలకు మరింత గుంతలుగా ఏర్పడడంతో పాటు, కనీసం పాదాచారులు నడిచి వెళ్లేందుకు కూడా ఇబ్బంది కరంగా చిత్తడి చిత్తడిగా తయారైందని, ఇటువంటి రహదారి సమస్య ను పరిష్కరించలేని కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ఎంతో అభివృద్ధి చేసామని చెప్పుకోవడం విడ్డూరంగా గా ఉందన్నారు. పంచాయతీలో 33 గ్రామాలకే గాక ఆ పంచాయతీని ఆనుకుని ఉన్న ఇదే మండలానికి చెందిన మరో రెండు పంచాయతీల ప్రజలు, అదేవిధంగా ఒడిస్సా సరిహద్దు పంచాయతీలు, గ్రామాల ప్రజలకు ఆధారంగా ఉన్న ఈ ప్రధాన రహదారి దుస్థితిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఆ పంచాయతీలోని ప్రజలే గాక, విధులు నిర్వర్తించేందుకు వెళ్లే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు సైతం ఈ పంచాయతీ లోని గ్రామాలను సందర్శించి, పరిస్థితిని ప్రత్యక్షంగా చూసినప్పటికీ కూటమి ప్రభుత్వం కావడం వలన ఈ సమస్య పరిష్కారానికి నోచుకోలేదని ఆ పంచాయతీ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చంద్రన్న వస్తారు అభివృద్ధి చేస్తారు అనే వాగ్దానాలు ఏడాదికావస్తున్న నెరవేరకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర రాష్ట్రాలలో ఉన్న కూటమి ప్రభుత్వాలకు ఇటువంటి మారుమూల ప్రాంతంలో ఉన్న అధ్వాన్న రహదారుల దుస్థితి అగుపించడం లేదా ? అని ఆ పంచాయతీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రాంతంలో ఉన్న కూటమి పార్టీల నాయకుల ద్వారా ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వాలు మారుమూల ప్రాంతాల రహదారుల దుస్థితిని దూరదృష్టితో పరిష్క రించేందుకు చొరవ చూపాలని ఈ సందర్భంగా ఆ పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

## వినాయక నిమజ్జనాల్లో అశ్లీల నృత్యాలు, డి .జేల నిషేధం

### నిర్వాహకులకు నోటీసులు జారీ ఎస్ ఐ వెంకటేశ్వరరావు



**చింతపల్లి, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** వినాయక విగ్రహాల నిమజ్జనాల్లో అశ్లీల నృత్యాలు, డీ జే సౌండ్లకు అనుమతులు లేవని, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వి వెంకటేశ్వరరావు అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక విగ్రహాల మండపాల నిర్వాహకులకు వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే సమయం లో డి. జె. శబ్దాలకు (డి జె సౌండ్స్) అశ్లీల నృత్యాల కు ఎటువంటి అనుమతులు లేవని మండపాల నిర్వాహకు లకు నోటీసుల ద్వారా తెలియ జేశారు. ఈ మేరకు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు, ఈ విషయా లను గమనించాలని ఆ నోటీసు లలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వినాయక విగ్రహా లను ఏర్పాటు చేసిన నిర్వా హకులు ఎవరైనా పోలీస్ శాఖ నిబంధనలను ఉల్లంఘించిన ఎడల, సంబంధిత నిర్వాహకు లపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## గిరిజన క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించండి

### ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా.రవిబాబు



**అరకులోయ, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మండలంలోని చింతలవీధి సమీపంలో వినాయక విగ్రహం నిమజ్జనం ఊరేగింపులో వాహనం ఢీ కొట్టిన సంఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన గిరిజన బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా. రవిబాబు వైద్యాధికారులను సూచించారు. భక్తిశ్రద్ధలతో గణేష్ ప్రతిమను ఊరేగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు చోటుచేసుకున్న ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన గిరిజన క్షతగాత్రులను నాణ్యమైన చికిత్స కోసం విశాఖ మహా నగరం కింగ్ జార్జ్ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ నేపథ్యంలో ఈ విషాదకర ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా.రవిబాబు హుటా హుటీన విశాఖ కేజీహెచ్ కు చేరుకుని బాధిత గిరిజనులను పరమార్శించి వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసారు. ఎటువంటి ప్రాణాపాయం లేకుండా ఆరోగ్యం నిలకడగా ఉన్న వంతల.దాలిమ్మకు జరిగిన సర్జరీపై పర్యవేక్షించి త్వరితగతిన బాధితురాలు కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని కేజీహెచ్ వైద్యాధికారులను ఆయన కోరారు.వంతల. దాలిమ్మతోపాటు మిగిలిన క్షతగాత్రులను కూడా ఎమ్మెల్సీ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా.రవిబాబు మాట్లాడుతూ గిరిజన భక్త జనంపై వాహనం దూసుకు వచ్చి ఢీకొన్న ఘటనలో ఇద్దరు అమాయక గిరిజనులు కొర్రా. సీతారామ్(61)గంట. కొండబాబు(35)లు ఘటన స్థలి వద్ద అక్కడికక్కడే మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.కొర్రా. విశ్వ,వంతల.దాలిమ్మ తీవ్రంగా,గంట.దత్తు,కొర్రా. గోరమ్మలు స్వల్పంగా గాయపడడం దురదృష్టకరమని ఆయన వాపోయారు.మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా. రవిబాబు డిమాండ్ చేశారు. అంతకుముందు ప్రమాదానికి గల కారణాలను బాధిత కుటుంబాల ద్వారా ఎమ్మెల్సీ తెలుసుకున్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

### డ్రగ్స్ వద్దుబ్రో అవగాహన కార్యక్రమం... ఈగల్ టీం ఇన్స్ పెక్టర్ నాగార్జున. కళాశాల ప్రిన్సిపాల్ రామేశ్వరం.



**చింతపల్లి, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** మత్తు పదార్ధాలకు యువత దూరంగా ఉండాలని ఈగల్ టీం ఇన్స్ పెక్టర్ ,డి నాగార్జున,అన్నారు. ఈ మేరకు ఐ జి పి ఆకే రవి కృష్ణ , ఈగల్ ఎస్ పి. కే నగేష్ బాబు ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి ఏ పి టి .డబ్ల్యు. గురుకుల జూనియర్ కళాశాల లో విద్యార్థులకు" డ్రగ్స్ వద్దు బ్రో " అనే కార్యక్రమం పై, కళాశాల ప్రిన్సిపాల్ కె రామే శ్వరం తో కలసి సోమవారం అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులు పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థు లు మత్తు పదార్థాలు (డ్రగ్స్) గంజాయి వంటి వాటికి యువత/విద్యార్థులు దూరం గా ఉండాలని సూచించారు. గంజాయి మత్తు పదార్థాలు తీసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఈ క్రమంలో వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అలాగే గంజాయి పండించిన, రవాణా చేసిన, కలిగి ఉన్న, వారికి సహకరించిన, ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని, ఈ మేరకు వాటికి దూరంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులకు, బంధువులకు పై విషయాలను తెలియ పరచాలని ఆయన కోరారు. అదే విధంగా గంజాయి సంబంధిత కదలికలపై ఎటువంటి సమాచారం ఉన్న 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారు వివరములు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఎన్ డి పి ఎస్, కేసులలో చిక్కుకున్న వారి జీవితాలు ఏ విధంగా నాశనం కానున్నాయో విద్యార్థులకు ఆయన వివరించారు. విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రజలందరూ సహకరించాలని. కోరారు.ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులచే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని , "డ్రగ్స్ వద్దు బ్రో " అనే నినాదంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ఈగల్ టీం సభ్యులు, జూనియర్ కళాశాల బోధన సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కాఫీకి సోకే బెర్రీ బోర్రర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండండి

### కాఫీ రైతులకు అవగాహన కల్పిస్తున్న కాఫీ ఏఈఓ ధర్మారాయి



**చింతపల్లి, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** కాఫీకి సోకే బెర్రీ బోర్రర్ వ్యాధి పట్ల కాఫీ రైతులు అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని కాఫీ ఏ ఈ ఓ ధర్మారాయి అన్నారు. అంజలి శనివారం పంచాయతీ సర్పంచ్ పేట్ల రాజుబాబు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు లతో కలిసి సోమవారం ఆ పంచాయతీ లోని భూసులకోట, ఉసిరిపుట్టు, మాడెంబంద గ్రామాల లో కాఫీ రైతులకు కాఫీ బెర్రీ బొర్రర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. అరకు తదితర ప్రాంతాలలో కాఫీకి ఈ వ్యాధి సోకిందని, అటువంటి పరిస్థితి ఈ ప్రాంతంలో రాకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని రైతులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో గిరి రైతులకు కాఫీ పంట ప్రధాన ఆర్థిక వనరు అన్నారు. అటువంటి కాఫీ పంటకు వ్యాధులు సోకితే తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుందన్నారు. అటువంటి సమస్య లను ఆదిలోనే అంతం చేయాలనే లక్ష్యంతో కాఫీ రైతులకు కాఫీకి సోకే అవకాశం ఉన్న బెర్రీ బోర్రర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలను కాఫీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు..ఈ కార్యక్రమంలో మండల ఎఫ్ సీ బాలకృష్ణ, కాఫీ లైజన్ వర్కర్లు కిముడు గిరి ప్రసాద్, కవడం కృష్ణ, రమణ బాబు, అధిక సంఖ్య లో మూడు గ్రామాలకు చెందిన కాఫీ రైతులు పాల్గొన్నారు.

## జీవిత బీమా సంస్థ అంటే ప్రజలకు విశ్వాసం

### మేనేజర్ వెంకట రావు



**కోటబొమ్మాళి, సెపెంబర్ 1, మేజర్‌న్యూస్:** భారతీయ జీవిత బీమా సంస్థ ప్రజలు విశ్వాసం చూర గొన్న ఏకైక సంస్థ అని అందుకే గిన్నిస్బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్ సాధించి దని బ్రాంచ్ మేనేజర్ ఎన్ ఏ వెంకటరావు అన్నారు. కోటబొమ్మాళి ఎల్ ఐ సి సాటిలైట్ బ్రాంచ్ లో సోమవారం జీవిత బీమా సంస్థ69వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమం లో స్థానిక ఇండియన్ బ్యాంకు మేనేజర్ టి కిరణ్ కుమార్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమం లో మేనేజర్ మాట్లాడుతూ సంస్థ అత్యంత పురోభి వృద్ధి చెందుతున్న ప్రపంచం లోనే ప్రజలు నమ్మకం పొందిందన్నారు. అలాగే ముఖ్య అతిధి కిరణ్ కుమార్ మాట్లాడు తూ ప్రజలు మన్ని క చూ రగొన్న అద్భుతమైన సంస్థ ఎల్ ఐ సి అని, ఇందులో ఎజెంట్స్ చేస్తున్న కృషి గొప్పదన్నారు. అలాగే కస్టమర్ తాత రావు ఎల్ ఐ సి అంటే నమ్మకమని మా డబ్బులు ఇందులో పెట్టి నిచ్చంతగా ఉండవచ్చు నన్నారు. ఈ సందర్భంగా అందరకి మిఠాయి పంచిపెట్టారు. బ్రాంచ్ ఏ ఏ ఓ సతీష్ కుమార్, డెవలప్ మెంట్ ఆఫీసర్స్ లినాయుడు, దివాకర్,శ్రీధర్, నరేష్ లు, ఎజెంట్స్ ఎల్వి రమణ, ఎం చంద్రరావు, జి అప్పన్న, ఆర్ జగన్నాథం, జి లక్ష్మణరావు,బాలకృష్ణ, అర్చన, ఏజెంట్స్ పాల్గొన్నారు.

## వేలం పాటలో గణపతి లడ్డుని దక్కించుకున్న షణ్ముఖ



**కోటబొమ్మాళి, సెప్టెంబరు 1, మేజర్ న్యూస్:** మండలంలోని కొత్తపేట జంక్షన్ లో ఏర్పాటు చేసిన ఆ గ్రామ యువకులు వర్తక సంఘాలు గణపతి లడ్డు వేలంపాట ఆదివారం నిర్వహించారు. సాయి కోమల మెడికల్ మరియు ఆసుపత్రి నిర్వాహకులు పట్నాన షణ్ముఖరావు 35 వేల రూపాయలకు లడ్డూను వేలంపాట ద్వారా దక్కించు కున్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన బుడుమూరి



**ఆరిలోవ, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9 వ వార్డు పరిధిలోగల సంజయ్ గాంధీ కాలనీ, క్రాంతి నగర్, హనుమంతవాక, సంజీవ్ నగర్, విశాలాక్షి నగర్ తదితర ప్రాంతాల్లో 9వ వార్డు టిడిపి ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ అర్హులైన లబ్ధిదారులకు సచివాలయం కార్యదర్శిలతో కలిసి పింఛన్లను అందజేశారు. ఆయనతోపాటు వార్డు టిడిపి నాయకులు ఒమ్మిరాజు, నల్ల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గం



**అరకులోయ, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటయింది. అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు నేతృత్వంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ద్వితీయ మహాసభ అనంతరం ఈ కార్మిక సంఘం ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించారు. అల్లూరి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులు ఎన్నికల్లో ఉత్సాహంగా పాల్గొని కార్యవర్గ నిర్వాహకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సోమవారం దినపత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో సిఐటియు అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. అల్లూరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడుగా హార్మోనాయికి లక్ష్మయ్య,ఉపాధ్యక్షులుగా జన్ని.సుబ్బారావు,కారుకొండ. మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా పాత్రో రవికుమార్,సంయుక్త కార్యదర్శులుగా సిరిగాం. బొంజుబాబు,సాగర.ప్రభుదాస్, కోశాధికారిగా బి.భవాని శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంగం కార్యనిర్వాహక సభ్యులుగా బురిడి. నరసింహారావు,కూడ.బుద్దు, జన్ని.అప్పలస్వామిలను ఎన్నుకున్నారు. ఏకగ్రీవ ఎన్నిక అనంతరం అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యవర్గం సమావేశమై పలు అంశాలపై చర్చించింది.

## విశాఖపట్నంలో నూతన ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన అమెజాన్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** రానున్న పండుగ సీజన్‌కు ముందస్తుగా, అమెజాన్ నేడు 12 కొత్త ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌లు (ఎఫ్ సీ లు) మరియు 6 సార్ట్ సెంటర్ల విస్తరణతో తన కార్యకలాపాల నెట్‌వర్క్‌లో ప్రధాన విస్తరణను ప్రకటించింది. ఈ విస్తరణ 100 ఒలింపిక్ పరిమాణ స్విమ్మింగ్ పూల్స్‌కు సమానమైన 8.6 మిలియన్ క్యూబిక్ అడుగుల ఇంక్రిమెంటల్ స్టోరేజ్ సామర్థ్యాన్ని జోడిస్తోంది. ఈ విస్తరణ మొదటి అమెజాన్ ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లను హుగ్లీ, తిరువళ్లూరు, కృష్ణగిరి, విశాఖపట్నం, హుబ్బళ్లితో సహా ఐదు నగరాలకు తీసుకువస్తోంది. హుబ్బళ్లి, త్రివేంద్రం, రాజ్‌పుర, గోరఖ్‌పూర్, మొరాదాబాద్, ప్రయాగ్‌రాజ్‌లలో కలిపి 500 కే చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆరు కొత్త సార్టింగ్ సెంటర్‌లను (ఎస్ సీ లు) ప్రారంభిచామని కంపెనీ ప్రకటించింది. ఈ ఏడాది జూన్‌లో అమెజాన్ ప్రారంభించిన 5 ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, 30కి పైగా లాస్ట్ మైల్ డెలివరీ స్టేషన్‌ల ఆధారంగా దీన్ని రూపొందించారు. ఇది ఇప్పటికే భారతదేశంలో అత్యంత అధునాతన ఇ-కామర్స్ నెట్‌వర్క్‌లలో ఒకటిగా ఉన్న దీన్ని మరింత బలోపేతం చేస్తుంది. కొత్త సైట్లను లాజిస్టిక్స్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న వ్యూహాత్మక భాగస్వాములు నిర్వహిస్తూ, కార్యచరణ చేపడతారు. వీటి ద్వారా దేశవ్యాప్తంగా వినియోగదారులకు డెలివరీ వేగాన్ని గణనీయంగా పెంచుతారు. భారతదేశం పండుగ సీజన్‌కు సిద్ధమవుతున్నందున, దేశవ్యాప్తంగా వినియోగదారులకు సేవలు అందిదంచేందుకు విక్రేతలను అనుమతించేందుకు మమ్మల్ని మేము మమ్మల్ని సిద్ధం చేసుకుంటున్నాము. ఇప్పుడు 12 కొత్త ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలు, 6 కొత్త సార్ట్ సెంటర్లు దేశవ్యాప్తంగా వినియోగదారులకు వేగవంతమైన, సురక్షితమైన, మరింత విశ్వసనీయమైన డెలివరీలను అందించే మా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయి. భారతదేశంలోని ప్రతి పిన్-కోడ్‌లో వినియోగదారులను చేరుకునే వేగం, భద్రత, విశ్వసనీయతపై దృష్టి సారించిన భారతదేశంలోని ప్రముఖ లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లలో ఒకదాన్ని నిర్మించి, నిర్వహించడంపై మేము దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్నాము" అని అమెజాన్‌లో ఆపరేషన్స్ ఇండియా & ఆస్ట్రేలియా విభాగం ఉపాధ్యక్షుడు అభినవ్ సింగ్ తెలిపారు.

## మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించిన కోరమాండల్




**విశాఖపట్నం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** భారతదేశంలోని ప్రముఖ వ్యవసాయ పరిష్కార ప్రదాతలలో ఒకటైన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, అణగారిన వర్గాలను ఉద్ధరించాలనే తమ నిరంతర ప్రయత్నాలలో భాగంగా విశాఖపట్నం ప్రాంతంలోని తొమ్మిది గ్రామాలలో 30 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు మద్దతు ఇస్తూ సస్టైనబుల్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్ (ఎస్ఈఈ) కార్యక్రమాన్ని ప్రారంభించింది.

కంపెనీ యొక్క సామాజిక బాధ్యత కార్యక్రమం (సీఎస్ఆర్ ) లో భాగంగా , ఈ కార్యక్రమం, వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన మహిళలకు టిఫిన్ స్టాల్స్, కూరగాయల దుకాణాలు, టైలరింగ్ యూనిట్లు, జనరల్ స్టోర్స్, గ్రైండింగ్ మెషీన్లు , జ్యూట్ బ్యాగ్ తయారీ వంటి సూక్ష్మ సంస్థలను స్థాపించడానికి మరియు నిర్వహించడానికి అవసరమైన వనరులు, శిక్షణ మరియు మద్దతును అందిస్తుంది. ఈ కార్యక్రమం కేవలం ఆర్థిక సహాయం , పరికరాలను మాత్రమే కాకుండా స్థిరమైన జీవనోపాధిని పొందటానికి, గృహ ఆదాయాలను పెంచడానికి , దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వంను పెంపొందించడానికి వ్యాపార శిక్షణ మరియు ఆర్థిక అక్షరాస్యతపై కూడా దృష్టి పెడుతుంది. కోరమాండల్ ఇంటర్నేషనల్ సీఎస్ఆర్ అధిపతి జయగోపాల్ చతుర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "అర్థవంతమైన మరియు స్థిరమైన సామాజిక పురోగతిని సాధించడానికి బీద వర్గాల మహిళలకు సైతం తగిన ఆర్థిక అవకాశాలను అందించటం చాలా అవసరం అన్నారు. మా ఎస్ ఈ ఈ కార్యక్రమం ద్వారా, మేము వ్యవస్థాపక ప్రతిభను పెంపొందించడమే కాకుండా, మహిళలు తమ ఆర్థిక భవిష్యత్తును చూసుకోవడానికి అవసరమైన సాధనాలు, వనరులు మరియు మద్దతును కూడా అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మహిళలు తమ స్వంత సూక్ష్మ వ్యాపార సంస్థలను స్థాపించడానికి మరియు అభివృద్ధి చేయడానికి అవకాశాలను అందించటం ద్వారా, అట్టడుగు వర్గాల మహిళల్లో విశ్వాసం, ఆర్థిక స్వాతంత్ర్యం మరియు దీర్ఘకాలిక స్థిరత్వంను పెంపొందించడంలో మేము సహాయం చేస్తున్నామన్నారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడు, మొత్తం కుటుంబాలు మరియు సమాజాలు అభివృద్ధి చెందుతాయనే మా నమ్మకాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది" అని అన్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం

### జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్ రావు

**ఆమదాలవలస, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మెగా రక్తదాన శిబిరం బ్రిడ్జి డౌన్లో నిర్వహించడం జరుగుతుందని నియోజవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఓ ప్రకటనలో సోమవారం కోరారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు.